* ఈనాడు 01.02.2020 *

# శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకోండి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు స్వార్థ చింతన మాని. మన చుట్టూ ఉన్న వాళ్లని గెలిపించుకోవాలనే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని ల్యాంకో డైరెక్టర్, వీటీపీఎస్ పూర్వ ఇంజినీర్ ఆలపాటి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'రిజొనెన్స్-2020' పేరిట గత రెండు రోజులుగా జరిగిన పోటీల ముగింపు కార్యక్రమం శుక్రవారం. కళాశాల సెమినార్ హాలులో జరిగింది. శ్రీనివాసరావు మాట్లాడుతూ సతీష్ ధావన్, విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం తదితరుల స్ఫూర్తితో దేశాన్ని ముందుకు తీసుకెళ్లే యువతగా మారాలన్నారు. కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు తాము చేసిన ప్రయోగాల్లో ఫలితాలు రాకపోతే మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకులు డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానంలో పలు విషయాలను వివరించారు. గత రెండు రోజుల పోటీల విజేతలను విభాగాధిపతి డాక్టర్ సహాయ భాస్కరన్ వెల్లడించారు. క్విజ్‌లో కాకినాడ ఐడియల్ కళాశాల, ఆంధ్రా లయోలా కళాశాల జట్లు మొదటి రెండు స్థానాలు సాధించాయి. వ్యాసరచనలో జి. విద్యశ్రీ(స్టెల్లా), కన్యక దేవి(నలంద), పి. దీప్తి(కేబీఎన్ కళాశాల) వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. సిద్ధాంత బోధనలో ఎన్. హరిప్రియ(స్టెల్లా)కు ప్రథమ, వైష్ణవి(సిద్ధార్థ మహిళ)కు ద్వితీయ, దివ్య( లయోల కళాశాల)కు తృతీయ బహుమతి లభించాయి.

# ఓటమే గెలుపునకు సోపానం

❑ ల్యాంకో డైరెక్టర్ శ్రీనివాసరావు



విజేతలతో శ్రీనివాసరావు,ఫాదర్ సహాయరాజ్,సహాయభాస్కరన్

గుణదల,జనవరి31(ప్రభ న్యూస్) : ఓటమి గెలుపుకు సోపానం అని,ఓటమి లేని వాడు అసలు ప్రయత్నమే చేయనట్లు అని ల్యాంకో డైరెక్టర్ ఆలపాటి శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు.లయోలా కళాశాల భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో జరిగిన రిసోనెన్స్2కె20 శుక్రవారం ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేనిపట్ల కూడా భయం పెంచుకోకూడదని తెలిపారు.ప్రక్కవాడిని ఓడిద్దాం, మనమే గెలవాలనే మనస్తత్వం లేకుండా అందరినీ గెలుచుకోవడానికి కృషి చేయాలన్నారు.సతీష్ దావన్, విక్రమ్ శారాభాయ్, అబ్దుల్ కలామ్ వంటి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.కళాశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ డాక్టర్ సహాయరాజ్ మాట్లాడుతూ భౌతికశాస్త్ర ప్రయోగాలలో కచ్చితమైన ఫలితాలు సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు.ప్రకృతిని అర్ధం చేసుకుంటే భౌతిక శాస్త్రం సులువుగా అర్ధం అవుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర విభాగాదిపతి డాక్టర్ జి. సహాయభాస్కరన్, అధ్యాపకులు పి.శ్రీనివాస శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్రప్రభ : 01.02.2020 *

# 801[illegible] : 01.10.2019 #

**INVITED TALK : 01.10.2019**

## జన్మ కారణం తెలుసుకోవడమే జీవితం

గుణదల, అక్టోబరు 1: ప్రతి మనిషి ఏ కారణం కోసమో పుట్టామో దాన్ని తెలుసుకోవడమే జీవితమని డాక్టర్ గోపాలరెడ్డి అన్నారు. లయోల కళాశాలలోని గణితశాస్త్రం విభాగం ఆధ్వర్యాన మంగళవారం జీవన నైపుణ్యాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మొదటి అడుగు తొలి శ్వాసతో ప్రారంభమవుతుందని, చివరి అడుగు శ్వాస విడవడంతో ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. సుఖదుఃఖాలు స్వర్గ నరకాలు లాభనష్టాలు జయాపజయాలు అవమాన సన్మానాలు రాగద్వేషాలు అహంకార మమకారాలు మానవ జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయో వివరించారు. ఇష్టపడి చదవాలని గణితశాస్త్ర విభాగాధిపతి వేణుగోపాలరావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కియార్ యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

● డాక్టర్ గోపాలరెడ్డి

ANDHRA JYOTHI , 02.10.2019

సాక్షి 01.11-2019

# సమైక్యతకు రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ప్రేరణ కావాలి



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఆంధ్ర జాతి ఒక్కటి కావడానికి రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ప్రేరణ కావాలని శాసన సభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. స్థానిక జమ్మిచెట్టు సెంటర్ సమీపంలోని ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ–చారిత్రక నేపథ్యం అంశంపై సదస్సు జరిగింది. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రాంతీయ, కుల తత్వాలను వీడి జాతీయ దృక్పథంతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు. ఆంధ్రా లయోలా కళాశాల చరిత్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మొవ్వా శ్రీనివాస్‌రెడ్డి కీలకోపన్యాసం చేస్తూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారిలో నెలకొన్న అసమతౌల్యతలే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి బీజం వేశాయని తెలియజేశారు. ఆంధ్ర ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ఆనాటి పెద్దల ఆలోచనలు, వివిధ దశల్లో సాగిన ఉద్యమ నేపథ్యాన్ని, రాజకీయ నాయకుల అభిప్రాయాలు, శ్రీబాగ్, పెద్ద మనుషుల ఒప్పందాల్లోని ముఖ్యాంశాలను ఆయన తెలియజేశారు. కల్చరల్ సెంటర్ సీఈవో శివనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, డాక్టర్ మనోరమసింగ్, సందీప్, దీవి బాల సుబ్రమణ్యయన్, గోళ్ళ నారాయణరావు, గుమ్మా సాంబశివరావు, కోనేరు ప్రసాద్, టి.ఎస్.రెడ్డి, కె.శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభ అనంతరం సదస్సులో కీలకోపన్యాసం చేసిన మొవ్వా శ్రీనివాసరెడ్డిని సత్కరించారు.

02. 11. 2019 : ఈనాడు

ఈనాడు
epaper.eenadu.net

# మానవాళికి గణితమే ఆధారం

క్రెస్నీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: ప్రపంచ మానవాళి మనుగడ గణిత శాస్త్రంతో ముడిపడి ఉందని శ్రీలంక కొలంబో విశ్వవిద్యాలయ ఆచార్యులు సుమతి కొనార సింగే అన్నారు. ఆంధ్రాలయోలా కళాశాలలో గణిత, సాంఖ్యక, కంప్యూటర్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ గణితంతోనే మానవ సంబంధాలను పెంపొందించవచ్చని, రెండు దేశాల మైత్రికి ఇదిదోహదపడుతుందన్నారు. ఏ దేశానికైనా గణితశాస్త్రమే మూలాధారమని, ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గణిత శాఖ ఆచార్యులు భావనారి సత్యనారాయణ గణిత శాస్త్ర ప్రాముఖ్యం, సులువుగా నేర్చుకునే విధానాలను, పరిశోధనాంశాలను వివరించారు. అంతర్జాతీయ సదస్సుల ఆవశ్యకతను జాతీయ పరిశోధన సంస్థ ఆచార్యులు పి.డి. ప్రసాదరావు వెల్లడించారు. సదస్సుకు 60 మంది పరిశోధకులు హాజరై తమ పత్రాలను సమర్పించారు. పుస్తక సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్‌ను సదస్సు నిర్వాహకులు అభినందించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు, సాంఖ్యక శాస్త్ర అధిపతి డాక్టర్ మున్నా శ్రీనివాస రావు, కంప్యూటర్ సైన్స్ అధిపతి కమలాకర్ రాజు, ఐ.ఎం.ఆర్.ఎస్. డైరెక్టర్ డి.వి. రత్నాకర్ పాల్గొన్నారు.




పరిశోధనల సంపుటిని ఆవిష్కరిస్తున్న సుమతి కొనార సింగే, భావనారి సత్యనారాయణ, ప్రసాదరావు, ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, రెక్టార్ బాలశౌరి తదితరులు

ఈనాడు టోటల్
Date : 02/11/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA EAST ) PageNo : 01

# విద్యార్థులు పరిశోధకులుగా ఎదగాలి



సదస్సును ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ కొనార సింగె, ప్రొఫెసర్ సత్యనారాయణ, ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్

- కొలంబో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కొనార సింగె

గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులు గణిత శాస్త్ర ప్రాముఖ్య తను తెలుసుకుని పరిశోధనలు చేసే దిశగా కృషి చేయాలని శ్రీలంక దేశానికి చెందిన కొలంబో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కొనార సింగె అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో గణిత, సాంఖ్యాక శాస్త్రాలలో ఆధునిక పరిశోధనలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రాంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కొనార సింగె మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచంలో గణిత శాస్త్రం ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. విద్యార్థులు గణితం విశిష్టతను తెలుసుకుని సంబంధిత అంశాలపై పట్టు సాధించాలన్నారు. కేవలం పట్టభద్రులవటానికే కాకుండా విద్యార్థులు పరిశోధకులుగా ఎదగాలని కోరారు. గణితంపై చేసే పరిశోధనలు ఇరు దేశాల మధ్య శాస్త్రీయ సంబంధాలను మెరుగుపరచాలన్నారు.ఆయా పరిశోధన సమాచారం ఇచ్చి పుచ్చుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అభిప్రాయపడ్డారు. అనంతరం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. గణిత శాస్త్రంలో సూత్రాలను అనుసరించి సులువైన పద్ధతిలో నేర్చుకునే విధానాన్ని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియచేశారు. గణిత శాస్త్ర పరిశోధనలపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం ఎంతో ప్రయోజనకరమని అభినందించారు. కార్యక్రమంలో జాతీయ పరిశోధన సంస్థకు చెందిన ప్రొఫెసర్ పీడీ ప్రసాదరావు,కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, గణిత శాస్త్ర విభాగాధిపతి పి.వేణుగోపాలరావు, ఎన్ శ్రీనివాసరావు, కమలాకరరాజు పాల్గొన్నారు.

సాక్షి Sat, 02 November 2019
https://epaper.sakshi.com/c/45281572

* 02.11.2019. సాక్షి *

* THE HANS INDIA = 02.11.2019 *

INTERNATIONAL CONFERENCE : 01.11.2019 & 02.11.2019

# Meet on advances in Mathematics begins

HANS NEWS SERVICE

Vijayawada: A two-day international conference on advances and applications of Mathematics, Statistics & Computer Science organized by Mathematics, Statistics and Computer Science Departments of Andhra Loyola College commenced here on Friday.

The chief guest of the inaugural day was Sri Lankan Professor Dr WG Samanthi Konarasinghe of Colombo University.

The chief speaker of the programme Dr Bhavanari Satyanarayana, Professor, Acharya Nagarjuna University explained the importance, way of easy learning and scope of research in Mathematics. Dr Ratnakar D Baka, CEO, International Multidisciplinary Research Foundation (IMRF) explained the role of international conferences in research. As many as 60 scholars presented their research papers. On the occasion, Rector P Balashowry, Principal Rev Father Victor Emmanuel participated and encouraged organisers. Dr N Srinivasa Rao, Head of the Department of Statistics, Venugopal Rao, Head of the Department of Mathematics and T Kamalakar Raju, Head of the Department, Computer Science organised the conference.

Several research scholars and lecturers from various colleges participated in the conference.



Delegates holding the book of proceedings at the inaugural of the two-day international conference in Vijayawada on Friday

* ఆంధ్రజ్యోతి

02. 11. 2019 *

# ప్రతి అంశం.. గణితంతో ముడిపడింది




అతిథిని సత్కరిస్తున్న లయోల కళాశాల ప్రతినిధులు

**● ప్రొఫెసర్ కొనారసింఘే**

గుణదల, నవంబరు 1: గణితశాస్త్రంతోనే ప్రపంచంలోని ప్రతి అంశం ముడిపడి ఉందని కొలంబో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కొనారసింఘే అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో గణిత, సంఖ్యాక, కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యాన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథి కొలంబో విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కొనారసింఘే మాట్లాడుతూ సులువుగా గణితశాస్త్రంలోని మూలాలను చేదించే విధానాలను వివరించారు. గణితశాస్త్రంపై పరిశోధన చాలా అవసరమని చెప్పారు. జాతీయ పరిశోధన సంస్థకు చెందిన ప్రొఫెసర్ పి.డి.ప్రసాదరావు అంతర్జాతీయ సదస్సుల ఆవశ్యకత వివరించారు. 60మంది పరిశోధకులు వారి పరిశోధన పత్రాలను పుస్తక రూపంలో ప్రచురించడానికి అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్ ఐ.ఎం.ఆర్.ఎఫ్.డైరెక్టర్ డాక్టర్ డి.వి.రత్నాకర్, కళాశాల గణిత శాస్త్ర విభాగం అధిపతి పి.వేణుగోపాలరావు, సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి కమలాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Sat. 02 November 2019
https://epaper.andhrajyothy.com/c/45283:

* ఆంధ్రజ్యోతి: 2-12-2019 *

# లయోలలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన



సదస్సులో డైరెక్టర్ ప్రొఫెసర్ డి.వి రావు

భారతీనగర్, డిసెంబరు 1: ఆంధ్ర లయొల కళాశాలలో ఆదివారం రసాయనిక శాస్త్ర ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఎక్సలెన్స్ ఐ.ఎ.ఎస్ ఎకాడమీ, హైదరాబాదు సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.వి.రావు పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎం.విక్టర్ ఇమ్మాన్యుయేల్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.హనుమంతరావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి: 30.07.2019 *

# లాజిస్టిక్స్ డిగ్రీ అర్హతతో ఉద్యోగావకాశాలు

» అదనపు కార్యదర్శి విఎల్‌విఎస్‌ఎస్ సుబ్బారావు



మాట్లాడుతున్న సుబ్బారావు

**గుణదల, జూలై 29:** పోటీ ప్రపంచంలో లాజిస్టిక్స్ డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం పొందే అవకాశం ఉందని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి వీఎల్‌వీఎస్‌ఎస్ సుబ్బారావు తెలిపారు. స్థానిక ఆంధ్రా లయోల కళాశాలలో -2019 విద్యాసంవత్సరం నుంచి నూతనంగా ప్రారంభించిన లాజిస్టిక్స్ డిగ్రీ కోర్సు ప్రారంభ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుబ్బారావు మాట్లాడుతూ పరిశ్రమకు అవసరమైన టెక్నికల్, సాఫ్ట్‌స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విమానాశ్రయాలు, పోర్టు రంగం విస్తరిస్తున్న తరుణంలో లాజిస్టిక్స్ కోర్సుకు డిమాండ్ పెరిగిందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే బీబీఏ లాజిస్టిక్స్ కోర్సును పరిమిత కళాశాలల్లో ప్రారంభించామని తెలిపారు. దేశంలో 22 కళాశాలల్లో మాత్రమే ఈ కోర్సు అందుబాటులో ఉందని తెలిపారు. అందులో లయోల కళాశాల ఒకటని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ జీఎం విక్టర్ ఇమ్మాన్యుయేల్, లాజిస్టిక్స్ కౌన్సిల్ అధిపతి ప్రొఫెసర్ ఎస్.గణేషన్, శ్రీరంగం, డాక్టర్ కరుణాకర్‌బాబు, గన్నవరం వీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న సిబ్బంది

# పర్యావరణ మార్పులను పసిగట్టాలి




విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** పర్యావరణలో జరిగే మార్పులను పసిగడుతూ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, కాలుష్యం బారిన పడుతున్న జీవరాశులను సంరక్షించుకోవాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగ ఆచార్యులు పి.బ్రహ్మాజీరావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అతిథి ఉపన్యాసాలను నిర్వహించారు. అటవీశాఖ అధికారి ఎం.సాంబశివరావు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, వృక్షశాస్త్ర విబాగాధిపతి రోజ్‌మేరీ, శంకర్, శ్రీనివాస్, శైలజ, ప్రవీణ్ కుమార్, చిన్నప్ప పాల్గొన్నారు.

* ఈనాడు 30.07.2019 *

* ఈనాడు : 03.07.2019 *

# ప్లాస్టిక్ వ్యర్థాల దహనం హానికరం

**భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్ టుడే:** ప్లాస్టిక్ వినియోగం కంటే ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేయడం వల్ల ఎక్కువగా హాని కలుగుతుందని సిపెట్ డైరెక్టర్ వి.కిరణ్ కుమార్ అన్నారు. ఆంధ్రా లయోల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల ఉపయోగాలు, నిరుపయోగాలపై మంగళవారం సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల కారకాలుగా ఆస్పత్రులు, ఆటోమొబైల్స్, పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. ఈ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి ఇంధనం, చెప్పులు తయారు చేయవచ్చని, క్యారీబాగులను చాపలుగా మార్చుకోవచ్చన్నారు. వీటికి సంబంధించి సిపెట్‌లో కోర్సు నిర్వహిస్తున్నామని, ప్లాస్టిక్ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలున్నాయని వివరించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.హనుమంతరావు, అధ్యాపకులు డాక్టర్ జి.వి.రమణ, అనీల, రాయపరెడ్డి, బాల కరుణ కుమార్ పాల్గొన్నారు.



**సిపెట్ డైరెక్టర్ కిరణ్‌కుమార్‌ను జ్ఞాపిక అందజేస్తున్న హనుమంతరావు, జీవీ రమణ తదితరులు**

# ప్లాస్టిక్ వినియోగంతో దుష్ఫలితాలు

## సీఐపీఈటీ డైరెక్టర్ కిరణ్ కుమార్

గుణదల: ఆధునిక జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగం వలన అనేక దుష్ఫలితాలు చోటుచేసుకుంటున్నాయని సీఐపీఈటీ (సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజినీరింగ్ టెక్నాలజీ) డైరెక్టర్ వి. కిరణ్ కుమార్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. కళాశాల రసాయనిక శాస్త్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయన్నారు. ఆసుపత్రులు, ఫ్యాక్టరీలు, ఆటోమొబైల్ రంగం నుంచి అత్యధికంగా ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు వెలువడుతున్నాయని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం కంటే ప్లాస్టిక్ వ్యర్థాలను తగులబెట్టడం ద్వారా మరింత ఎక్కువ హాని కలుగుతోందన్నారు. దీనిని అరికట్టేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగులబెట్టకుండా రీ సైక్లింగ్ పద్ధతి ద్వారా పర్యావరణానికి హాని లేకుండా వినియోగించవచ్చని వివరించారు. వ్యర్థాల ద్వారా ఇంధనం, చెప్పులు వంటివి తయారు చేసుకోవచ్చన్నారు. క్యారీ బ్యాగ్‌లను ఇళ్లల్లో వినియోగించుకునే చాపలుగా మార్చుకోవచ్చని చెప్పారు. ప్లాస్టిక్ నియంత్రణలో అందరూ భాగస్తులు కావాలని కోరారు. నియంత్రణ సాధ్యం కాని నేపథ్యంలో రీ సైక్లింగ్ పద్ధతిని అనుసరించాలని సూచించారు. విద్యార్థులకు ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించే దిశగా లయోల అధ్యాపకులు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో లయోల కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి హనుమంతరావు, డాక్టర్ జీవీ రమణ, డాక్టర్ పి. అనిల, డాక్టర్ కె. రాయపరెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



**కిరణ్‌కుమార్‌కు జ్ఞాపిక అందిస్తున్న లయోల అధ్యాపకులు**

* సాక్షి : 03.07.2019 *

α3= (2,1,1)

* ఈనాడు : 03-08-2019 *

## ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు




మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అనిల్ కుమార్

**భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే:** ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణ ముప్పు వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ దీని వాడకాన్ని నిషేధించాలని లయోల ఇంటర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ పి.అనిల్ కుమార్ అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సును శుక్రవారం కళాశాల ఇంటర్మీడియట్ బ్లాకులో నిర్వహించారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్. భూమిలోని నీటిని గ్రహించే శక్తిని, సారాన్ని క్షీణింపచేసి, పచ్చని పంట పొలాలను బీడు భూములుగా మారుస్తుందన్నారు. దానిని పూర్తిగా నిషేధించి ప్రకృతిని, పుడమితల్లిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలి

గుణదల : ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని లయోల కళాశాల ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ ఎ.అనిల్ కుమార్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఇంటర్మీడియట్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్లాస్టిక్ వినియోగం వలన జరిగే దుష్పలితాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన పర్యావరణంలో దుష్ప్రభావాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. భూమి పొరల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వలన పంట, పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని తెలిపారు. భూమికి నీటిని గ్రహించే శక్తిని క్షీణింపజేసి, భూసారాన్ని తగ్గించడంలో ప్లాస్టిక్ పెనుప్రభావం చూపుతుందని అన్నారు. పర్యావరణాన్ని కాలుష్యంగా మార్చి జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్న




మాట్లాడుతున్న ఫాదర్ అనిల్ కుమార్

ఈ ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించాలని చెప్పారు. ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ వంతు బాధ్యత వహించి ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* సాక్షి : 03-08-2019 *



## REMEMBERING PINGALI

Geetha Madhuri, granddaughter of Pingali Venkayya, along with students, paying tributes to the designer of national flag on his birth anniversary at Bapu Museum in Vijayawada on Friday | P RAVINDRA BABU

THE NEW INDIAN EXPRESS : 03.08.2019

ఈనాడు: 03.11.2019

ఈనాడు
epaper.eenadu.net

# పరిశోధనల్లో మైత్రి కొనసాగాలి

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** భారతదేశంలోని పరిశోధన అంశాలు తమ దేశంలోని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని శ్రీలంక కొలంబో విశ్వవిద్యాలయ ఆచార్యులు సుమతి కొనార సింగే అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాలలో గణిత, సాంఖ్యక, కంప్యూటర్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. దీనికి హాజరైన సుమతి మాట్లాడుతూ భారత్‌కు వచ్చిన ప్రతిసారి పరిశోధనలు చేసే విద్యార్థులకు మమేకం కావడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ పరిశోధనల మైత్రి కొనసాగాలని ఆకాంక్షించారు. ఉదయం జరిగిన సైంటిఫిక్ సెషన్‌లో భీమవరం విష్ణు ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు పి.కిరణ్‌శ్రీ మాట్లాడుతూ రక్త కణాలు, గణిత శాస్త్రానికి మధ్య అనుబంధాన్ని వివరించారు. మిక్ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు జి.కల్యాణి పరిశోధన గ్రంథాల తయారీ విధానాన్ని తెలిపారు. లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, ఐ.ఎం.ఆర్.ఎఫ్. డైరెక్టర్ డి.బి.రత్నాకర్, గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు, సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నున్న శ్రీనివాసరావు, కంప్యూటర్ సైన్స్ అధిపతి కమలాకర్ రాజు పర్యవేక్షించారు.



ఐఎంఆర్‌ఎఫ్ డైరెక్టర్ రత్నాకర్‌ను సన్మానిస్తున్న శ్రీలంక ప్రతినిధి సుమతి కొనార సింగే, ప్రిన్సిపల్ తదితరులు

Date : 03/11/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA EAST ) PageNo : 02

* ఈనాడు: 03.12.2019 *




జాతీయ కాలుష్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రా లయోలా కళాశాల 17(ఎ) బెటాలియన్ ఆర్మీ ఎన్‌సీసీ విభాగం కేడెట్లు సోమవారం ర్యాలీ నిర్వహించారు. కాలుష్య కారకాలపై కేడెట్లు నినాదాలు చేశారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని పేర్కొన్నారు.

– కరెన్సీనగర్, న్యూస్‌టుడే

## జాతీయస్థాయి పోటీలకు ఆంధ్ర లయోల అథ్లెట్లు

విజయవాడ స్పోర్ట్స్: పంజాబ్‌లో ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకు జరగనున్న నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఆంధ్ర లయోల కళాశాల సాయ్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) సెంటర్ అథ్లెట్లు ఎంపికయ్యారు. షాట్‌పుట్, డిస్కస్ త్రోకు అక్షిత లక్ష్మి, 400 మీటర్ల హర్డిల్స్‌కు కేఎస్ఆర్ దీపిక, వీకే విశాల్ ప్రాతినిధ్యం వహించనున్నారని సాయ్ అథ్లెటిక్స్ కోచ్ డీవీఎస్ వినాయకప్రసాద్ తెలిపారు. అథ్లెట్లను లయోల కళాశాల పీడీ నాగేంద్రప్రసాద్, సాయ్ కోచ్ వినాయకప్రసాద్ అభినందించారు.

* సాక్షి: 03-12-2019 *

* ఈనాడు :04-06-2019 *

## 7 నుంచి లయోల డిగ్రీ తరగతులు ప్రారంభం



నూతన ప్రిన్సిపల్ ఫాదర్ విక్టరీ ఇమ్మాన్యుయేల్‌ను అభినందిస్తున్న యాజమాన్యం, అధ్యాపక సంఘం ప్రతినిధులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** నూతన విద్యాసంవత్సరానికి ఆంధ్రా లయోల కళాశాల డిగ్రీ తరగతులను ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఫాదర్ విక్టరీ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. గత ఏడేళ్లుగా ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించిన ఫాదర్ జి.ఎ.పి.కిశోర్ సెబాటికల్ సెలవుపై వెళ్లగా నూతన ప్రిన్సిపల్‌గా ఇమ్మాన్యుయేల్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సోమవారం కళాశాల యాజమాన్యం, అధ్యాపక సంఘం ప్రతినిధులు కలసి శుభాభినందనలు తెలిపారు. నూతన విద్యాసంవత్సరంలో విద్యార్థులకు సంబంధించి పాఠ్య ప్రణాళికలు, తరగతుల నిర్వహణకు సంబంధించి విభాగాధిపతులతో సమీక్షించారు. కళాశాల రెక్టార్ ఫాదర్ పి.బాలశౌరి, అధ్యాపక సంఘం అధ్యక్షులు సీహెచ్ వీరయ్య చౌదరి, కార్యదర్శి అన్నె రవి కుమార్, సభ్యులు రవీంద్ర బోస్, పరుచూరి వేణుగోపాల్, శామ్యూల్ దయాకర్ తదితరులున్నారు.

EENADU X 04-08-2019





# యువత సమానత్వం కోసం పోరాడాలి

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



ఆకర్షించిన బాలికల ప్రదర్శన

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: దేశంలో అసమానత్వాన్ని రూపుమాపి, సమానత్వం కోసం యువత పోరాడాలని, పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను యువత తీసుకోవాలని కోరారు. విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాల ఆడిటోరియంలో, రెడ్‌క్రాస్ సొసైటీ, ఎస్‌కేసీవీ, ఆంధ్ర లయోల కళాశాల, పలు విద్యాసంస్థల సౌజన్యంతో గవర్నర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గవర్నర్ మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు యువత ఉత్సాహంతో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను కొనియాడారు. విద్యార్థులపై భవిష్యత్తు సమాజం నిర్మించే గురుతరమైన బాధ్యత ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల బారిన పడవద్దని సూచించారు. తన జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. రక్తదానంతో పాటు సేవలు అందించిన యువతీ, యువకులకు గవర్నర్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు పేర్ని వెంకట్రామయ్య, వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రెడ్‌క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ బాలసుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎ. శ్రీధర్ రెడ్డి, గవర్నర్ కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా, సంయుక్త కార్యదర్శి అర్జున్‌రావు, పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు. రాజ్‌భవన్‌లో జరిగిన వేడుకల్లో పలువురు ప్రముఖులు గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



గవర్నర్ దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఈవో కోటేశ్వరమ్మ. చిత్రంలో అర్చకులు, కలెక్టర్ తదితరులు



గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీజీపీ గౌతం సవాంగ్



రక్తదానం చేసిన యువకుడికి పండ్లు అందజేస్తున్న గవర్నర్. చిత్రంలో మంత్రి నాని, కలెక్టర్ ఇంతియాజ్

SAKSHI 04-08-2019

# యువతే దేశ భవిష్యత్‌కు ఆధారం

## రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



రక్తదానం చేస్తున్న విద్యార్థిని అభినందిస్తున్న గవర్నర్ హరిచందన్, పక్కన మంత్రులు

గుణదల: దేశ భవితను తీర్చిదిద్దే బాధ్యత యువతరం పైనే ఉందని, యువతే దేశ భవిష్యత్ నిర్మాతలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అన్నారు. విజయవాడ ఆంధ్ర లయోల కళాశాల దేవయ్య ఆడిటోరియంలో రెడ్ క్రాస్ సొసైటీ, లయోలతో పాటు పలు విద్యా సంస్థలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతనుద్దేశించి గవర్నర్ బిశ్వభూషణ్ మాట్లాడుతూ.. దేశంలో అసమానతలను రూపుమాపి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు. ఆకలి, పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని చెప్పారు. స్వలాభం, స్వార్థ చింతనకు దూరంగా ఉంటూ దేశ భవిత కోసం యువతరం ముందడుగు వేయాలన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని యువశక్తి ఒక్క భారతదేశానికే ఉందని పేర్కొన్నారు. ఆ యువశక్తి దేశాభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ రక్తదాన శిబిరానికి యువతరం ఉత్సాహంగా పాల్గొనటంపై గవర్నర్ ఆనందం వ్యక్తం చేశారు. నిరుపేద రోగులకు, అవసరమైన వారికి బ్లడ్ బ్యాంక్‌ల ద్వారా రక్తాన్ని సకాలంలో అందిస్తూ రెడ్ క్రాస్ సొసైటీ సమాజానికి ఎంతో తోడ్పడుతోందన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డోనాన్‌డ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువకులను అభినందించారు. లయోల కళాశాలకు చేరుకున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను రాష్ట్ర మంత్రులు పేర్ని వెంకట్రామయ్య (నాని), వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రెడ్ క్రాస్ సొసైటి కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ స్వాగతం పలికి ఆహ్వానించారు. సత్కరించి గవర్నర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి ముఖేష్.కుమార్ మీనా, సహ కార్యదర్శి అర్జునరావు, లయోల కళాశాల కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ ఫా.విక్టర్ ఇమ్మానియేల్, అధ్యాపకులు ఉన్నారు.

EENADU 04-08-2019

# రైఫిల్ షూటర్లకు అభినందనలు



విజేతలతో ప్రిన్సిపల్ రెవరెండ్ డాక్టర్ విక్టర్ ఇమ్మానియేల్, పీడీ నాగేంద్రప్రసాద్

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఓపెన్ రైఫిల్ షూటింగ్ పోటీల్లో పతకాలు సాధించారని కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు జేవీ నాగేంద్రప్రసాద్ తెలిపారు. గత నెల 28న నగరంలోని ఛాలెంజ్ రైఫిల్ షూటింగ్ అకాడమీలో నిర్వహించిన పోటీల్లో అండర్-19 పీప్ సైట్ కేటగిరీలో పీఎల్ఎన్ మూర్తి పసిడి, ఎస్‌కేపీ మొగలేష్ రజతం, అండర్-19 ఓపెన్ సైట్ కేటగిరీలో ఎస్.రత్నకుమార్‌రెడ్డి పసిడి పతకాలు కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ విక్టర్ ఇమ్మానియేల్ పతకాలు సాధించిన షూటర్లను, కోచ్ ఎ.శివను అభినందించారు.

ANDHRA PRABHA x 04-08-2019


Estd. 1938

ఆంధ్రప్రభ

Journalism first!

అమరావతి

AMARAVATHI

ఆదివారం 4 ఆగస్టు 2019 16 పేజీలు






గవర్నర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న మంత్రులు వెల్లంపల్లి, కొడాలి, పేర్ని

# యువత కదం తొక్కాలి

○ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడసిటీ, ఆగస్టు 3 (ప్రభన్యూస్) :** దేశ పునర్నిర్మాణం కోసం. అవినీతిని. సామాజిక జాడ్యాలను పారదోలడం కోసం, ప్రజలలో దేశ భక్తి గౌరవాలనుపెంపొందించడం కోసం , సమ సమాజ నిర్మాణం కోసం యువత కదం తొక్కాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపు నిచ్చారు. గవర్నర్ 85 వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో భాగంగా ఆంధ్రాలయోలా కాలేజీలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ హోదాలో గవర్నర్ రక్తదానశిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం చేయడంవల్ల మరొకరి ప్రాణాలను నిలబెట్టిన వారవుతారని పేర్కొన్నారు.

- మిగతా 2లో..




మాట్లాడుతున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

* HANS INDIA : 04.10.2019 *



Rev P Anil Kumar inaugurating Spandana 2019 at ALC in Vijayawada on Thursday

# 'Spandana-2019' inaugurated at ALC

HANS NEWS SERVICE

**Vijayawada:** A three-day 'Spandana-2019' for the students of Intermediate was inaugurated on a grand note at Andhra Loyola College here on Thursday.

Rev P Anil Kumar, vice-principal, Intermediate, inaugurated the programme which was a platform for the students to enhance and display their talents in a holistic way. Speaking on the occasion, Anil Kumar said that this programme has been organised for the past 19 years. The Valedictory function will be held on October 19.

Rector Father Balashowry, College correspondent Father Sagayaraj, G Sambashiva Rao, faculty members and students were present.

ఆంధ్రప్రభ తేది: 04.10.2019

# జీవితమే ఒక 'కళా'రంగం



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఫాదర్ అనిల్,తదితరులు



స్పందన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఫాదర్ అనిల్ , తదితరులు

## ❑స్పందన సాహిత్య కార్యక్రమంలో ఫాదర్ అనిల్

గుణదల, అక్టోబర్ 3(ప్రభ న్యూస్) : ఇంటర్మీడియట్ విభాగం లో సంవత్సరిక సాంస్కృతిక సాహిత్య కార్యక్రమమే స్పందన. గురువారం కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా కార్యక్రమ ప్రారంభోత్సవం రెవ. ఫాదర్ పి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుమ్మా సాంబశివరావు (రిటైర్డ్‌తెలుగు లెక్చరర్, లయోలా కాలేజి) మాట్లాడుతూ జీవితం ఏడు రంగుల ఇంద్రధనస్సు అని, అన్ని రంగులు కలిస్తేనే దానికి సార్థకత చేకూరుతుందన్నారు. రెవ. ఫాదర్ పి. అనిల్ కుమార్ యస్ జె., (వైస్ ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ విభాగం) ఆయన మాట్లాడుతూ కళలు మానవ స్వభావంతో ముడివడి ఉంటాయని, కళలు లేని ప్రపంచాన్ని ఊహించలేమని పేర్కొన్నారు. ఇవి మనిషిలో మంచితనాన్ని పెంపొందించి మానవ సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం రెక్టర్ ఫాదర్ పి. బాలశౌరి, యస్ జె మాట్లాడుతూ, సృజనాత్మకత మనిషికి మాత్రమే ఉన్నటువంటి అవకాశమని, వాటిని బయటికి తీయడంలోనే మానవాళి అభివృద్ధి ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. మనిషిలోని సృజనాత్మకత బయటకి రావడానికి ఉన్నటువంటి మార్గమే కళలు అని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పోటీలలో బహుమతులు గెలుపొందడం కన్నా పాల్గొనడమే అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. అలాగే కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ మాట్లాడుతూ, కళల వల్ల అందంతోపాటు, ఆత్మసంతృప్తిని పెంపొందిస్తాయన్నారు భారతీయ సంప్రదాయం ప్రకారం మొత్తం 64 కళలుంటాయని, ఇవి అన్ని చిదంబరంలోని నటరాజస్వామి ఆలయంలో ముద్రించబడి ఉంటాయని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసానికి ఆత్మ సౌందర్యానికి కళలు అత్యంత ముఖ్యమైనవని ఆయన అన్నారు. కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

* ఈనాడు : 04.10.2019 *

## కళలు లేని ప్రపంచాన్ని ఊహించలేం



గోడ పత్రికను ఆవిష్కరించిన ఫాదర్ అనిల్ కుమార్, గుమ్మా సాంబశివరావు తదితరులు

**పటమట, న్యూస్‌టుడే:** కళలు మానవ స్వభావంతో ముడిపడి ఉంటాయని, కళలు లేని ప్రపంచాన్ని ఊహించలేమని ఆంధ్ర లయోలా కళాశాల ఇంటర్మీడియెట్ వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. కళాశాలలో స్పందన-2019 కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళలు మనిషిలో మంచితనాన్ని పెంపొందించి, సమాజాభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. రెక్టార్ పి.బాలశౌరి మాట్లాడుతూ మనిషిలోని సృజనాత్మకత బయటకు రావడానికి ఉన్న మార్గమే కళలు అని పేర్కొన్నారు. ఇటువంటి పోటీల్లో బహుమతులు గెలుపొందడం కన్నా పాల్గొనడమే అత్యంత ముఖ్యమని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మ సౌందర్యానికి కళలు అత్యంత ముఖ్యమైనవని తెలిపారు. అనంతరం విశ్రాంత తెలుగు అధ్యాపకురాలు గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ జీవితం ఏడు రంగుల ఇంద్రధనస్సు అని, అన్ని రంగులు కలుస్తేనే దానికి సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## లయోలాలో సాంస్కృతికోత్సవ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విద్యార్థులు కళలు, సాంస్కృతిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆంధ్రా లయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ అన్నారు. రింగురోడ్డు వద్ద గల ఆంధ్రా లయోలా కళాశాల ఇంటర్మీడిట్ విభాగం ఆధ్వర్యంలో స్పందన - 2019 సాంస్కృతిక కార్యక్రమాలు గురువారం కళాశాల ఆడిటోరియంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కళల వల్ల అందంతో పాటు మనిషికి ఆనందాన్ని ఆత్మ సంతృప్తిని పెంపొందిస్తుందన్నారు. భారతీయ సంప్రదాయం ప్రకారం మొత్తం 64 కళలు ఉంటాయని, ఇవి చిదంబరంలోని నటరాజస్వామి ఆలయంలో ముద్రించబడి ఉంటాయని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసానికి ఆత్మ సౌందర్యానికి కళలు అత్యంత ముఖ్యమైనవన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న కళాశాల రిటైర్డ్ తెలుగు లెక్చరర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ జీవితం ఏడు రంగుల ఇంద్రధనుస్సు అని అన్ని రంగులు కలిస్తేనే దానికి సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. మిగతా కళాశాలలకు, ఆంధ్రా లయోలా కళాశాలకు ఉన్నటువంటి తేడాను ఆయన తెలియచేశారు. విద్యార్థిలోని సంపూర్ణ వ్యక్తిత్వ అభివృద్ధికై పాటుపడటమే ఆంధ్రా లయోలా కళాశాల ప్రత్యేకత అని నొక్కి వక్కాణించారు. ఆంధ్రా లయోలా కళాశాల ఫాదర్ పి.బాలశౌరి మాట్లాడుతూ సృజనాత్మకత మనిషికి మాత్రమే ఉన్నటువంటి అవకాశం అన్నారు. వాటిని బయటకు తీయడంలోనే మానవాళి అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సగాయరాజ్

మనిషిలోని సృజనాత్మకత బయటకు రావడానికి ఉన్నటువంటి మార్గమే కళలు అన్నారు. ఇటువంటి పోటీలలో బహుమతులు పొందడం కన్నా పాల్గొనడమే అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక అతిధిగా పాల్గొన్న గుమ్మా సాంబశివరావను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

* ప్రజాశక్తి : 04.10.2019 *

1

# చరిత్ర లేకపోతే...భవిష్యత్ లేదు

విశాలాంధ్ర - కర్నూలు కలెక్టరేట్ : చరిత్ర లేకుంటే భవిష్యత్ లేదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం స్థానిక కేవీఆర్ ప్రభుత్వ మహిళ కళాశాలలో ఏపీ హిస్టరీ కాంగ్రెస్ 44వ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, పాండిచ్చేరి రాష్ట్రాల నుండి 150మంది ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఆఫీజ్ ఖాన్, నంద్యాల ఎమ్మెల్యే శిల్ప కిషోర్ రెడ్డి, ఏపీ హిస్టరీ కాంగ్రెస్ ఫౌండర్ ప్రొఫెసర్ రామకృష్ణలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చరిత్ర గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి విడిపోయిన తర్వాత ఆర్కియాలజీకి సంబంధించినవి విలువ కలిగినవి తెలంగాణలో నిలిచిపోయాయిని, అవి తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. చరిత్ర సంపద తీసుకురావడంతో పాటు పూర్వ వైభవం తీసుకు వచ్చేలా చూస్తామన్నారు. ఆర్థికపరంగా సెమినార్లు నిర్వహించడానికి తదితర వాటికి ఏపీ హిస్టరీ కాంగ్రెస్‌కు తమ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. చారిత్రక అధ్యయనాలను ప్రోత్సహించడం, చరిత్ర పరిశోధనా కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిలు మాట్లాడుతూ1866-67లో రాయలసీమను డొక్కల కరువు కబళించినప్పుడు ఈ ప్రాంతంలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు నిర్మించిన కర్నూలు-కడప కాలువ (కేసీ కెనాల్) కూడా చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో చెన్నైకి చెందిన ప్రొఫెసర్ శాంతిపప్పు, మధ్యయుగ ఆంధ్రచరిత్ర అనే అంశంపై హైదరాబాదుకు చెందిన ఆచార్య రేఖాపాండే, కలకత్తాకు చెందిన ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ భాస్కర్ మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, ఇందిరా శాంతి రెడ్డి ప్రసాద్, కే.సుందరం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర : 05-01-2020

Dr. SivaReddy

* 05.01.2020 * ఈనాడు

05.01.2020






**చరితార్థులవుదాం:** కర్నూలు కేవీఆర్ మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సులో ప్రసంగిస్తున్న విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, వేదికపై పలువురు అతిథులు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. **11లో**

* ఈనాడు : 05-06-2019 *

# బోధనలో నిబద్ధతతో మెరుగైన ఫలితాలు



వెలగాజోషిని సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టరీ ఇమ్మాన్యుయేల్ తదితరులు

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** రెండు తెలుగు రాష్ట్రాల్లో నాక్, రూసాలో ప్రథమంగా నిలిచిన ఆంధ్రా లయోల కళాశాల విజయవాడలో ఉండడం గర్వించదగిన విషయమని ఎస్ఆర్ఆర్, సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెలగా జోషి అన్నారు. కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ ఎస్యూరెన్సు సెల్ ఆధ్వర్యంలో అధ్యాపకులకు 'అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ బై నాక్ ఇన్ ది న్యూ ఫార్మాట్' అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జోషి మాట్లాడుతూ భవిష్యత్‌లో కళాశాల మరిన్ని మెరుగైన స్థానాలను పొందాలన్నారు. అధ్యాపకులు నిబద్ధతగా బోధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. గుంటూరు జీడీసీ(ఉమెన్) కళాశాల ఆంగ్ల విభాగ ఆచార్యులు డాక్టర్ విజయబాబు కోగంటి, ఏపీసీసీఈ అకడమిక్ అధికారి డాక్టర్ పి.అనిల్ కుమార్ ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టరీ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ డీన్ ఆఫ్ హ్యుమానిటీస్‌గా తెలుగు శాఖాధిపతి రవీంద్రభాస్‌ను, డీన్ ఆఫ్ స్టూడెంట్స్‌గా శామ్యూల్ దయాకర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడించారు. సదస్సులో రెక్టార్ ఫాదర్ పి.బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, పి.అనిల్, అధ్యాపకులు పాల్గొన్నారు. నాక్, ఎస్ఐఆర్ఎఫ్ సమన్వయకర్తలు జి.శ్రీనివాసరావు, ఎం.శ్రీరంగం పర్యవేక్షించారు.

* విశాలాంధ్ర : 05-07-2019 *

# లయోలాలో విలువలతో కూడిన విద్య

విశాలాంధ్ర - విజయవాడ : ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. కళాశాల ఆవరణలో గురవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 65వ వసంతంలోకి అడుగుపెడుతున్న తమ కాలేజీ సాధించిన ప్రగతి, సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. కేంద్రప్రభుత్వం ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్)లో కళాశాల విభాగంలో 2019గాను లయోలాకు 45 స్థానం కల్పించందని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొదటి 50 ర్యాంకుల్లో స్థానాన్ని దక్కించుకున్న ఏకైక కళాశాల ఆంధ్ర లయోలా కాలేజ్ అని పేర్కొన్నారు. జాతీయ నిర్ధారణ, గుర్తింపు మండలి (ఎన్ఏఏసీ) మూడో సారి 4కి 3.66 సీజీపీఏతో అత్యుత్తమ



గ్రేడ్(ఏ+)తో గుర్తింపు ఇచ్చిందని తెలిపారు. నాణ్యత, నైపుణ్యత కలిగిన స్వయం ప్రతిపత్తి గల కళాశాలల్లో లయోలాను 'రూసా' ఎంపిక చేసిందని చెప్పారు. దీనికి గాను కళాశాలకు రూ.ఐదు కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. ఇందుకు మన రాష్ట్రంలో రెండు కళాశాలలు మాత్రమే ఎంపికయ్యాయన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడానికి మూడు సంవత్సరాల(2019 -2022)కు ఐఎస్ఓ గుర్తింపు పత్రాన్ని ఇచ్చిందని వివరించారు. విద్యార్థులకు ఉద్యోగవకాశాలు దృష్టిలో పెట్టుకొని ఐదు వృత్తి విద్యాకోర్సులు ప్రారంభించామని తెలిపారు. బీబీఏ యాక్టివేషన్ మేనేజ్‌మెంట్, బీబీఏ లాజిస్టిక్స్, బీఎస్సీ హాస్పటాలిటీ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్, బీఎస్సీ కమ్ప్యూటర్ సైన్స్‌తో బిగ్ డేటా ఎనాలిస్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి కోర్సులు ప్రవేశపెట్టామని చెప్పారు. నీట్, ఐఏఎస్ అకాడమీ, సర్టిఫికేట్ కోర్సులు కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొత్త కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని వివరించారు. అంధ విద్యార్థులకు ఉచితంగా కమ్ప్యూటర్ శిక్షణ, బ్లైండ్ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేలు స్కాలర్‌షిప్పు ఇస్తామని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్యాల్, ఆయా విభాగాల కో-ఆర్డినేటర్లు ఎన్.బుచ్చిబాబు, డాక్టర్ శ్రీనివాస్, జీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లయోల కళాశాలలో నూతన కోర్సులు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న కాలేజీ ప్రిన్సిపాల్ పాధర్ విక్టర్ ఇమ్మన్యూల్

భారతీనగర్, జూలై 4 : ఆంధ్రాల లయోల కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నూతన కోర్సులు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎం.విక్టర్ ఇమ్మాన్యూల్ తెలిపారు. గురువారం కళశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు విద్యార్థుల ఉద్యోగావకాశాలను దృష్టిలో పెట్టుకొని బీబీఏలో ఏవియేషన్ మేనేజ్‌మెంట్ లాజిస్టిక్ ఇన్ కొలాబరేషన్, బీఎస్సీలో హస్పటాలిటీ, హోటల్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్సు విత్ బిగ్ డేటా అనలటిక్స్, బీఏలో ఇంటిగ్రేటెడ్ ఐఏఎస్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ వంటి వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించామన్నారు. కళాశాల నీట్ అకాడమి ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామన్నారు.

* ఆంధ్రజ్యోతి : 05-07-2019 *

05-08-2019 ఈనాడు



# ఏపీ సెట్.. ఇదిగో రూట్!

**ఏపీ సెట్ ప్రకటన వెలువడింది! ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలల్లో సహాయ ఆచార్యుల, అధ్యాపకుల ఉద్యోగాల్లో అర్హత పరీక్షకు సంబంధించిన ప్రకటన ఇది. వివిధ యూనివర్సిటీల్లో ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు వెలువడనున్న సందర్భంలో ఈ ప్రకటన.. పీజీ ఉత్తీర్ణత పొంది, అధ్యాపక వృత్తిలోకి ప్రవేశించదలచినవారికి ఒక సదవకాశం!**

ఏపీ సెట్ రాయదల్చినవారు కంటెంట్‌పై పూర్తిస్థాయి పట్టు పెంచుకోవడం అవసరం. విషయ సామర్థ్యాన్నీ, గ్రహణ శక్తినీ మెరుగుపరచుకోవాలి. మూల భావనలపై వివిధ కోణాల్లో సన్నద్ధత కొనసాగించాలి. ఇటీవల జరిగిన నెట్‌లో ఉత్తీర్ణత సాధించలేనివారు గతంలోని పొరపాట్లను సరిదిద్దుకొని సన్నద్ధత కొనసాగిస్తే ఉత్తీర్ణులు కావొచ్చు.

- ఏపీ సెట్ ఈసారి 30 సబ్జెక్టుల్లో జరుగుతుంది.
- విజువల్ ఆర్ట్స్‌ను కొత్తగా చేర్చారు.
- గతంలో ఉన్న 6 పరీక్ష కేంద్రాలకు అదనంగా కడప, కర్నూలుల్లో నూతన పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- నెగిటివ్ మార్కు లేదు.
- ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరుగుతుంది.
- ఏదైనా ఒక సబ్జెక్టులో ఇప్పటికే ఏపీ సెట్/నెట్ ఉత్తీర్ణులైనవారు మళ్లీ అదే సబ్జెక్టులో ఏపీ సెట్ రాయటానికి వీలు లేదు.

## పరీక్ష అక్టోబరులో

దరఖాస్తు గడువు: 11-09-2019
(ఆలస్య రుసుముతో 03-10-2019 వరకు)

పరీక్ష తేది: 20-10-2019

వయసు: గరిష్ఠ వయఃపరిమితి లేదు.

అర్హత: పీజీలో 55% మార్కులతో ఉత్తీర్ణత పొందివుండాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ వారికి 5% మార్కుల సడలింపు ఉంది. ప్రస్తుతం పీజీ చేస్తున్నవారూ అర్హులు.

http://apset.net.in/

## ఏ పేపర్ ఎలా?

పేపర్-1: అన్ని సబ్జెక్టుల అభ్యర్థులూ రాయాల్సినది. 50 ప్రశ్నలు, 100 మార్కులు. ప్రధానంగా అభ్యర్థి వివేచనా సామర్థ్యం, విషయ అవగాహన, విభిన్న

ర్థ్యాలు, పర్యావరణం, సహజ వనరులు, సమాచార సాంకేతిక రంగంపై మూలభావనలు, ఆధునిక జీవన విధానంపై ప్రభావం మొదలైన అంశాలపై లోతైన

* ఆంధ్రప్రభ : 05-09-2019 *

## ఉత్తమ అధ్యాపకునిగా హనుమంతరావు



గుణదల, సెప్టెంబరు 4(ప్రభ న్యూస్) : ఆంధ్ర లయోలా కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ యేలేశ్వరపు హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక అయ్యారు. గత 30 సంవత్సరాలుగా కొన్ని వేల మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా కాలేజీ పట్ల అంకిత భావంతో, సామాజికస్పృహతో నీటిలోని ఫ్లోరిన్ ను తక్కువ ఖర్చుతో ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన కార్బన్ సహాయంతో నీటిని శుద్ధి చేసే ప్రక్రియను కనుగొన్నారు. దీనికి సంబంధించి 65 పేజీలను అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురణ కూడా జరిగింది. వీరి విశిష్ట సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ నెల 5వ తేదీన ఎ ప్లస్ కన్వెన్షన్ లో జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.

### లయోల అధ్యాపకుడికి అవార్డు..

గుణదల(విజయవాడ తూర్పు): అధ్యాపకుడు యేలేశ్వరపు హనుమంతరావు రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడి అవార్డుకు లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన నేపథ్యంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హనుమంతరావును బుధవారం సత్కరించారు. పలు అంశాలలో పరిశోధనలు చేసినందుకు గాను ఈ ఏడాది ఉత్తమ గురువుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్కియోర్, అధ్యాపకులు సహాయ భాస్కరన్, శ్రీకుమార్ ఉన్నారు.



హనుమంతరావు

* సాక్షి : 05-09-2019 *

* ఆంధ్రప్రభ: 06.02.2020 *

# మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఫారెక్స్ ఏంజిలో

గుణదల, ఫిబ్రవరి 5(ప్రభ న్యూస్): ఆంధ్రలయోలా వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ప్లాంట్ సైన్స్ అనే అంశంపై వృక్ష 2 కె 20 అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య వక్తలుగా ఆచార్య నాగార్జున యూనివర్శిటీ,డిపార్ట్‌మెంట్ ఆఫ్ మైక్రో బయోలజీ అండ్ బోటనీ ప్రొఫెసర్ డా.ఆమని ,వెంకటేశ్వర యూనివర్శిటీ ఆఫ్ ఫార్మసీ,హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ప్రసూన సుందరి పాల్గొన్నారు. డాక్టర్ ఆమని మాట్లాడుతూ వైద్య రంగంలో చెట్ల యొక్క ప్రాముఖ్యతని వివరించారు. ఎక్స్‌ట్రా డినరీ, ఇన్‌డేన్జార్డ్ ట్రీస్ మూలికల యొక్క ప్రాముఖ్యతని, మూలికల యొక్క గుణాలు రోగాలను నయం చేసే విధానాన్ని వివరించారు. అంతరించి పోతున్న ఎర్ర చందనపు మొక్కల సంఖ్య గూర్చి ఆమె విచారించారు. అనంతరం కొన్ని బోటని విభాగం వారు కొన్ని పోటీలను నిర్వహించారు. వ్యాసరచన అంశం కన్సర్వేషన్ ఆఫ్ బయోడైవర్శిటీ, చిత్రలేఖనం అంశం కన్సర్వేషన్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, పోస్టర్ ప్రెజంటేషన్ వివిధ అంశాలపై నిర్వహించిన స్లోగాన్ రైటింగ్, క్విజ్ తదితర కార్యక్రమాలలో 220 విద్యార్థులకు పైగ వివిధ



పాల్గొన్న విద్యార్థులు

కళాశాలల నుండి పాల్గొన్నారు. పివి సిద్ధార్థ, మారీస్ స్టెల్లా, విజ్ఞాన్ కాలేజీ, వికాస్ కాలేజి, శారదా డిగ్రీ కాలేజి . రెవ. ఫాదర్ డా. ఏ రెక్స్ ఏంజిల్ ఎస్ జె, పిజి విభాగాధిపతి సభనుద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమలో హెచ్ ఒ డి బోటనీ డిపార్ట్‌మెంట్ (పిజి) ఎ. శంకర్, అద్యాపకులైన డాక్టర్‌చిన్నప్ప, తేజస్వీ డా. టి. రోసమేరీ (హెచ్ ఒడి) తదితరులు పాల్గొన్నారు.

అమరావతి | సాక్షి
౦. 6 . ఫిబ్రవరి . 2020

# వృక్ష జాతి ప్రాముఖ్యతను గుర్తించాలి




కార్యక్రమంలో పాల్గొన్న డా.ఆమని, ఫాదర్ రెక్స్‌యాంజిలో

గుణదల: విద్యార్థులు వృక్షజాతి ఆవశ్యకతను తెలుసుకుని వాటి ప్రాముఖ్యతను గుర్తించాలని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ బోటనీ ప్రొఫెసర్ డాక్టర్ ఆమని అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో వృక్ష శాస్త్రం పట్ల అవగాహన కల్పించే దిశగా వృక్ష–2కె20 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఆమని మాట్లాడుతూ, విద్యార్థులు చెట్ల ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. మానవునికి ప్రాణవాయువు విడుదల చేయటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

ప్రస్తుత జీవన విధానంలో కొన్ని రకాల ఔషధాల తయారీలో సైతం చెట్ల రసాన్ని వినియోగిస్తున్నారన్నారు. పలు రకాల చెట్ల మూలికలు రోగాల నియంత్రణకు ఉపయోగిస్తారని తెలిపారు. నేటి తరం విద్యార్థులు వృక్షశాస్త్రంపై అవగాహన పెంపొందించుకుని వాటిపై అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ రెక్స్‌యాంజిలో, బోటనీ విభాగాధిపతి శంకర్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి: 06.02.2020 *

# వైద్యరంగంలో మొక్కలకు ప్రాధాన్యం




అతిథులను సత్కరిస్తున్న లయోలా యాజమాన్యం

కరెన్సీనగర్, [illegible]టుడే: వైద్య రంగంలో మొక్కలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, పర్యావరణ పరిరక్షణతో పాటు మానవ ఆరోగ్యాలను కాపాడతాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మైక్రోబయాలజీ విభాగం ఆచార్యులు డాక్టర్ ఆమని అన్నారు. ఆంధ్రా లయోల పీజీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'వృక్ష-2కె20' పేరిట వృక్షశాస్త్రంలో ఆధునిక పోకడలు అంశంపై బుధవారం సదస్సు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసూన సుందరి మాట్లాడుతూ ఆధునిక వైద్యరంగంలో మూలికల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పోస్టర్, నినాదం, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, వృక్ష శాస్త్ర విభాగాధిపతి రోజ్ మేరీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

* ఈనాడు: 06.02.2020 *

* ఈనాడు 06.02.2020 *

**2019-20**

1. Poetry Competition 2020, Feb 6, 2020

శుక్రవారం 7 ఫిబ్రవరి 2020

## లయోలాలో రచనల పోటీలు



విజేతలతో పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, తదితరులు

**ఆరెన్నీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోలా ఈఎల్‌టీ పరిశోధన కేంద్రం, ఆంగ్ల విభాగం సంయుక్తంగా 'పద్యరచన-పఠనం' పోటీలు గురువారం జరిగాయి. కళాశాల పీజీ సెమినార్ హాల్‌లో నిర్వహించిన పోటీల్లో 'నేను బాలకార్మికుడిని' అంశంపై రచనలు చేయగా, విజేతలకు పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో బహుమతులు అందజేశారు. రాహుల్ కుమార్, లాస్య చంద్రిక (ఆంధ్రా లయోలా), వి. పార్థసారధి(నలంద), సుకాంక్షణి(సిద్ధార్థ మహిళ), టి.ప్రశాంతి(శైలజా) వరుస స్థానాల్లో నిలిచారు. పోటీలను జి.శ్యామల, ఎస్.రంగబాబు పర్యవేక్షించారు.

* సాక్షి: 06.09.2019 *

# మంచి పౌరులుగా మలిచేది ఉపాధ్యాయులే

గుణదల: గురువంటే కేవలం పాఠ్యాంశాలు బోధించడమే కాదని, చదువుతో పాటు సమాజానికి మంచి పౌరులను అందించడమని ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత యేలేశ్వరపు హనుమంతరావు అన్నారు.గురువారం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధానం అనంతరం ఆంధ్ర లయోల కళాశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత హనుమంతరావు మాట్లాడుతూ, రసాయనశాస్త్ర అధ్యాపకునిగా, విభాగాధిపతిగా పనిచేస్తున్న తాను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అరుదైన అవార్డును పొందటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గత మూడు దశాబ్దాలుగా వేలాది మంది విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు వారికి సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం తృప్తినిచ్చిందని తెలిపారు.



ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న హనుమంత రావు

ఇందుకు గాను హైయర్ ఎడ్యుకేషన్ విభాగంలో కృష్ణాజిల్లా నుంచి ఏకైక అధ్యాపకునిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎంపిక చేయడం విశేషమన్నారు. విద్యా విధానంలో ఆయన చేసిన కృషికి అరుదైన గౌరవం లభించిందని లయోల యాజమాన్యం, విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

* ఆంధ్రప్రభ 07-01-2020 *

## లయోలాలో ప్రారంభమైన కెమ్కోగ్నిజాన్స్ జాతీయ స్థాయి పోటీలు



జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

గుణదల, జనవరి 6(ప్రభన్యూస్): ఆంధ్ర లయోల కళాశాలలో రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో విద్యార్థులకు కెమ్కోగ్నిజాన్స్ 2020 పేరిట రెండు రోజుల పాటు అనేక రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండెంట్ రెవ. ఫ్రాన్సిస్ ఎం. సంగయ్యరాజ్ తెలిపారు. ఈ పోటీలలో 25 కళాశాలల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డా. డి. గిరి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే పరిశోధన యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో జరుగుతున్న అభివృద్ధి పట్ల నిరంతర అవగాహన పెంచుకోవడం అవశ్యమని అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికితీయడానికి ఈ జాతీయ స్థాయి పోటీలను ఉపయోగించుకోవాలని కోరారు. కళాశాల డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ రెవ. మెల్కియర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో రసాయన శాస్త్రం ఎంతో ప్రాముఖ్యమైనదని, శాస్త్రంలో నైపుణ్యాన్ని పెంచుకుంటే రాబోయే 21వ శతాబ్దంలో ఉద్యోగ అవకాశాలకు కొరత ఉండబోదన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. వై. హనుమంతరావు కెమ్కోగ్నిజాన్స్ 2020లో నిర్వహిస్తున్న 20 రకాల అంశాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా తెలియపర్చారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగంలోని వివిధ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్, సెమినార్, లాబొరేటరీ స్కిల్స్, వ్యాసరచన, జామ్, వెల్త్ ఫ్రమ్ వేస్ట్, కార్టూన్ కెమిస్ట్రీ, మోడల్ కెమిస్ట్రీ వంటి పోటీలు నిర్వహించారు.

* ప్రజాశక్తి 07-01-2020 *

## 'లయోల'లో చెమ్ కాగ్నిజెన్స్ జాతీయ స్థాయి పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

లయోల కళాశాల రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో రసాయనిక విద్యార్థులకు చెమ్ కాగ్నిజెన్స్-2020 పేరుతో నిర్వహిస్తున్న అనేక రకాల పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈపోటీల్లో 25 కళాశాలల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ డి.గిరి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పరిశోధన ప్రాముఖ్యతను గుర్తిస్తూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో వస్తున్న పరిజ్ఞానం పట్ల, మార్పుల పట్ల నిరంతరం అవగాహన పెంచుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ సాగయ రాజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఈ జాతీయ స్థాయి పోటీలను ఉపయోగించుకోవాలని కోరారు. డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.మెల్చియర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో రసాయన శాస్త్రం ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. ఈ శాస్త్రంలో నైపుణ్యాన్ని పెంచుకుంటే రాబోయే 21వ శతాబ్దంలో ఉద్యోగ అవకాశాల కొరత ఉండదన్నారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.హనుమంతరావు మాట్లాడుతూ చెమ్ కాగ్నిజెన్స్ 2020లో నిర్వహిస్తున్న 11 రకాల అంశాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్విజ్, డ్రాయింగ్, సెమినార్, లాబొరేటరీ స్కిల్స్, వ్యాసరచన, జామ్, గ్రూప్ డిస్కషన్స్, వెల్త్ ఫ్రమ్ వేస్ట్, కార్టూన్ కెమిస్ట్రీ, మోడల్ కెమిస్ట్రీ వంటి పోటీలు నిర్వహించారు.

* ఆంధ్రజ్యోతి 07-01-2020 *

## లయోలా కాలేజీలో కెమ్ కాగ్నిజెన్స్ పోటీలు



పోటీలు ప్రారంభిస్తున్న ముఖ్యఅతిథి డాక్టర్ డి.గిరి

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రా లయోలా కాలేజీ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కెమ్ కాగ్నిజెన్స్ జాతీయస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 25 కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ డి.గిరి ముఖ్యఅతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయోలా కాలేజ్ కరెస్పాండెంట్ ఎం.సాగయరాజ్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.మెల్కియర్, కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ వై.హనుమంతరావు పాల్గొన్నారు. తొలిరోజు క్విజ్, డ్రాయింగ్, సెమినార్, లేబొరేటరీ స్కిల్స్, వ్యాసరచన, జామ్, గ్రూప్ డిస్కషన్స్, వెల్త్ ఫ్రం వేస్ట్, కార్టూన్ కెమిస్ట్రీ, మోడల్ కెమిస్ట్రీ తదితర అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మంగళవారం కూడా ఈ పోటీలు కొనసాగుతాయి.

* ఈనాడు 07/01/2020 *

## పరిశోధనలతోనే ఉన్నత శిఖరాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే పరిశోధన ప్రాముఖ్యాన్ని గుర్తించాలని.. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిని నిరంతరం అవగాహన చేసుకోవాలని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ అకడమిక్ గైడెన్స్ అధికారి డాక్టర్ గిరి అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'కెమ్ కాగ్నిజెన్స్- 2020' పేరిట జాతీయ స్థాయిలో విద్యార్థులకు రెండు రోజుల పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.హనుమంతరావు పాల్గొన్నారు. సోమవారం క్విజ్, చిత్రలేఖనం, సెమినార్, లాబొరేటరీ స్కిల్స్ వ్యాసరచన, కార్టూన్ కెమిస్ట్రీ, మోడల్ కెమిస్ట్రీలో ప్రాథమిక పోటీలను నిర్వహించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి 25 కళాశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



డాక్టర్ గిరిని సన్మానిస్తున్న కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ఫాదర్ మెల్కియోర్, హనుమంతరావు

* ఈనాడు : 07-02-2020 *

## లయోలాలో రచనల పోటీలు



విజేతలతో పీసీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోలా ఈఎల్‌టి పరిశోధన కేంద్రం, ఆంగ్ల విభాగం సంయుక్తంగా 'పద్యరచన-పఠనం' పోటీలు గురువారం జరిగాయి. కళాశాల పీజీ సెమినార్ హాల్‌లో నిర్వహించిన పోటీల్లో 'నేను బాలకార్మికుడిని' అంశంపై రచనలు చేయగా, విజేతలకు పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో బహుమతులు అందజేశారు. రాహుల్ కుమార్, లాస్య చంద్రిక (ఆంధ్రా లయోలా), వి.పార్థసారథి(నలంద), సుకాంక్షిణి(సిద్ధార్థ మహిళ), టి.ప్రశాంతి(స్టెల్లా) వరుస స్థానాల్లో నిలిచారు. పోటీలను జి.శ్యామల, ఎన్.రంగబాబు పర్యవేక్షించారు.




❖ ఉదయం 9 గంటలకు మొగల్రాజపురం విజయవాడ కల్చరల్ సెంటర్‌లో తెలుగు శిల్పుల వైభవం పంచ శిల్పుల చరిత్ర-శాసనాలు గ్రంథ సమీక్ష

❖ ఉదయం 10 గంటలకు ప్రకాష్‌నగర్ సెంటర్ వద్ద వికలాంగ, వృద్ధాప్య, వితంతు పింఛన్లు, రేషన్ కార్డులను పునరుద్ధరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

❖ ఉదయం 10 గంటలకు గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఆల్ ఇండియా దళిత్ రైట్ ఫెడరేషన్ సమావేశం

❖ ఉదయం 10 గంటలకు సింగ్‌నగర్ పైపుల రోడ్డు సెంటర్ ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద పింఛన్లు, రేషన్ కార్డులు పునరుద్ధరించాలని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నిరసన దీక్ష

❖ ఉదయం 10.30 గంటలకు భారతీనగర్ ఎనిమిదో రోడ్డులోని సాయిప్రేమ ప్రత్యేక పాఠశాల నుంచి ఫన్‌టైమ్స్ క్లబ్ వరకు ప్లాస్టిక్ బ్యాగుల నిషేధంపై అవగాహన ప్రదర్శన

❖ ఉదయం 11 గంటలకు పూర్ణానందపేటలోని మున్సిపల్ ఉర్దూ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి

❖ మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్ర లయోలా కళాశాల ఫుట్‌బాల్ మైదానంలో కళాశాల 66వ వార్షికోత్సవం

❖ సాయంత్రం 4.30 గంటలకు విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ నుంచి అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన ❖ సాయంత్రం 6 గంటలకు గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో సినీ సంగీత విభావరి

\- పటమట, న్యూస్‌టుడే

## విజేతలకు బహుమతులు అందజేత



విజేతలతో ఫాదర్ రెక్స్ ఏంజిలో, తదితరులు

గుణదల,ఫిబ్రవరి6(ప్రభ న్యూస్) : లయోలా ఈ ఎల్ టి పరిశోధనా కేంద్రం, ఆంగ్ల విభాగం సంయుక్తంగా నిర్వహించిన పద్య రచన, పఠనము పోటీలలో విజేతలకు కళాశాల డైరెక్టర్ ఫాదర్ డాక్టర్ రెక్స్ ఏంజిలో గురువారం బహుమతులు ప్రదానం చేశారు.నేను బాలకార్మికుడిని అనే అంశం పై నిర్వహించిన ఈ పోటీలలో వివిద కళాశాలలకు చెందిన దాదాపు 40 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రథమ,ద్వితీయ బహుమతులను లయోలా కళాశాలకు చెందిన రాహుల్ కుమార్, లాస్య చంద్రిక కైవసం చేసుకోగా మూడవ బహుమతిని సిద్ధార్థ మహిళాకళాశాల విద్యార్థిని శ్రీసుమ సొంతం చేసుకున్నారు.నలంద డిగ్రీ కళాశాల విద్యార్థి వి. పార్థసారథి,సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థిని సుకాంక్షిని,మేరీస్ స్టెల్లా కళాశాల విద్యార్థిని టి. ప్రశాంతి లు ప్రత్యేక బహుమతులు గెలిచారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.శ్యామల, ఎన్. రంగబాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

* ఆంధ్రప్రభ : 07-02-2020 *

## రసాయన శాస్త్రంలో పట్టు సాధించాలి

లబ్బీపేట, ఫిబ్రవరి 6: నిత్య జీవితంలో రసాయన శాస్త్రం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని దాని ఆవశ్యకతను అందరూ తెలుసుకుని పట్టు సాధించాలని ఆంధ్ర లయోల కళాశాల ప్రొఫెసర్ టి.శ్రీకుమార్ పేర్కొన్నారు. జాతీయ మూలకాల ఆవర్తనా పట్టిక దినోత్సవం సందర్భంగా సిద్ధార్థ మహిళా కళాశాలలో గురువారం సెమినార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆవర్తనా పట్టికను మొదట మెండలీఫ్ అనే రష్యన్ శాస్త్రవేత్త 1869 ఫిబ్రవరి 7వ తేదీన పరమాణుభారం ఆధారంగా తన విద్యార్థులకు బోధించేందుకు రూపొందించారన్నారు. అందుకే ఆయన పేరును మూలకానికి పెట్టారన్నారు. మోస్లే అనే శాస్త్రవేత్త పరమాణు సంఖ్య ఆధారంగా రూపొందించిన మూలకాల ఆవర్తనా పట్టిక ఆవిర్భావం జరిగిందని తెలిపారు. మానవదేహం మూలకాలతో ఏర్పడిందని ఇది లేని ప్రకృతిని మనం చూడలేమని పేర్కొన్నారు. కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ టి.విజయలక్ష్మి, ప్రిన్స్‌పాల్ ఎం.నళిని, కె.శ్రీనివాస్, వి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి: 07.02.2020

ఈనాడు: 07.07.2019

## లయోలలో బీబీఏ లాజిస్టిక్స్ కోర్సు

కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: దేశంలో మౌలిక రంగంలో సంస్కరణలతో లాజిస్టిక్స్ విభాగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులకు ప్రాధాన్యం పెరిగిందని, ఈ నేపథ్యంలో కళాశాలలో బీబీఏ లాజిస్టిక్స్ కోర్సును ప్రారంభించామని ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్ల డిగ్రీ పూర్తి చేసిన వారికి నూరు శాతం ఉద్యోగాలు కల్పించే విధంగా ఈ కోర్సును రూపొందించామన్నారు. దేశవ్యాప్తంగా 21 కళాశాలలకు కోర్సును ప్రారంభించేందుకు అనుమతి రాగా, అమరావతి పరిధిలో లయోల కళాశాలకు మాత్రమే దక్కడం సంతోషకరమన్నారు. కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి, సమన్వయకర్త మాథ్యూ శ్రీరంగం మాట్లాడుతూ ఈ కోర్సులో 1, 3, 5 సెమిస్టర్లు కళాశాలలోనూ, 2, 4, 6 సెమిస్టర్లు వివిధ సంస్థల్లో అప్రంటీస్ షిప్ చేసే విధంగా రూపొందించారని వివరించారు. ఈ సందర్భంగా లాజిస్టిక్స్ పాఠ్య ప్రణాళికను విడుదల చేశారు. కోర్సు నిర్వాహకులు డాక్టర్ కొప్పుల కరుణాకర్ బాబు పాల్గొన్నారు.

సాక్షి: 07.07.2019

## విద్యా వ్యాప్తికి కృషి

### లయోలా కళాశాల ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మానియేల్



మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మానియేల్

గుణదల: ఆధునిక విద్యా విధానాన్ని విద్యార్థులకు అందించే దిశగా కృషి చేస్తున్నామని లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. కళాశాల ఆవరణలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత విద్యా విధానంలో టెక్నికల్ గ్రూప్‌లకు ఆదరణ అధికంగా ఉందన్నారు. విద్యార్థుల అభిరుచి మేరకు బీబీఏ కోర్సులు ప్రవేశ పెట్టామని చెప్పారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తును పొందుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. విద్యార్థులకు మంచి శిక్షణను అందించే దిశగా మంచి బోధకులను నియమించామన్నారు. కార్యక్రమంలో లయోల అధ్యాపకులు మాథ్యూస్ శ్రీరంగం పాల్గొన్నారు.

## లయోలాలో బిబిఏ(లాజిస్టిక్స్) కోర్సు ప్రారంభం

గుణదల,జులై 6(ప్రభ న్యూస్) : ఆంధ్ర లయోలా కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి బిబిఏ (లాజిస్టిక్స్) కోర్సును ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రెవ. ఫా. విక్టర్ ఇమ్మనుయేల్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మౌలిక రంగ హోదా, వస్తు సేవల పన్నుల(జియస్ టీ) వంటి నిర్మాణాత్మక సంస్కరణల అమలు వల్ల దేశీయ లాజిస్టిక్స్ విభాగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల డిమాండ్ బాగా పెరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా లో భాగంగా మానవ వనరుల మంత్రిత్వశాఖ, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల బిబిఏ (లాజిస్టిక్స్) కోర్సును రూపొందించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా కేవలం 21 కళాశాలలకు మాత్రమే ఈ కోర్సును ప్రారంభించేందుకు అనుమతించగా అందులో లయోలా కళాశాలకు అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. కళాశాల జువాలజీ విభాగాధిపతి, కో-ఆర్డినేటర్ జి. శ్రీరంగం మాత్యూ మాట్లాడుతూ సెమిస్టర్ విధానంలో జరిగే ఈ కోర్సులో 1,3,5 సెమిస్టర్లు కళాశాలలో, 2,4,6, సెమిస్టర్లు వివిధ సంస్థల్లో అప్రెంటీస్ షిప్ చేసే విధంగా రూపొందించడం జరిగిందని తెలిపారు. అప్రెంటీస్ చేసే సమయంలో విద్యార్థులకు నెలకు రూ.6000 స్టైఫండ్ చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. దాదాపు 126 కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సాధారణ డిగ్రీలతో చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగాలు లభించని ఈ రోజుల్లో ఇలాంటి కోర్సు రూపొందించడం మంచి పరిణామం అన్నారు. ఈ మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెవ. ఫా. డా. మిల్కియేర్ ఎస్ జె, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఫా. బుజ్జిబాబు, కోర్సు ఇన్ చార్జ్ డా. కొప్పుల కరుణాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ రెవ.ఫా.విక్టర్ ఇమ్మనుయేల్

* ఆంధ్రప్రభ: 07.07.2019 *

THE HANS INDIA 07-08-2019

# 'Peace brings constructive development'

HANS NEWS SERVICE

**Vijayawada:** On the occasion of Hiroshima Day, Department of Physics of Andhra Loyola College organised a lecture on 'Peaceful uses of Nuclear Energy for Human Development' here on Tuesday.

Rev Fr Victor Emmanuel, college principal attended as the chief guest of the occasion and shared his experiences on his visit to War Memorial at Hiroshima, twenty years ago. He said that war bring destruction and misery whereas peace brings constructive development.

Resource person Dr T Srikumar said that nuclear energy can be used for peaceful purposes in industry, health, agriculture, food, safety and space research. Helium III isotope can be used for converting sea water into drinking water. Selected radio isotopes used for treatment of cancer and gene therapy, he said, and added that the field of radiation studies and nuclear medicine has a lot of scope for employment.

Head of the department Dr G Sahaya Baskaran stressed the need for science and technology in human development index.

Dr M C Rao, faculty of physics Arun Kumar, Mounica and Gayatri, students of physics were present. Later, resource person Dr T Srikumar was honoured.



Resource person Dr T Srikumar being honoured by Principal Rev Fr Victor Emmanuel and others

ఈనాడు 07-08-2019

# సామాజిక అంశాలపై చైతన్య కార్యక్రమాలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ప్రస్తుత కాలంలో కాలుష్యం, పర్యావరణ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. కళాశాల విజువల్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించి వివరాలను మంగళవారం వెల్లడించారు. ప్రధానంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, ఆహార పదార్థాలను వృథా చేయకుండా అవసరమైన వారికి అందించాలని, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం తదితర అంశాలను విశదీకరించారు. వీటిపై విజయవాడ, నగర పరిసర ప్రాంతాల్లో పలు కార్యక్రమాలను విజువల్ కమ్యూనికేషన్ విద్యార్థులు చేపడతారు. దీనికి సంబంధించి గోడప్రతులు, ఏకరూప దుస్తులను కళాశాల రెక్టార్ ఫాదర్ పి.బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, వైస్ ప్రిన్సిపల్ మెల్కీయోర్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఫ్లాష్‌మాబ్ ఆకట్టుకుంది. విజువల్ కమ్యూనికేషన్ విభాగాధిపతి ఫాదర్ లూర్దు రాజు, జి.రాయప్ప, అధ్యాపకులు శ్రీధర్, జాన్, హేమంత్ శ్రీనివాస్, రిషిత పాల్గొన్నారు.



ఫ్లాష్‌మాబ్ నిర్వహిస్తున్న విజువల్ కమ్యూనికేషన్ విద్యార్థులు

* ఆంధ్రజ్యోతి: 07.08.2019 *

# పరిశోధనలు ప్రగతికి తోడ్పడాలి



మాట్లాడుతున్న పర్యావరణ శాస్త్ర పరిశోధకుడు తుమ్మల శ్రీకుమార్

**లక్ష్మీపేట, ఆగస్టు 6 :** శాస్త్ర సాంకేతిక పరిశోధనలు వినాశనానికి కాకుండా మానవాళి శ్రేయస్సుకు ప్రగతికి తోడ్పడాలని పర్యావరణ శాస్త్ర పరిశోధకుడు తుమ్మల శ్రీకుమార్ అన్నారు. హిరోషిమా డే పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన మంగళవారం సిద్ధార్థ మహిళా కళాశాలలో సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ 1945 ఆగస్టు 6న హిరోషిమాపై, ఆగస్టు 9న నాగసాకిపై అమెరికా అణుబాంబు ప్రయోగించిందని ఆ ఘటనలో లక్షలాది మంది ప్రజలు మరణించగా లక్షల్లో క్షతగాత్రు లయ్యారన్నారు. ఆ ప్రాంతంలో పంటలు పండటం జరగదని, జీవం ఉండదని తెలిపారు. అణుయుద్ధాలు వద్దని అన్న, వస్త్రాలు అందాలని ప్రపంచ శాంతి కావాలని, ఐక్యరాజ్య సమితి కోరుకుంటోందని తెలిపారు. అణుశక్తితో లాభాలు ఎక్కువగా ఉన్నాయని, అణు ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని అనేక ప్రయోగాల్లో అణు ఇంధనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర విభాగ ప్రధాన అధ్యాపకులు సూర్యదేవర కల్పన, జన విజ్ఞాన వేదిక నగర అధ్యక్షుడు ఓలేటి శివప్రసాద్, కళాశాల డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

THE HINDU 07-08-2019

# Call for use of nuclear energy for peaceful purpose

## On Hiroshima Day, college students send out the message of peace to end conflict

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

"Wars only bring destruction and misery while peace can usher in all-round development," said Rev. Fr. Victor Emmanuel, Principal of Andhra Loyola College (ALC), on Tuesday.

Addressing the students as part of a lecture on "Peaceful Uses of Nuclear Energy for Human Development" organised by the Department of Physics to mark Hiroshima Day, the principal shared with them his experience on his visit to the War Memorial at Hiroshima 20 years back.

Resource person T. Srikumar said nuclear energy could be used for peaceful purposes in industry, health, agriculture, food and safety sectors besides space research. He said using Helium III isotope, sea water could be converted into drinking water. There were also selected radio isotopes used for treatment of cancer and gene therapy.

He also pointed out that the BARC and agricultural research institutions had used genetic mutations in new seed varieties that could withstand pest and produce more yield.

**'End wars'**

"Peace Solves Problems that War and Hatred Create", screamed a placard held high by a girl student of Durga Malleswara Siddhartha Mahila Kalasala.

The placards showcased by her friends had slogans like "No War, We Want Peace".

The Chemistry Department of the college, in collaboration with Jana Vignan Vedika (JVV), organised a meeting to commemorate atomic bombings of Hiroshima and Nagasaki on August 6 and 9 in 1945.

Speakers at the meeting called for an end to wars and conflicts across the globe and measures to usher in peace.




Students holding placards calling for peace at a programme organised to mark Hiroshima Day at Sri Durga Malleswara Siddhartha Mahila Kalasala in Vijayawada on Tuesday. • V. RAJU

ఆంధ్రజ్యోతి.

07-12-2019

# ఇది మనదేశపు నోబెల్

## పరిశోధనలకు రూ.3 కోట్లు ఇవ్వడం దేశంలోనే ప్రథమం



విదిత వైద్యకు కోటి రూపాయల చెక్ అందజేస్తున్న డాక్టర్ సి.నాగేశ్వరరావు, డాక్టర్ సుధ

అమరావతి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): శాస్త్ర పరిశోధనల కోసం రూ.3 కోట్ల అవార్డు ఇవ్వడం దేశంలోనే తొలిసారి అని సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ శేఖర్ సి.మండే, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. పద్మావతి వెంకటేశ్వర ఫౌండేషన్ (పీవీఎఫ్) ఇస్తున్న గ్రాంట్‌ను భారతదేశపు నోబెల్ (నోబెల్ ప్రైజ్ ఆఫ్ ది ఈస్ట్)గా అభివర్ణించారు. 'చిన్న పిల్లలపై ఒత్తిడి-మెదడుపై దుష్పరిణామం' అన్న అంశంపై పరిశోధన చేస్తున్న టీఐఎఫ్ఆర్ ప్రొఫెసర్ విదిత వైద్యకు ఎంవీఎఫ్ వ్యవస్థాపకులు నాగేశ్వర్‌రావు, సుధ, మండే తదితరులు గ్రాంట్‌ను అందించారు. ఈమెకు ఏడాదికి రూ.కోటి చొప్పున మూడేళ్లపాటు మూడుకోట్లు అందిస్తారు. వచ్చే ఏడాది నుంచి వరుసగా రెండేళ్లపాటు కొత్త విజేతలను కూడా ఎంపిక చేస్తారు. వారికీ ఏటా రూ.కోటి చొప్పున మూడేళ్లపాటు పరిశోధన కోసం గ్రాంటు ఇస్తారు. తొలి విడతగా రూ.కోటి చెక్‌ను శుక్రవారం విజయవాడలో విదిత వైద్యకు అందించారు. ఈ గ్రాంట్‌కోసం 110 దరఖాస్తులు వచ్చాయని నాగేశ్వరరావు తెలిపారు. సీఎస్ఐఆర్ కూడా ప్రజా మద్దతుతోనే ఏర్పడిందని, మానవాళికి ఉపయోగపడే ఎన్నో ఆవిష్కరణలు చేసిందని శేఖర్ సి.మండే తెలిపారు. అమెరికాలాంటి దేశాల్లో ప్రతి 10 లక్షల మందిలో 2 వేలమంది శాస్త్రవేత్తలు ఉన్నారన్నారు. చైనాలో 20 మంది ఉండగా... భారత్‌లో ఐదుగురే ఉన్నారని ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ రిసెర్చ్ డైరెక్టర్ బాలసుబ్రమణియన్ తెలిపారు. ఆ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ గుళ్లపల్లి ఎన్.రావు, ఐఐఎస్ఈఆర్ ప్రొఫెసర్ ఎల్.ఎస్.శశిధర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

* ఆంధ్ర ప్రభ : 08/01/2020 *

# 'లయోల'లో ముగిసిన కాగ్నిజెన్స్-2020





విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న సీపీ ద్వారకా తిరుమలరావు, కమిషనర్ ద్వారకా తిరుమలరావును సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

గుణదల, జనవరి 7(ప్రభ న్యూస్) : లయోల కళాశాలలో రసాయనిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కెమ్ కాగ్నిజెన్స్ 2020 కార్యక్రమం ముగింపు సభకు ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ డి. తిరుమలరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏ విభాగంలో అయినా నైపుణ్యం సంపాదిస్తే వారు జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటారని పేర్కొన్నారు. తన చిన్నతనంలో తాను సంపాధించిన గణిత ప్రావిణ్యం ప్రస్తుత విధి నిర్వహణకు ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి విశిష అతిథిగా వ్యవహరించిన డా. వి. జోషి, ఆర్ జె డి మాట్లాడుతూ బహుమతిని గెలుచుకోవడం కన్నా పాల్గొనడమే ప్రదానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జాతీయ గీతాలాపనకు పట్టే సమయంలోనే ఆవర్తన పట్టికలోని 118 మూలకాలను చెప్పి సభికులను అబ్బుర పరచిన లయోలా కళాశాల డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థి మాస్టర్ రవీంద్రను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల కరెస్పాండెంట్ రెవ. ఫాదర్ సగాయరాజు, వైస్ ప్రిన్సిపాల్ రెవ. ఫాదర్, యస్ మెల్కియోర్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. వై. హనుమంతరావు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. విజేతలు: కార్టూన్ కెమిస్ట్రీ: ప్రథమ అనూజ్, జెయమ్ జె. కళాశాల తెనాలి, ద్వితీయ బి. అనూష, చైతన్య భారతి డిగ్రీ కళాశాల, చీరాల, తృతీయ - యమ్ భవన, ఎజి, యస్ జి, కళాశాల, ఉయ్యూరు, సెమినార్: ప్రథమ : పి. పవన్ సాయి, ఆంధ్రలయోల కళాశాల , ద్వితీయ: జి. దుర్గాదేవి, విటి. డిగ్రీ కళాశాల మంగళగిరి , తృతీయ: కె. శ్రీరమ్య, ఆంధ్రలయోల కళాశాల, క్విజ్: ప్రథమ: లయోల కళాశాల బృందం, విజయవాడ ద్వితీయ : జెకెసి కళాశాల బృందం , తెనాలి , తృతీయ: చైతన్య భారతి డిగ్రీ కళాశాల బృందం; చీరాల కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

* ఈనాడు 08/02/2020 *

# కలలను సాకారం చేసుకోండి

## సందడిగా ఆంధ్రా లయోలా కళాశాల వార్షికోత్సవం




స్పీకర్ తమ్మినేని సీతారాంను సత్కరిస్తున్న లయోలా యాజమాన్యం



ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య రూపకం

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ కలలను సాకారం చేసుకోవడానికి విద్యార్థులు పట్టుదలతో ప్రయత్నించాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల 66వ వార్షికోత్సవం శుక్రవారం కళాశాల ఫుట్‌బాల్ మైదానంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన స్పీకర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు. ప్రస్తుతం దేశానికి సంధి కాలమని, ఇలాంటి సమయంలో మనమంతా కలసి భారత దేశ ప్రగతికి పాటుపడాలన్నారు. తరగతి గది నుంచే నీతి, నిజాయతీ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుంటూ సమాజానికి జవాబుదారీగా ఎదగాలని చెప్పారు. పొగాకు బోర్డు అధ్యక్షుడు యడ్ల పాటి రఘునాథబాబు మాట్లాడుతూ లయోలా కళాశాల ఎంతో మంది విశిష్ట వ్యక్తులను దేశానికి అందించిందన్నారు. విద్యతో పాటు మానవతా విలువలు, సేవా గుణం అలవర్చుకుంటేనే మెరుగైన సమాజం సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ జేసుసభ మండలాధ్యక్షులు ఫాదర్ అబ్రహం స్టానిస్లస్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమని, మంచి నడతతో ముందుకు సాగాలన్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ కళాశాల వార్షిక నివేదిక వెల్లడించారు. అధ్యాపకులు, విద్యార్థుల సమష్టి కృషితో కళాశాల అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తుందని రెక్టార్ ఫాదర్ బాలశౌరి అన్నారు. అధ్యాపకులు ప్రదర్శించిన 'ఆకలి చావు' నాటిక, పీజీ విద్యార్థుల రైతు నృత్య రూపకం, ఇంటర్ విద్యార్థుల మూకాభినయం, డిగ్రీ విద్యార్థులు పంజాబీ నృత్యాలు అలరించాయి. డిగ్రీ విద్యార్థి నంద వైష్ణవికి బంగారు పతకాన్ని అందజేశారు. కళాశాల బోధనావృత్తిలో చేరి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న అధ్యాపకులు విక్టర్ ఇమ్మాన్యుయేల్, పి.వేణుగోపాల్ రావు, ఎంసీ రావు, అనీల, రోజ్‌మేరీ, శ్రీరంగంలను అతిథులు సత్కరించారు. తొలుత కళాశాలలో సైన్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'శాస్త్ర సాంకేతికాభివృద్ధి నిధి' ప్రయోగశాలలను స్పీకర్ ప్రారంభించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనాన్ని అతిథులు స్వీకరించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, సహాయ భాస్కరన్, ప్రవీణ్, ఫ్రాన్సిస్ జేవియర్, శివరామ్, లయోలా పూర్వ విద్యార్థి సంఘం (ఆల్కా) కోశాధికారి శివశంకర్ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

## స్పీకర్ తమ్మినేని సీతారామ్




తమ్మినేని సీతారామ్‌ను సత్కరిస్తున్న ఆంధ్ర లయోల కళాశాల యాజమాన్యం

**గుణదల(విజయవాడ తూర్పు):** విద్యార్థులు నిజాయితీ గల వ్యక్తిత్వంతో మంచి పౌరులుగా ఎదగాలని స్పీకర్ తమ్మినేని సీతారామ్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల 66వ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. కళాశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని సీతారామ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ అజెండాలో యువతకు ప్రాధాన్యం ఉండాలన్నారు. దేశ సమగ్రతను కాపాడుకునే దిశగా నేటి యువతరం అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా అన్ని విషయాల్లో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఏ రంగంలో అభివృద్ధి సాధించాలన్నా విద్యార్థి దశ కీలకమన్నారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు లయోల కళాశాల చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అంతకు ముందు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో గుంటూరు టుబాకో బోర్డ్ ఛైర్మన్ వై. రఘునాథబాబు, ప్రోవెన్షియల్ ఫాదర్ అబ్రహాం స్టానిస్లస్, కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, ఫాదర్ రెక్స్ యాంజిలో పాల్గొన్నారు.

* సాక్షి 08/02/2020 *

* ప్రజాశక్తి : 08-02-2020 *

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- ఘనంగా ఆంధ్రా లయోలా కళాశాల వార్షికోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని




సాంస్కృతిక కార్యక్రమల్లో విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విద్యా సంస్థను, చదువు నేర్పిన గురవును మరచిపోకూడదని అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాలకు ఎంతో పేరు ఉందని ఇక్కడ చదివిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువతే ప్రదాన పాత్ర అని కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి యడ్లపాటి రఘునాథబాబు మాట్లాడుతూ.. చదువుకున్న కళాశాలకు తాను అతిథిగా రావడం ఆనందంగా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జేసుసభ మండలాధ్యక్షులు రెవరెంట్‌ఫాదర్ కొప్పల అబ్రహం, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్, రెక్టర్ రెవరెంట్ ఫాదర్ బాలశౌరి, పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులచే ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




# 'Imbibe values to become leaders'

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

Assembly Speaker Thammineni Seetharam on Friday urged students to imbibe values taught in colleges and emerge as good leaders in society.

Addressing the students of Andhra Loyola College (ALC) on the occasion of the institution's 66th anniversary celebrations, Mr. Seetharam said besides academics, students should show equal interest in co-curricular activities and become all-rounders. Prizes were given away to students who excelled in academics, the staff members who completed 25 years of service and three faculty members who completed PhD this year.

* THE HINDU : 08.02.2020 *

ఆంధ్రజ్యోతి : 08.09.2023

11-4-1

ఆ.జ్యో 08-09-23

## 'కిల్లాడ' జీవితానికి అక్షరరూపం..

# మనిషి లోపలి మహాసముద్రాలు

**విజయవాడ కల్చరల్, సెప్టెంబరు 7 :** తన జీవిత అనుభవానికి అక్షరరూపం ఇచ్చిన గొప్ప వినయశీలి రచయిత కిల్లాడ సత్యనారాయణ అని, 'మనిషి లోపలి మహాసముద్రాలు' వ్యాస సంపుటిని చక్కగా ఆవిష్కరించారని ప్రముఖ సాహితీవేత్త, ఐఏఎస్ అధికారి ఓడరేవు చినవీరభద్రుడు కొనియాడారు. ఆంధ్ర లయోల కళాశాల డిగ్రీ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పుస్తక సమీక్ష నిర్వహించారు. ఐపీఎస్ అధికారి కిల్లాడ సత్యనారాయణ రచించిన 'మనిషి లోపలి మహాసముద్రాలు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి, మానసిక ఎదుగుదలకు, సృజనాత్మకతకు కిల్లాడ రచనలు అద్దం పడుతున్నాయన్నారు. అవి గుండెల్లో నుంచి వచ్చిన మాటలు అని, ఎన్నో విలువైన విశేషాలను, జీవితానుభవాలను తాను దర్శించి అక్షర రూపంలో లిఖించారని చెప్పారు. ఈ విషయాలను విద్యార్థులకు తెలియజెప్పాలనే కాంక్షతో పుస్తకావిష్కరణ సమీక్షను ఏర్పాటు చేశారని, ఇది అభినందించదగిన విషయమన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఈ పుస్తకాన్ని అంకితం ఇవ్వటం సంతోషించాల్సిన విషయమన్నారు. ఇటువంటి పుస్తకావిష్కరణ సభలు కళాశాల విద్యార్థుల సమక్షంలో నిర్వహిస్తే ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు మాట్లాడుతూ కిల్లాడ రచించిన మనిషి లోపలి మహాసముద్రాలు తాత్విక కోణంలో రచించారని చెప్పారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ వికాసానికి సంబంధించిన పుస్తకాలను విద్యార్థులు కచ్చితంగా చదవాలన్నారు. అనంతరం రచయిత కిల్లాడ సత్యనారాయణను కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ ఇమాన్యుల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్క్యూర్, ఎం.నరసింహారావు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు, టి.శ్రీకుమార్, జీప ప్రసాద్‌రావు, చంద్రకాంత్, మొవ్వ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ముందుగా డిగ్రీ విద్యార్థులు జి.నాగార్జున, శ్రీవిద్య పుస్తక సమీక్ష చేశారు.



'మనిషి లోపలి మహాసముద్రాలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యులు

* ఈనాడు : 09-07-2019 *

ఈనాడు
epaper.eenadu.net

# క్రమశిక్షణ, నిబద్ధతతోనే విద్యలో రాణింపు

**భారతినగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే:** విషయపరిజ్ఞానం, చక్కని సమయపాలన, సమకాలీన అంశాలపై అవగాహన, నైపుణ్యాలతో కూడిన విద్యనభ్యసిస్తే చిన్న వయస్సులోనే ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడవచ్చని డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ అన్నారు. ఆంధ్రా లయోల డిగ్రీ మొదటి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఉన్నత విద్య, పబ్లిక్, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాల'పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీకుమార్ మాట్లాడుతూ వివిధ పోటీ ప్రవేశపరీక్షలపై అవగాహన కల్పించి, అవకాశాలను వివరించారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బాలాజీ బాను పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలు చేస్తున్న ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, శ్రీకుమార్ తదితరులు

...యాత్ర
శ్రీగురుపీర్లవి గారు
...ం స్వర్గస్తులైనారని
...ంతిస్తున్నాము.

Date : 09/07/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA EAST ) PageNo : Page 02

2019- 2020

* ఈనాడు : 09.08.2019 *

# చదువులో ప్రయోగాత్మక పరిశీలన కీలకం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** విద్యార్థుల్లో భౌతిక శాస్త్రం పట్ల ప్రయోగ నిపుణతను పెంచే దిశగా భారతీయ భౌతిక శాస్త్ర అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో ఐఐటీ కాన్పూర్‌కు చెందిన హెచ్.సి.వర్మ నేతృత్వంలో విద్యార్థులకు మూడు దశల వారీగా ప్రయోగ నిపుణత పరీక్షలు చేపడుతున్నారు. మొదటి దశలో భాగంగా ఉత్సాహవంతులైన విద్యార్థులకు విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో స్క్రీనింగ్ పరీక్షను గురువారం నిర్వహించారు. నిత్యజీవితంలో సేకరించిన 18 దృశ్య వీడియోలను చూపించి వాటికి సంబంధించిన అనువర్తనాలపై విద్యార్థులను ప్రశ్నించారు. దీనికి నగరంలోని వివిధ కళాశాలల నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో లయోల కళాశాల విద్యార్థి మోహనా, సిద్ధార్థ మహిళ కళాశాల విద్యార్థి ఆసిఫా, కెబిఎన్ కళాశాలకు ఎం.ఎస్.ఇందు విజేతలుగా నిలిచారు. వీరిని ఈనెల 12వ తేదీన విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు. వాటిల్లో ఎంపికైన వారు సెప్టెంబరులో ఐఐటీ కాన్పూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళతారని నిర్వాహకులు పేర్కొన్నారు. తొలుత పోటీలను కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రయోగాత్మక పరిశీలన విద్యాభ్యాసంలో ఎంతో కీలక ప్రక్రియ అని చెప్పారు. కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సీహెచ్ శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో విభాగాధిపతి డాక్టర్ జి.సహాయ భాస్కరన్, ఎం.నాగార్జున పాల్గొన్నారు.



డాక్టర్ శ్రీనివాసును సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సహాయ భాస్కరన్ తదితరులు

SAKSHI 09-09-2019

# పెరిగిన రక్త సంబంధిత వ్యాధులు

**ప్రముఖ హెమటాలజిస్ట్ డాక్టర్ రవికిరణ్ బొబ్బా**



డాక్టర్ రవికిరణ్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఇటీవల కాలంలో రక్త సంబంధిత(బ్లడ్ డిజార్డర్స్) వ్యాధులు తీవ్రమయ్యాయని ప్రముఖ హెమటాలజిస్ట్, రవీస్ అమెరికన్ క్యాన్సర్‌కేర్ ఆస్పత్రి వైద్యులు రవికిరణ్ బొబ్బా అన్నారు. ఆంధ్రా లయోలా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ రవికిరణ్ బొబ్బా ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తసంబంధిత వ్యాధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఇటీవల కాలంలో రక్త సంబంధిత వ్యాధులు అంటే ఎనీమియా(రక్తహీనత), ప్లేట్‌లెట్స్ అమాంతం తగ్గిపోవడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా మైలోమా, బోన్ మేరో ఫెయిల్యూర్, అప్లాస్టిక్ అనీమియా వంటి సమస్యలు ఎక్కువగా సోకుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యలను గుర్తించడం హెమటాలజీ నిపుణులకే సాధ్యమవుతుందన్నారు. రక్తసంబంధిత వ్యాధుల చికిత్సల్లో జాప్యం జరిగే కొద్దీ అవి క్యాన్సర్‌కు దారితీసే అవకాశం ఉంటుందన్నారు. రక్త సంబంధిత జబ్బులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు అత్యాధునిక వైద్యాన్ని రాష్ట్రంలోనే తొలిసారిగా తమ ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవి క్యాన్సర్ కేర్ వైద్య బృందం 350 మందికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పర్వతనేని ప్రసాదరావు, ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, కార్యదర్శి జి. తులసీమోహన్, సహాయ కార్యదర్శి వై.హరివిశ్వనాథ్ , ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి.ఎం.విక్టర్ ఇమ్మాన్యుయేల్ పాల్గొన్నారు.

# రక్త సంబంధిత వ్యాధులకు మెరుగైన వైద్యం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** రక్త సంబంధిత వ్యాధులను సకాలంలో గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తేనే ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడొచ్చని రవీస్ అమెరికన్ క్యాన్సర్ కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ రవికిరణ్ బొబ్బా అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రక్త సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. డాక్టర్ రవికిరణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రక్త సంబంధిత వ్యాధుల నిర్ధరణ పరీక్షలు చేసే అత్యాధునిక సాంకేతిక కేంద్రాలు విజయవాడలో లేవని, హెమటాలజిస్టుల కొరత ఉందన్నారు. దీనిని అధిగమించేందుకు మొదటిసారిగా నవ్యాంధ్రలో అడ్వాన్స్‌డ్ హెమటాలజీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రస్తుతం రక్త సంబంధిత వ్యాధులు ఎనీమియా, ప్లేట్‌లెట్స్ అమాంతంగా పడిపోవడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా మైలోమా, బోన్‌మారో ఫెయిలర్... సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి వ్యాధులను గుర్తించడానికి హెమటాలజీ నిపుణులకే సాధ్యమవుతుందన్నారు. రక్త సంబంధిత వ్యాధుల చికిత్సలో జాప్యం జరిగితే క్యాన్సర్‌కు దారితీసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా 350 మంది వాకర్లకు ఉచితంగా రక్త పరీక్షలు చేశారు.

## విద్యార్థినులకు ఉపకార వేతనాల అందజేత...

విద్యలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు లయోల వాకర్స్ సంఘం తరపున ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున 21 మందికి ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ చేతుల మీదుగా చెక్కులు అందించారు. కార్యక్రమంలో వాకర్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పర్వతనేని ప్రసాదరావు, ఉపాధ్యక్షులు బోయెళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి తులసీ మోహన్, సహాయ కార్యదర్శి హరి విశ్వనాథ్, కోశాధికారి త్రిపిర్నేని వెంకటేశ్వరరావు, అంకెం రవికిరణ్, నందమూరి శ్రీనివాస్, వాకర్లు పాల్గొన్నారు.


డాక్టర్ రవికిరణ్‌ను సన్మానిస్తున్న లయోల వాకర్లు

* ఈనాడు : 09.09.2019 *

HANS INDIA 09-09-2019



Prizes being distributed to the students at the two-day International Literacy Day celebrations at the Delhi Public School in Vijayawada on Sunday

# Intl Literacy Day fete concludes at DPS

HANS NEWS SERVICE

**Vijayawada:** The two-day International Literacy Day celebrations 2019 (ILD) concluded at the Delhi Public School on a grand scale. The celebrations included an inter-school literary quiz contest, an inter-school dramatic poetry recitation competition and reading out ILD messages.

As many as seven schools participated in the Inter-School Literary Quiz Contest and the first prize was won by NSM Public School, second prize by St John's English Medium High School and the third prize was won by Atkinson High School, One Town. In the Inter-School Dramatic Poetry Recitation contest, first prize was won by Sreeja Rashmitha and M Sreehana of Delhi Public School, second prize by V Geethika, KCP Siddhartha Public School and the third prize by Jagannatha Dheeraj, St John's English Medium High School.

The chief guest was Rev Father GM Victor Emmanuel, Principal, Andhra Loyola College.

The guest of honour Dr Ayesha Parveen Haroon, School Principal G Mala, Head of the English Department Shanthi Ramanujam, directors K Praveen, P Pavan Chand, students and others participated in the programme.

* ప్రజాశక్తి : 10.03.2020 *

ఆంధ్రా లయోలా కళాశాలలో..

# మహిళా దినోత్సవ వేడుకలు



మాజీ మేయర్ తాడి శకుంతలను సన్మానిస్తున్న రెవరెంట్ ఫాదర్ డాక్టర్ ఎం. సగాయరాజ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వేడుకలు కార్యక్రమాన్ని సోమవారం కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రెవరెంట్ ఫాదర్ డాక్టర్ ఎం. సగాయరాజ్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళలు నేడు అన్ని రంగాలలో ముందుంటున్నారని తెలిపారు. మహిళా దినోత్సవ వేడుకలను కళాశాలలో నిర్వహించేందుకు సహకరించిన సిబ్బందిని అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్‌ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ కుటుంబంలో స్త్రీపాత్ర, సమాజంలోని బాధ్యత గురించి వివరించారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న మాజీ నగర మేయర్ తాడి శకుంతల మాట్లాడుతూ ఒక స్త్రీ వివిధ రంగాలలో రాణిస్తున్నా అంచెంచలమైన ఉన్నతమైన శిఖరాలను అధిరోహిస్తున్నా ఇంకా అనేక కష్టనష్టాలకు లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్నిటిని అధిగమించి ఉన్నతంగా ఎదగాలన్నారు. సమాజంలోని అసమానతలను రూపుమాపాలని, అందుకు బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమెన్‌సెల్ కో ఆర్డినేటర్ మంజుల, పలువురు ప్రముఖుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ తాడి శకుంతలను ఘనంగా సత్కరించారు.

# మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శకుంతల, సహాయరాజ్ తదితరులు

గుణదల: భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలని లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆంధ్రలయోల కళాశాలలో సమాజంలో మహిళల ప్రాముఖ్యత అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సహాయరాజ్ మాట్లాడుతూ సమాజంలో మహిళల విశిష్టత గుర్తించాలని పేర్కొన్నారు. అమ్మగా, భార్యగా, కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నెరవేర్చడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. మహిళలు విద్యావంతులుగా ఎదిగిన నాడు సమాజం పురోగమిస్తుందన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నగర నాయకురాలు తాడి శకుంతల మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, అధ్యాపకులు సహాయభాస్కరన్, రవికుమార్, శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు రూపుమాపాలి



తాడి శకుంతలను సన్మానిస్తున్న యాజమాన్యం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా ఇంకా అనేక కష్టాలకు లోనవుతూనే ఉన్నారని వైకాపా నాయకురాలు తాడి శకుంతల అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపాలని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్, ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, ఉమెన్ సెల్ సమన్వయకర్త మంజుల, తబిత, శామ్యూల్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు : 10.03.2020 *

THE HANS INDIA : 10.03.2020



# Salute to women changemakers

Eastern Condiments presented "Eastern Bhoomika, the iconic women in your life" awards to nine accomplished women from Telugu States in Hyderabad on the eve of World Women's Day.

The Awardees include a woman who sold property to provide shelter to elderly; a girl who provides Sanitary napkins free to slum dwellers in Miyapur; a woman who despite of two mentally retardate children, provides funeral service to destitutes; a woman who has come out with Worlds's first India's own doll.

Bhoomika is a social initiative by Eastern Condiments, India's major player in Spice Blends and a makore exporter, strives to bring to light the iconic women in in our lives.

Capt. B Susan Nelson, Indian Army, Capt Arpita Indian Army; Vibhi from Eastern Condiments were chief guests and gave away the awards.

The recipients of the awards include: Gattu Indira, a Social worker who runs Matrudevobhava Anadha Ashramam; Hima Shailaja Theerdhala, a IT professional turned Fashion designer who created India's own fashion doll called 'Kiya', what Barbie doll to the West, 'Kiya' to India; Mattupalli Satya Sunita, who is into Service; Lavanya Gudelli, who founded a NGO, "Be The Changer Makers", which started with 20 strangers as volunteers, it has now 200; S. Sujatha, Athidi Divyangan Ashramam; Krishna Veni, who trained many women by training them with the tailoring skills; Amma Sridevi, sey up home for the elderly; Kasthuri Vijayalakshmi, Founder of Kasturi Vijayalakshmi Bharat Social Service Society and others.

Recognising women with Eastern Bhoomika Awards is the brain child of Nafeesa Meeran, director of Eastern Condiments.

# లయోలాలో మహిళా దినోత్సవ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న కళాశాల బృందం

గుణదల, మార్చి 9(ప్రభ న్యూస్): మౌనమును భరించినప్పుడు మహిళ యొక్క స్వగతం బయటపడుతుందని మలాలా ఉద్ఘాటించినట్లు మహిళల విశిష్టతను విడమరచి చెప్పుటకు, గౌరవించుటకు ఆంధ్ర లయోలా యాజమాన్యం మహిళా దనోత్సవంను సోమవారం సెమినార్‌హాల్ కరొస్పాండెంట్ ఫాదర్ రెవ. ఫాదర్ డాక్టర్ ఎం. సంగమయరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ సమాజంలో మహిళల ఔనత్యాన్ని, సంఘంలో పరపతిని, నిద్రాణమైన స్త్రీ శక్తిని విశిష్టమైన సున్నితత్వాన్ని చాలా చక్కగా వివరించారు. రెవ. ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యేయెల్, ప్రిన్సిపల్ ఆఫ్ ఎసిసి కుటుంబంలో స్త్రీ పాత్ర, సమాజంలోని బాధ్యత, గురించి చక్కగా వివరించారు. తాడి శకుంతల, గౌరవ అతిథి ఒక స్త్రీ వివిధ రంగాలలో రాణిస్తున్నా అచెంచలమైన, ఉన్నతమైన శిఖరాలను అదిరోహిస్తున్న ఇంకా అనేకమైన కష్టనష్టాలకు లోనవుతున్నారన్నారు. అన్నిటిని అధిగమించి ఉన్నతంగా ఎదగాలని, సమాజంలోని అసమానతలను



Bhavani Yadav being congratulated by ALIET management, faculty and others on her achievement

# Bhavani wins JNTU-K athletic competition

**Hans News Service**

**Vijayawada:** Bhavani Yadav, studying in Andhra Loyola Institute of Engineering and Technology (ALIET) won the overall championship in the Women category at the JNTU-K, Central Zone Inter College Athletic competition and secured a place to participate in All India Inter College competition, according to the college principal Dr O Mahesh on Monday. He said that the competition will be held from January 2 to 6.

The competitions were held on December 7 and 8 at Adithya Engineering College, Kakinada.

Bhavani won the first position in 100 meters running, long jump and triple jump and clinched the overall championship at the JNTU-K Central Zone Inter College Athletic competition. She has been undergoing training from Vinayak Prasad.

The college management, principal Mahesh, assistant director Father Chiranjeevi, Father Anand, physical director Y Rajesh and others congratulated Bhavani on her achievement.

HANS INDIA

10-12-2019

# జేఎన్‌టీయూకే అథ్లెటిక్స్‌లో సత్తా



భవానీయాదవ్‌ను అభినందిస్తున్న ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, ఫాదర్ చిరంజీవి, ఆనంద్, మహేష్

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** నగరంలోని ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగో సంవత్సరం మెకానికల్ చదువుతున్న బి.భవానీయాదవ్ జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి మూడు పసిడి పతకాలు కైవసం చేసుకోవడంతో పాటు మహిళా విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఒ.మహేష్ తెలిపారు. ఈ ప్రతిభ ఆధారంగా వచ్చే నెల 2 నుంచి 6వ తేదీ వరకు మంగుళూరులో జరిగే అఖిల భారత అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే జేఎన్‌టీయూకే జట్టుకు ఎంపికైందని వివరించారు. భవానీయాదవ్‌ను, కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు వై.రాజేష్‌ను కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, సహాయ డైరెక్టర్లు చిరంజీవి, ఆనంద్ అభినందించారు.

**సిద్ధార్థ మహిళా వాలీబాల్ క్రీడాకారులకు అభినందనలు**

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాలకు చెందిన పలువురు వాలీబాల్ క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి సీనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలవడానికి దోహదపడ్డారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.పద్మజ తెలిపారు. కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో తమ కళాశాలకు చెందిన ఎంఎన్‌వీ సింధూర, వై.హారిక, సీహెచ్ చూడామణి, జి.శర్వాణి, ఎం.యామినిలు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకోడానికి కృషి చేశారని పేర్కొన్నారు. సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పి.లక్ష్మణరావు, కళాశాల కన్వీనర్ ఎన్.లలిత ప్రసాద్, పలువురు అధ్యాపకులు... క్రీడాకారిణులను, వ్యాయామ విద్యా సంచాలకురాలు వి.రవికాంతను అభినందించారు.

ఈ నాడు

10-12-2019

## ఆల్ ఇండియా పోటీలకు..
## ఆంధ్ర లయోల విద్యార్థిని



విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబర్ 9 (ప్రభ న్యూస్) : డిసెంబర్ 7వ తేదీ నుండి 8వ తేదీ వరకు కాకినాడ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జెఎన్‌టియు అంతర్ కళాశాల పోటీలలో ఆంధ్ర లయోల కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థి భవాని యాదవ్ 100 మీటర్లు, పరుగుపందెం లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, మహిళా విభాగాలలో ప్రధమ స్థానం సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకుంది.

జనవరి 2 నుండి 6వ తేదీ వరకు ఆల్ ఇండియా అంతర్ అంతర కళాశాల పోటీలకు అర్హత సాధించినందని ఫిజికల్ డైరెక్టర్ రాజేష్ ఒక ప్రకనటలో తెలిపారు. ఆమెను కోచ్ వినాయక్ ప్రసాద్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఓ మహేష్,కళాశాల డైరెక్టర్. ఫ్రాన్సిస్ జేవియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు అభినందనలుతెలియజేశారు.

ఆంధ్రప్రభ
10-12-2019

## జేఎన్‌టీయూకే అథ్లెటిక్స్‌లో సత్తా



భవానీయాదవ్‌ను అభినందిస్తున్న ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, ఫాదర్ చిరంజీవి, ఆనంద్, మహేష్

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** నగరంలోని ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగో సంవత్సరం మెకానిల్ చదువుతున్న బి.భవానీయాదవ్ జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ పోటీల్లో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి మూడు పసిడి పతకాలు కైవసం చేసుకోవడంతో పాటు మహిళా విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఒ.మహేష్ తెలిపారు. ఈ ప్రతిభ ఆధారంగా వచ్చే నెల 2 నుంచి 6వ తేదీ వరకు మంగుళూరులో జరిగే అఖిల భారత అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే జేఎన్‌టీయూకే జట్టుకు ఎంపికైందని వివరించారు. భవానీయాదవ్‌ను, కళాశాల వ్యాయామ విద్యా సంచాలకుడు వై.రాజేష్‌ను కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, సహాయ డైరెక్టర్లు చిరంజీవి, ఆనంద్ అభినందించారు.

### సిద్ధార్థ మహిళా వాలీబాల్ క్రీడాకారులకు అభినందనలు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాలకు చెందిన పలువురు వాలీబాల్ క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయి సీనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలవడానికి దోహదపడ్డారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.పద్మజ తెలిపారు. కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో తమ కళాశాలకు చెందిన ఎంఎన్‌వీ సింధూర, వై.హారిక, సీహెచ్ చూడామణి, జి.శర్వాణి, ఎం.యామినిలు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకోడానికి కృషి చేశారని పేర్కొన్నారు. సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పి.లక్ష్మణరావు, కళాశాల కన్వీనర్ ఎన్.లలిత ప్రసాద్, పలువురు అధ్యాపకులు... క్రీడాకారిణులను, వ్యాయామ విద్యా సంచాలకురాలు వి.రవికాంతను అభినందించారు.

ఈనాడు
10-12-2019

# లయోలాలో సాంప్రదాయ దినోత్సవం




**ప్రజాశక్తి - ఎద్యుకేషన్**

నగరంలోని ఆంధ్ర లయోలా కళాశాల ఫుట్బాల్ మైదానంలో కళాశాల వ్యవస్థాపక దినోత్సవం, సాంప్రదాయ దినోత్సవం వేడుకలు సోమవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మా లక్ష్మి గ్రూప్ చైర్మన్, కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు వై.హరీష్ చంద్రప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను కళాశాలలో చదువుకున్న రోజులను నెమరు వేసుకున్నారు. విద్యార్థులు తమ మూలాలను మరిచిపోకూడదన్నారు. తమ సంస్కృతి సంప్రదాయాల్లో ఉన్న విలువలను గౌరవిస్తూ వాటిని అలవరచుకోవడానికి ప్రయత్నించాలన్నారు. సమాజంలోని విలువలను పరిరక్షించడంలోనే నిజమైన విద్య ఉందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రాచీన సాంస్కృతిక కేంద్ర సంచాల కులు ఈమని శివనాగిరెడ్డి ప్రసంగిస్తూ వివిధ ప్రాంతాలకు చెందిన వస్త్రధారణతో ఉన్న విద్యార్థులను చూస్తున్నప్పుడు భారతదేశాన్ని ఒకచోట చూసినట్లుగా కనిపిస్తోందన్నారు. ఇది తన జీవితంలో మరచిపోలేని రోజు అన్నారు. విద్యాసంస్థలు విద్యార్థుల్లో విలువలను పెంచడానికి కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల, వారి ప్రవర్తన పట్ల జాగ్రత్తగా ఉండవలసిన అవసరం వచ్చిందన్నారు. దాదాపు 90 శాలలలో వివిధ ప్రాంతాలకు చెందిన ఆహార పదార్థాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి.



బహుమతి అందుకుంటున్న విద్యార్థి


ఫ్యాన్సీ డ్రెస్‌లలో విద్యార్థులు

కోలాటం, డప్పు వంటి సాంస్కృతిక కళలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెవ.ఫాదర్ సగాయరాజ్, కళాశాల ప్రిన్సిపల్ రెవ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేలు, వైస్ ప్రిన్సిపల్ రెవ.ఫాదర్ మెల్కి యోర్, డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్ డాక్టర్ శివరాం, డాక్టర్ సహాయ భాస్కరన్, పెద్ద ఎత్తున అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




సాంప్రదాయ వస్త్రాలతో విద్యార్థులు

ప్రజాశక్తి
10/12/19

*ఈనాడు: 11-03-2020*

# లయోలా కళాశాల క్రీడాకారులకు ఉపకార వేతనాల పంపిణీ



తైక్వాండో క్రీడాకారుడు విక్టర్ ఆదిత్యకు ఉపకార వేతనం అందజేస్తున్న ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోలా కళాశాలకు చెందిన 10 మంది క్రీడాకారులకు నాదెళ్ల బసవ పూర్ణయ్య ట్రస్టు ఆధ్వర్యంలో క్రీడా ఉపకార వేతనాలను మంగళవారం పంపిణీ చేశారు. కళాశాలకు చెందిన కబడ్డీ, ఖో-ఖో, సాఫ్ట్‌బాల్, అథ్లెటిక్స్, తైక్వాండో, బాస్కెట్‌బాల్, చెస్, రైఫిల్ షూటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన బి.భరత్, పి.విక్టర్ ఆదిత్య, కె.స్పందన, ఎస్.సంజన, షేక్ ముజీబ్, వి.సాగర్‌బాబు, సీహెచ్ సిద్ధి వాసు, జి.దివ్య, ఎన్.రవి తేజ, తరుణ్‌లకు ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ చేతుల మీదుగా వేతనాలు అందుకున్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఎస్.బ్రహ్మాజీ, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, స్పోర్ట్సు డైరెక్టర్ జాస్తి నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

* EENADU: 12.08.2019 *

# పక్షవాతంపై లయోలాలో అవగాహన





ఉచిత వైద్యపరీక్షలు చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది, వైద్యులను సన్మానిస్తున్న లయోలా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

**భారతీనగర్, అగస్టు 11:** వయసు పైబడిన వారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని న్యూరాలజిస్టు డాక్టర్ చలసాని ప్రమోద్ సూచించారు. ఆంధ్ర లయోల గ్రౌండ్‌లో లత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులతో ఆంధ్ర లయోల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పక్షవాతంపై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. డాక్టర్ చలసాని ప్రమోద్ మాట్లాడుతూ దురలవాట్లు లేని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగిస్తే కొంతవరకు పక్షవాతాన్ని నివారించుకోవచ్చన్నారు. పక్షవాతం వచ్చే అవకాశాలను ముందుగానే రక్తనాళాల పరీక్షలు చేయించడం ద్వారా గుర్తించవచ్చన్నారు. లయోల వాకర్స్ సభ్యులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ పెద్దలు లత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర లయోల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాతినేని వెంకటేశ్వరరావు, సెక్రటరీ జి.తులసీ మోహన్, టి.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

THE HINDU

* 12-12-2019 *

# Job mela for physically challenged on December 15

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

Andhra Loyola College (ALC) will host a job mela for the physically challenged on the college campus on Sunday (December 15). The event is being organised by Youth4Jobs, an NGO working for youth with disabilities, in collaboration with ALC and AP State Skill Development Corporation (APSSDC), from 9.30 a.m. to 2 p.m. "Persons with orthopaedic, visual and hearing disabilities can make use of the opportunity. Representatives of 15 organisations will participate in the event offering an average package of ₹1.4 lakh per annum," said G. Sahaya Baskaran, Coordinator, Higher Education for Persons with Special Needs (HEPSN), ALC. Registration can be done on the spot and there is no registration fee.

The job recruiters are looking for candidates who are10th class pass, ITI, diploma, degree and post-graduation. Along with their resume, students should also bring their Aadhaar card, ration card, medical certificate showing their disability, educational certificates and passport size photos. For details, Sk. Ameer Shoal (Phone: 7989544939) and Zakir Hussain (8121729123) can be contacted.

* ఆంధ్రజ్యోతి : 12.12.2019 *

# చెట్లు భూమికి ఊపిరితిత్తులు

ANDHRA

- లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి గవర్నర్ శ్రీకారం





కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గవర్నర్ విశ్వభూషణ్, పక్కన మొక్కలు నాటుతున్న విద్యార్థులు

**విజయవాడ, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి):** చెట్లు భూమికి ఊపిరితిత్తుల వంటివని, మనం విడిచిన కార్బన్‌డయాక్సైడ్‌ను అవి పీల్చుకుని ఎంతో విలువైన ఆక్సిజన్‌ను మనకు అందిస్తున్న మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ బుధవారం లయోలా కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఒకేరోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖకు కొత్తగా ఎన్నికైన పాలక మండలి సభ్యులను అభినందిస్తున్నానన్నారు. మొక్కల పెంపకం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. వరదల వల్ల వచ్చు ఉపద్రవాలు నివారించటం, గాలిలోని నాణ్యతను పెంచడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతో పాటు మనకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయన్నారు. మనచుట్టూ పచ్చని చెట్లు ఉంటే మన మనసుకు ఎంతో ఉల్లాసంగా ఉంటుందని మానసిక వత్తిడి తగ్గుతుందన్నారు. పర్యావరణ కాలుష్యానికి ప్లాస్టిక్‌ను అధికంగా వినియోగించటం మరో కారణమన్నారు. గ్లోబల్ వార్మింగ్ గాలి నీటి శబ్ద కాలుష్యం ప్రతిచోట ఎక్కువైందన్నారు.

వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆయన లయోలా కళాశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి వెయ్యి మొక్కలు నాటించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇంతియాజ్, రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ సమరం, వైస్ చైర్మన్ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్రభూమి: 12.12.2019 *






మాట్లాడుతున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, మొక్కలు నాటుతున్న దృశ్యం

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపు ★ లక్ష మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం**

ఘటమట, డిసెంబర్ 11: చెట్లు భూమికి ఊపిరితిత్తి లాంటివని, మనం విడిచిన కార్బన్ డైఆక్సైడ్‌ను అవి పీల్చుకుని ఎంతో విలువైన ఆక్సిజన్‌ను మనకు అందించే మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆంధ్ర లయోలా కళాశాలలో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన రెడ్‌క్రాస్ సొసైటీ నూతన పాలకమండలి సభ్యులు ఒకేరోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టటాన్ని అభినందిస్తున్నానన్నారు. మొక్కలు పెంచటం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మనం విడిచిన కార్బన్ డైఆక్సైడ్‌ను పీల్చుకుని ఎంతో విలువైన ఆక్సిజన్‌ను మనకందిస్తున్న చెట్లు భూమికి మేలు చేస్తాయన్నారు. వరదలు, ఉపద్రవాలను నివారించటం, గాలిలో నాణ్యతను పెంచడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించటంతో పాటు మనకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు. తద్వారా మనం ఆరోగ్యంగా ఉండి ఉత్సాహంగా పని చేసుకోగలుగుతామని అన్నారు. పర్యావరణ కాలుష్యానికి ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం మరో కారణమన్నారు. గ్లోబల్ వార్మింగ్, గాలి, నీరు, శబ్ద కాలుష్యం ప్రతిచోట ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఏడాది మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించవద్దనే ఉద్యమానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పిలుపునిచ్చారని, మనమందరం పాటిద్దామని కోరారు. పర్యావరణాన్ని ప్రభావితం చేసే అంశాలపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించేలా పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. ప్రజాసేవలో ముందుండవలసిన బాధ్యత కొత్తగా ఎంపికైన కార్యవర్గ సభ్యులపై ఉందని గవర్నర్ హరిచందన్ సూచించారు.

కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఏఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ **(మిగతా 6లో)**

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

సొసైటీ ముఖ్యంగా రక్తం సేకరించి అవసరమైన వారికి అందిస్తోందని, ఇది ఎంతోమందికి ఉపయోగపడుతోందని చెప్పారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రకృతి వైపరీత్యాల సమయంలో సేవలదించడం, మెడికల్ కేర్ వంటి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. నూతన కార్యవర్గం తొలిసారి ప్రత్యేక చొరవ తీసుకుని లక్ష మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏ శ్రీధర్‌రెడ్డి, జిల్లా చైర్మన్ డాక్టర్ సమరం, వైస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ ఇళ్ల రవి, కోశాధికారి జీవైఎస్ బాబు, సీనియర్ పాత్రికేయులు తుర్లపాటి కుటుంబరావు, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు, లయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేలు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కళాశాలలో గవర్నర్ లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

× THE HANS INDIA: 12-12-2019 ×



MoU being exchanged between ALC principal Father Victor Emmanuel and Shaikh Ameer Shoal in Vijayawada on Wednesday

# Job mela for persons with disabilities on Dec 15

HANS NEWS SERVICE

**Vijayawada:** Youth4Jobs, an NGO working for youth with disabilities in collaboration with Andhra Loyola College and Andhra Pradesh State Skill Development Corporation (APSSDC) would organise a Job Mela for the persons with disabilities at Andhra Loyola College here on December 15 (Sunday) from 9.30 am to 2 pm, said the college principal Fr Victor Emmanuel here on Wednesday. A MoU was signed in this regard on the occasion.

He said that persons with orthopaedic disabilities, visual disabilities and hearing disabilities can make use of this rare opportunity.

There are about 15 organisations that will look forward to recruit persons with disabilities with an average package of Rs 1.4 lakh per annum.

The sectors from which companies are participating are Hospitality, Retail, Banking and Finance, BPO, IT/ITES, Travel & Tourism, E-Commerce and Manufacturing.

The candidates who competed Class X, ITI, Diploma, Degree and PG can participate in the job mela. Interested candidates are advised to bring their Resume, Aadhar Card, Ration Card, Medical Certificate showing their disability, Educational Certificates and passport size photos.

For more details one can call 7989544939 (Sk Ameer Shoal) and 8121729123 (Jakir Hussain).

* ఈనాడు : 12.12.2019 *

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

✦ లక్ష మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించిన గవర్నర్ ✦ లయోలాలో 1000 మొక్కలు నాటిన విద్యార్థులు

**ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం(విజయవాడ), న్యూస్‌టుడే :** మానవాళికి ప్రాణ వాయువును అందించే చెట్లు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాల ఆవరణలో 1000 మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మొక్కల పెంపకంతో ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. వరదలతో వచ్చే ఉపద్రవాల నివారణకు చెట్లు దోహదం చేస్తాయన్నారు. పర్యావరణాన్ని ప్రభావితం చేసే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి కళాశాల ఆవరణలో 1000 మొక్కలు నాటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన రెడ్‌క్రాస్ సొసైటీని అభినందించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతిష్ఠతను పెంపొందించడంలో పాలక మండలి సభ్యులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఏఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ముఖ్యంగా రక్తం సేకరించి అవసరమైన వారికి అందించడానికి ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ ఎ.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...భవిష్యత్‌లో పది లక్షల మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డాక్టర్ సమరం, వైస్ ఛైర్మన్ జగన్మోహన రావు, కార్యదర్శి ఇళ్లా రవి, తుర్లపాటి కుటుంబ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాసరావు, లయోలా కళాశాల ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు



మొక్క నాటి నీరు పోస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

# 15న దివ్యాంగులకు ఉద్యోగ మేళా

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే :** ఆంధ్రా లయోలా కళాశాల, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ నెల 15న దివ్యాంగులకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు హెప్సాన్ సమన్వయకర్త సహాయ బాస్కరన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థోపెడిక్, దృశ్య, వినికిడి ఉన్న దివ్యాంగులు మాత్రమే అర్హులన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ అర్హతలు కల్గిన అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరమ్ ధ్రువపత్రం, విద్యార్హతలు, పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకురావాలని వివరించారు. అభ్యర్థులకు ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని, ఇతర వివరాలకు 79895-44939 సంప్రదించొచ్చని ఆయన సూచించారు.

* ఈనాడు : 12.12.2019 *

ప్రజాశక్తి : 12.12.2019

# చెట్లే భూమికి ఊపిరితిత్తులు

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ • లక్ష మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం



మొక్క నాటుతున్న గవర్నర్ బిశ్వభూషణ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

చెట్లు భూమికి ఊపిరితిత్తుల వంటివని, మనం విడిచిన కార్బన్‌డైఆక్సైడ్‌ను అవి పీల్చుకుని ఎంతో విలువైన ఆక్సిజన్‌ను మనకు అందిస్తున్న మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ బుదవారం లయోలా కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఒకేరోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖకు కొత్తగా ఎన్నికైన పాలకమండలి సభ్యులను అభినందిస్తున్నానన్నారు. మొక్కల పెంపకం వలన మనకు ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. మనం విడిచిన కార్బన్‌డై ఆక్సైడ్‌ను పీల్చుకొని ఎంతో విలువైన ఆక్సిజన్‌ను మనకిస్తున్న చెట్లు భూమికి ఊపిరితిత్తుల వంటివన్నారు. వరదల వల్ల వచ్చే ఉపద్రవాలు నివారించడం, గాలిలోని నాణ్యతను పెంచడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు మనకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యానికి ప్లాస్టిక్‌ను అధికంగా వినియోగించడం మరో కారణమన్నారు. గ్లోబల్ వార్మింగ్ గాలి నీటి శబ్ద కాలుష్యం ప్రతిచోట ఎక్కువైందన్నారు. వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణాన్ని ప్రభావితం చేసే అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు విస్తృతమైన అవగాహన కలిగించే విధంగా పాఠశాలలు కళాశాలలలో కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందన్నారు. అనంతరం ఆయన లయోలా కళాశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి వెయ్యి మొక్కలు నాటించారు. కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఎ.ఎం.డి. ఇంతియాజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ముఖ్యంగా రక్తం సేకరించి అవసరమైన వారికందిస్తున్నదని ఇది ఎంతోమందికి ఉపయోగపడుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సేవలందించడం, మెడికల్ కేర్ వంటి కార్యక్రమాలు చేపడుతుందని, అయితే మొట్టమొదటిసారి ప్రత్యేకమైన చొరవతీసుకొని లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతూ పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడటం అభినందనీయమన్నారు. రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డా. ఎ. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ గారి ప్రేరణ దూరదృష్టితో ఈ లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని రాబోయే కాలంలో పది లక్షల మొక్కలు నాటేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మునిసిపల్ కమీషనర్ ప్రసన్న వెంకటేష్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా.సమరం, వైస్‌ఛైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ ఇల్ల రవి, ట్రెజరర్ జి.వై.ఎన్.బాబు, తుర్లపాటి కుటుంబరావు, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావు, లయోలా కళాశాల కరస్పాండెంట్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న విద్యార్థినులు

▲ ప్రసంగిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్




## రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో కోటి మొక్కలు

- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్
- రెడ్‌క్రాస్ నేతృత్వంలో లయోలాలో ప్రారంభించిన రాజ్యాంగాధినేత
- గవర్నర్ స్వయం పర్యవేక్షణలోని అన్ని సంస్థలకు భాగస్వామ్యం

గుణదల, డిసెంబర్ 11(ప్రభ న్యూస్) : ఓ ఉన్నతమైన ఆశయం.. సమాజ హితమే ఆకాంక్ష.. పర్యావరణ పరిరక్షణే ధ్యేయం.. పచ్చదనం కాపాడే పెద్ద ప్రయత్నం.. అందుకు కార్యాచరణ సిద్ధం అయ్యింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశమంతటా లక్షలాది మొక్కలు నాటే మహోద్యమానికి నాంది ఏర్పడింది. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ సొసైటీ నేతృత్వం వహించనుంది. తొలి కార్యక్రమం ఘన విజయం సాధించింది. ఇందుకు బీజం వేసింది. మరోవరో కాదు, స్వయంగా ఆంధ్రప్రదేశ్ రాజ్యాంగాధినేత, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, వృక్షో రక్షతి రక్షితః అన్న ఆర్యోక్తి మన కందరికీ తెలిసిందే. అయితే ఆదిశగా జరుగుతున్న ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వటం లేదు. ఈ క్రమంలో గవర్నర్ తనదైన స్పందన కనబరిచారు. స్వయంగా

- మిగతా 2లో..

ఆంధ్రప్రభ
× 12.12.19 ×






## రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో కోటి మొక్కలు

(మొదటి పేజీ తరువాయి)

రంగంలోకి దిగారు. గవర్నర్ హోదాలో తానే అధ్యక్షునిగా ఉన్న రెడ్ క్రాస్ సొసైటీని ఇందుకు సిద్ధం చేశారు. తొలి ప్రయత్నం అబ్బురపరిచింది. ఆహా అనిపించింది. కార్యక్రమ భాగస్వాములతో పాటు ప్రత్యక్ష ప్రసారం ద్వారా మీడియాలో వీక్షిస్తున్న వారిలోనూ స్ఫూర్తిని నింపింది. వేలాది మంది విద్యార్థులు.. లక్షలాది మొక్కలు.. విజయవాడ లయోలా కళాశాల ప్రాంగణం హరిత హారమే అయ్యింది. ఒకే సారి లక్ష మొక్కలు, ఏదెకారాలకు పైగా విస్తీర్ణంలో కళకళలాడాయి. కనువిందు చేశాయి. బుధవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ స్వయంగా తొలి మొక్కను నాటారు. అప్పటికే సిద్ధం చేసిన గుంతలలో వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు మొక్కలతో రంగంలోకి దిగారు. తాము నాటిన మొక్క వంక మురిపెంగా చూసుకున్నారు. ఎవరికి వారు, ప్రతి ఒక్కరూ ఆ మొక్క తమదన్న భావన కనబరిచారు. రాష్ట్ర ప్రథమ పౌరునితో కలిసి తాము సైతం పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములం అయ్యామన్న ఆనందం వారిలో కనబడింది. ఇది వారిలో ఉత్తేజాన్ని నింపింది. మరో వైపు రాజ్యాంగాధినేత మాటలు వారిని ఆలోచింపచేశాయి. కార్యోన్ముఖులను చేశాయి. ఇప్పుడే కాదు, మరెప్పుడైనా, ఇంకెక్కడైనా.. తమ బాధ్యతను మరువరాదన్న ఆలోచన వారిలో స్థిరంగా నాటుకుపోయింది. ప్రధాని మోది పిలుపు మేరకు ఇది ఒక మహోద్యమంగా సాగాలన్నది గవర్నర్ బిశ్వభూషణ్ ఆలోచన, సేవే ప్రధాన భూమికగా ఏర్పడిన రెడ్ క్రాస్ యంత్రాంగాన్ని వేదికగా ఎంచుకున్నారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలోని విజయవాడలో ప్రారంభమైన ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేలా స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని గవర్నర్ వారి కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు ముఖేష్ కుమార్ మీనాను గవర్నర్ ఆదేశించారు. కేవలం రెడ్ క్రాస్ మాత్రమే కాకుండా గవర్నర్ స్వయం పర్యవేక్షణలో ఉండే విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర సైనిక సంక్షేమ సంఘం, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, రాష్ట్ర క్షయ నివారణ సంఘం ఆంధ్రప్రదేశ్ సెయింట్ జాన్స్ విద్యాలయాలు, రాష్ట్ర సైనిక సంక్షేమ సంఘం, భారత్ స్కౌట్స్ అండ్ గౌడ్స్, రాష్ట్ర క్షయ నివారణ సంఘం, ఆంధ్రప్రదేశ్ సెయింట్ జాన్స్ అంబులెన్స్ సర్వీస్, రామకృష్ణ నివారణ సంఘాల సేవలు సైతం వినియోగించుకోవాలని గవర్నర్ భావిస్తున్నారు. కార్యక్రమం నేపధ్యంలో గవర్నర్ మాట్లాడుతూ కాలుష్య కోరల నుండి ఈ దేశాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కాలుష్యం కారణంగా దేశ రాజధానిలో వారం రోజులకు పైగా విద్యాసంస్థలు మూసి వేశారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చని, దీనికి విరుగుడు మొక్కల పెంపకం మాత్రమేనని బిశ్వభూషణ్ స్పష్టం చేశారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో కోటి మొక్కలను నాటటమే ధ్యేయంగా ముందడుగు వేయనున్నామన్నారు. కార్యక్రమలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ సమరం, కార్యదర్శి డాక్టర్ ఇండ్ల రవి, నగర ప్రముఖులు పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు. అయితే నేటి యువత ఆకాంక్షలను సైతం గవర్నర్ కాదనలేదు. వారి కోరిక మేరకు విద్యార్థులతో కలిసి సెల్ఫీలు దిగారు. అందరికీ అవకాశం ప్రోత్సాహం అందించారు. ఈ పరిణామం వారికి జీవితకాలపు అనుభవాన్ని మిగిల్చిందనటంలో సందేహం లేదు.




* ఆంధ్రప్రభ : 12.12.2019 *

## 15న లయోలాలో దివ్యాంగులకు జాబ్ మేళా

గుణదల, డిసెంబర్11 (ప్రభ న్యూస్): ఆంధ్రలయోలా కాలేజ్, ఎపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌డిసి) సహకారంతో వికలాంగ యువత కోసం పనిచేస్తున్న యూత్ 4 జాబ్స్ అనే వికలాంగుల కోసం జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు హెచ్ఈపిఎస్ఎన్ డాక్టర్. జి. సహాయా భాస్కరన్ తెలిపారు. విజయవాడలోని ఆంధ్రలయోలా కళాశాలలో 2019 డిసెంబర్ 15 ఆదివారం ఉదయం 9.30 నుండి 2 పిఎం ఆర్థోపెడిక్ వైకల్యాలు, దృశ్య వైకల్యాలు, వినికిడి వైకల్యాలున్న వ్యక్తులు అరుదైన అవకాశాలన్ని వినియోగించుకోవాలన్నారు. సంవత్సరానికి సగటున 1.4 లక్షల ప్యాకేజీతో వికలాంగులను నియమించుకోవాలని ఎదురుచూస్తున్న 15 సంస్థలు ఉన్నాయి. కంపెనీలు పాల్గొనే రంగాలు హాస్పిటాలిటీ, రిటైల్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, బిపి ఓ, ఐటి/ ఐటిఎస్, ట్రావెల్ అండ్ టూరిజం, ఇకామర్స్, తయారీ రిజిస్ట్రేషన్ అక్కడికక్కడే చేయవచ్చు, రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించనక్కర్లేదు. అర్హతలు 10వ తరగతి, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, పిజి ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది వాటిని తమతో తీసుకురావాలని సూచించారు. పునయుఎంతః ప్రారంభం ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, వారి వైకల్యాన్ని చూపించే మెడికల్ సర్టిఫికేట్, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లు, పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెం. 7989544939 ఎస్‌కె వీడియో కాల్స్ ద్వారా సంకేత భాషలో కమ్యూనికేట్ చేయగల అమీర్, 8121729123 జాకీర్ హుస్సేన్ చేయవలెను.

ఈనాడు : 13.02.2020

2. National Seminar, $14^{th}$&$15^{th}$February,2020



అసమానతలు చెరిగిపోతేనే జాతి నిర్మాణం పటిష్టం

* ఈనాడు 13.03.2020 *

## విశ్రాంత అధ్యాపకుడు ఫాదర్ జాకబ్ అరకల్ కన్నుమూత



ఫాదర్ జాకబ్ అరకల్

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోలా కళాశాల పూర్వ వైస్ ప్రిన్సిపల్, విశ్రాంత రసాయన శాస్త్ర అధ్యాపకులు ఫాదర్ జాకబ్ అరకల్ గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 96 సంవత్సరాలు. గత కొంత కాలంగా హైదరాబాద్ లయోలా అకాడమీలో విశ్రాంతి జీవితాన్ని గడుపుతున్నారు. 1945లో జేసుసభలో ప్రవేశించిన తర్వాత మధురై ప్రావిన్స్‌లో 1964 వరకు వివిధ కళాశాలల్లో సేవలను అందించారు. తర్వాత విజయవాడ లయోలా కళాశాలలో అధ్యాపకుడిగా చేరారు. వార్డెన్ బాధ్యతలు నిర్వర్తించిన తర్వాత వైస్ ప్రిన్సిపల్ అయ్యారు. ఆయన మృతి పట్ల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, అధ్యాపకులు సంతాపం తెలిపారు.

# దేశంలోనే మద్రాస్ ఐఐటీ టాప్

- బెంగళూరు ఐఐఎస్‌కు రెండో ర్యాంకు
- ఢిల్లీ ఐఐటీకి మూడో ర్యాంకు
- వర్సిటీల్లో ఉస్మానియాకు 53వ ర్యాంకు
- ఇంజనీరింగ్‌లో హైదరాబాద్ ఐఐటీకి 8వ ర్యాంకు
- వరంగల్ ఎన్ఐటీకి 19వ ర్యాంకు
- జేఎన్‌టీయూ(హెచ్)కు 57వ ర్యాంకు
- ఓయూ ఇంజనీరింగ్‌కు 88వ ర్యాంకు




**న్యూఢిల్లీ/ హైదరాబాద్, ఆంధ్రప్రభ :** దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో మద్రాస్‌లోని ఇండి యన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ (ఐఐటీ) అత్యుత్తమ విద్యా సంస్థగా ఖ్యాతి దక్కించు కుంది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ తాజాగా ప్రకటించిన ర్యాం కుల్లో మద్రాస్ ఐఐటీ దేశం లోనే అగ్రస్థానంలో నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంతో పాటు మిగతా విభాగాల్లోనూ మద్రాస్ ఐఐటీ తొలి స్థానంలో నిలబడింది.

సంగారెడ్డి జిల్లా కందిలోని హైదరాబాద్ ఐఐటీ 17వ స్థానాన్ని దక్కించుకోగా, హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం (సెంట్రల్ వర్సిటీ) 15వ ర్యాంకు సాధించింది. వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)కి 46వ ర్యాంకు రాగా, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఢిల్లీ ఐఐటీ రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో మద్రాస్ ఐఐటీ తొలి స్థానంలో ఉండగా ఢిల్లీ ఐఐటీ, ముంబై ఐఐటీ తర్వాత స్థానాల్లో నిలిచాయి.

విశ్వవిద్యాలయాల విభాగాల్లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) రెండవ స్థానం దక్కించుకోగా, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం మూడో స్థానంతో సరిపెట్టుకుంది. తెలంగాణాలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం 53వ ర్యాంకును సాధించింది. ఇంజనీరింగ్ విభాగంలో హైదరాబాద్ ఐఐటీ జాతీయ స్థాయిలో 8వ స్థానాన్ని కైవసం చేసుకోగా, వరంగల్ ఐఐటీ 19వ ర్యాంకు, హైదరాబాద్ జేఎన్‌టీయూ 57వ ర్యాంకు, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల 88వ ర్యాంకును సాధించింది. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం 36వ ర్యాంకు సాధించింది. డీమ్డ్ విశ్వవిద్యాలయంగా కొనసాగుతున్న కేఎల్ వర్సిటీకి 70వ ర్యాంకు వచ్చింది. మెడికల్ విభాగంలో ఢిల్లీ ఎయిమ్స్ నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుంది. గత మూడు సంవత్సరాలుగా ఎయిమ్స్ తొలి స్థానంలో కొనసాగుతోంది. మొత్తం పది విభాగాలకు సంబంధించిన ర్యాంకులను కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి రమేష్ పోఖ్రియల్ నిశాంక్ వెల్లడించారు. యూనివర్సిటీ, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, కాలేజీ, మెడికల్, లా, ఆర్కిటెక్చర్, డెంటల్ ఇలా అన్ని విభాగాల్లో విడివిడిగా ర్యాంకులను కేంద్రం ప్రకటించింది. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ఉన్నత విద్యాసంస్థలకు వంద ర్యాంకులు ప్రకటించింది. దేశంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఈ ర్యాంకులను విడుదల చేసింది. ఏప్రిల్ నెలలోనే ఈ ర్యాంకులను ప్రకటించాల్సి ఉండగా కరోనా వైరస్ కారణంగా ఈ ప్రకటన ఆలస్యమైంది.

* ఈనాడు : 13-08-2019 *

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



మేఘనకు జ్ఞాపిక, ధ్రువపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** విజయనగరం ఆర్.కె.డిగ్రీ కళాశాలలో సోమవారం 'భౌతిక శాస్త్రంలో ప్రయోగ నైపుణ్య పరీక్ష' అంశంపై జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విజయవాడ ఆంధ్రా లయోల కళాశాల విద్యార్థి టి.మేఘన ప్రథమస్థానంలో నిలిచింది. సెప్టెంబరు 14న ఐఐటీ కాన్పూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరఫున ఆమె ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా మేఘనను ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.సహాయ భాస్కరన్, అధ్యాపకులు అభినందించారు.

## లయోల విద్యార్థినికి రాష్ట్రస్థాయి అవార్డు



అవార్డును స్వీకరిస్తున్న మేఘన..

**గుణదల(విజయవాడ తూర్పు):** భౌతిక శాస్త్ర ప్రయోగ నిపుణత పరీక్షలో లయోల కళాశాలకు చెందిన మేఘన రాష్ట్రస్థాయిలో మొదటి అవార్డు సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరంలో సోమవారం జరిగిన ఈ టెస్ట్‌లో మేఘన రూపొందించిన అంశానికి మొదటి బహుమతి లభించినట్లు తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆధ్వర్యంలో ప్రతియేటా ఈ పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని మేఘన ఈ నెల 14న కాన్పూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొనుందని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మేఘనకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

* సాక్షి : 13-08-2019 *

* ఆంధ్రజ్యోతి: 14.02.2020 *

## గిన్నిస్ రికార్డు లక్ష్యంగా

# రెడ్‌క్రాస్ మెగా ఈవెంట్

### రేపు లయోలాలో 30వేల మంది రక్తదాతల నమోదు




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి తదితరులు

**విజయవాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) :** రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో గిన్నిస్ రికార్డును సాధించే లక్ష్యంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖ ఈనెల 15న విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల ఆడిటోరియంలో మెగా ఈవెంట్‌ను తలపెట్టింది. ఆరోజు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 30 వేల మందికిపైగా విద్యార్థులను స్వచ్ఛంద రక్తదాతలుగా నమోదు చేసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎ.శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రక్తం కొరత కారణంగా ఒక్క రోగి కూడా ప్రాణం కోల్పోకూడదనే గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అభీష్టం మేరకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు తెలిపారు. ప్రపంచంలోనే తొలిసారి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు స్వచ్ఛంద రక్తదాతలుగా నమోదు కానున్న ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు హాజరవుతారన్నారు. గవర్నర్, రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్ బిశ్వభూషన్ హరిచందన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సంస్థ ప్రతినిధులు డాక్టరు ఇళ్ల రవి, డాక్టర్ జి.సమరం, జి.వై.ఎస్. బాబు పాల్గొన్నారు.

# 15న లయోల కళాశాలలో రక్తదాతల సంతకాల సేకరణ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఈనెల 15వ తేదీ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆంధ్ర లయోల కళాశాల ప్రాంగణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంధ రక్తదాతల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డా.శ్రీదర్‌రెడ్డి తెలిపారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. బందరు రోడ్డులోని రెడ్‌ఫాక్స్ హోటల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 కళాశాలల నుంచి 30వేల మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. రక్తదానం చేయదలచిన వారు కార్యక్రమంలో పాల్గొని ఫారంపై సంతకం చేయాలని కోరారు. ప్రపంచంలో స్వచ్ఛంధంగా రక్తదాతలుగా నమోదు చేసుకునే కార్యక్రమం ఎక్కడా జరగలేదని, గిన్నీస్ వరల్డ్ రికార్డు నెలకొల్పేందుకు తాము ఈ ప్రయత్నం చేస్తున్నామన్నాని అన్నారు. ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధి హాజరవుతారన్నారు. రాష్ట్రంలో రక్తం కొరత కారణంగా ఏ రోగి ప్రాణం కోల్పోకూడదనే గవర్నర్ సూచన మేరకు కళాశాల విద్యార్థులు, యువతకు రక్తదానం ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు రెడ్‌క్రాస్ కృషి చేస్తోందన్నారు. రెడ్‌క్రాస్ సంస్థకు ప్రతి కళాశాలలో యూత్ రెడ్‌క్రాస్ వలంటీర్లు పనిచేస్తారన్నారు. సంతకాల సేకరణలో వెయ్యి మంది వలంటీర్లు పాల్గొంటారన్నారు. విద్యార్థులను తరలించేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డా.జి సమరం, జీవైఎస్ బాబు, పిళ్లా రవి పాల్గొన్నారు.

* సాక్షి: 14-02-2020 *

ఈనాడు
epaper.eenadu.net

* ఈనాడు 14-08-2019 X

# జీవ నైపుణ్యాలే కీలకం



మాట్లాడుతున్న గోపాలరెడ్డి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉంటేనే అన్ని రంగాల్లో రాణించ గలరని లయోలా కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ వి. గోపాల రెడ్డి అన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులకు 'జీవ నైపుణ్యాలు' అంశంపై మంగళవారం కార్య శాల నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 'జీవితమనేది నైపు ణ్యాల పుట్ట, సమస్త కళా శాస్త్ర సాంకేతికాల గని.. ఏది కావాల నుకుంటే అప్పటికప్పుడు అందించే అవయవ నిర్మాణమని' పేర్కొన్నారు. శరీరం హార్డ్‌వేర్ అయితే మనసు, ఇంద్రియాలు, బుద్ధి, ఆలోచనలు... సున్నిత మైన సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలని విశ్లే షించారు. డిగ్రీ పట్టా పట్టుకొని వెళ్లే ప్రతీ విద్యార్థి జీవనైపుణ్యా లను గుర్తించాలని సూచించారు. ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బాలాజీ భాను పర్యవేక్షించారు.

భాస్కర్
డిజిటల్ క్రియేషన్స్
రాఖీలపై మీరు కోరుకునే కలర్ ఫోటో ప్రింట్ చేసి ఇవ్వబడును
మ్యూజియం రోడ్: 6614419
పటమట : 2489544
లబ్బీపేట : 2956444

2019-202

Date : 14/08/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, VIJAYAWADA EAST ) PageNo : 02

* HANS INDIA: 14.08.2019 *

# Loyola girl to represent state in Anveshika

HANS NEWS SERVICE

**Vijayawada:** T Meghana from Andhra Loyola College stood first in the state-level competitions on 'Experimental Skills Test in Physics' held at R K Degree College, Vizianagaram on Monday. She will represent Andhra Pradesh in the national-level competitions to be held at IIT Kanpur on September 14, according to Dr G Sahaya Baskaran, Head of the Department of Physics here on Tuesday.

He said that the competition on experimental skill test named 'Anveshika' is being organised by Indian Association of Physics Teachers (IAPT), under the leadership of Prof HC Varma of IIT Kanpur. G Ganesh from Narayana Educational Institutions was also selected for nationals from the schools category.

He said that the students from various regions of AP were to perform three innovative experiments in two and half hours of time and the assessment by the professors of IAPT was based on the experimental skills exhibited, observation, analysis of the results and proper interpretation. Mentioning of exact units, taking the readings without error, handling of instruments etc are the parameters for assessment.

Rev Fr Victor Emmanuel, college principal, and faculty members conveyed their greetings to Meghana on her achievement.



T Meghana from Andhra Loyola College performing at the state-level competitions on Experimental Skills Test in Physics- Anveshika



Students at a two day-workshop on 'Role of transducers programmable devices in IoT applications' in Vijayawada on Friday

* 14-08-2019 *

# Two-day workshop on IoT applications ends

**PNS ■ VIJAYAWADA**

A two day-workshop on 'Role of transducers programmable devices in IoT applications' was organised by the Department of Electronics in association with ECE department of Andhra Loyola Institute of Engineering and Technology (ALIET) in Vijayawada on November 14 and 15.

A total number of 39 III B Sc Electronics students attended the programme and they gained insights into interfacing and application of Arduino and Rasberry Pi.

The programme was started by Rev. Father. Dr. A. Francis Xavier, S.J., Director, ALIET who spoke about the importance of IoT.

M Ramakrishna, Head, Dept. of ECE, ALIETand other faculty members of ECE Dept. guided the students during the workshop. B. Balaji Bhanu, Head, Department of Electronics, Andhra Loyola College, and other faculty members of the Electronics department oversaw the programme. Rev. Fr. G.M. Victor Emmanuel S.J., congratulated the faculty for making the programme available to students.

2019-2020

* EENADU : 14.08.2019 *

# విక్రమ్ సారాభాయ్ సేవలు స్ఫూర్తిదాయకం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విక్రమ్ సారాభాయ్ భారత అంతరిక్ష పితామహుడని, దేశానికి ఆయన చేసిన సేవలు విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. విక్రమ్ సారాభాయ్ శతజయంతిని పురస్కరించుకొని కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సారాభాయ్ స్ఫూర్తితో విద్యార్థులంతా గణితం, రసాయన, భౌతిక శాస్త్రాల్లో పరిశోధనలు జరిపి శాస్త్రవేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. డీన్ ఆఫ్ సైన్సెస్ డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ విక్రమ సారాభాయ్ దేశంలో పలు ప్రతిష్ఠాత్మక సంస్థలను నెలకొల్పారని తెలిపారు. ఆయన కృషికి చిహ్నంగా ఇస్రో ఇటీవల పంపిన చంద్రయాన్-2లోని రోవర్‌కు విక్రం అని పేరు పెట్టిందన్నారు. భౌతిక శాస్త్ర విభాగాధి పతి డాక్టర్ సహాయ భాస్కరన్ పర్యవేక్షించారు.



విక్రమ్ సారాభాయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫాదర్ ఇమ్మాన్యుయేల్ తదితరులు

# జీవ నైపుణ్యాలే కీలకం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉంటేనే అన్ని రంగాల్లో రాణించగలరని లయోలా కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ వి.గోపాల రెడ్డి అన్నారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం చివరి సంవత్సరం విద్యార్థులకు 'జీవ నైపుణ్యాలు' అంశంపై మంగళవారం కార్యశాల నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 'జీవితమనేది నైపుణ్యాల పుట్ట, సమస్త కళా శాస్త్ర సాంకేతికాల గని.. ఏది కావాలనుకుంటే అప్పటికప్పుడు అందించే అవయవ నిర్మాణమని' పేర్కొన్నారు. శరీరం హార్డ్‌వేర్ అయితే మనసు, ఇంద్రియాలు, బుద్ధి, ఆలోచనలు... సున్నితమైన సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలని విశ్లేషించారు. డిగ్రీ పట్టా పట్టుకొని వెళ్లే ప్రతీ విద్యార్థి జీవనైపుణ్యాలను గుర్తించాలని సూచించారు. ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బాలాజీ భాను పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న గోపాలరెడ్డి


భాస్కర్
డిజిటల్ క్రియేషన్స్
రాఖీల పై మీరు కోరుకునే కలర్ ఫోటో ప్రింట్ చేసి ఇవ్వబడును
మ్యూజియం రోడ్: 6614419
పటమట : 2489544
లబ్బీపేట : 2956444


EENADU : 14.08.2019

ఈనాడు: 15.02.2020




జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి రాజశేఖర్, తదితరులు

# అసమానతలు చెరిగిపోతేనే జాతి నిర్మాణం పటిష్ఠం

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** సమభావంతోనే దేశ సమగ్రత సాధ్యమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. రాజశేఖర్ అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'జాతి నిర్మాణంలో భాష, సాహిత్యం, సంస్కృతుల పాత్ర' అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ జాతి నిర్మాణం పటిష్ఠంగా ఉండాలంటే అసమానతలు చెరిగి పోవాలని పేర్కొన్నారు. సామాజిక, వర్ణ, కుల, ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తేనే దేశ ప్రగతి ముందుకు సాగుతుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ విభిన్న మతాలు, జాతులు, సంస్కృతుల మేళవింపే భారతావనిగా విరాజిల్లుతుందన్నారు. ఒకే దేశం.. ఒకే భాష చెల్లుబాటు కాదని తెలిపారు. గోవా రచయిత సునీల్ గెరా తాను రాసిన 'లవ్ అండ్ ఆనర్' నవల సారాంశంలో నీతి, విభిన్న సంస్కృతుల పాత్రలను వెల్లడించారు. కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో సదస్సు అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా పరిశోధన పత్రాల సంపుటి, ప్రపంచ సాహిత్యంపై విమర్శనాత్మక దృక్పథం, స్త్రీ సాహిత్యం.. ఆధునిక పోకడలు అనే మూడు పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎన్.రంగబాబు, సదస్సు కార్యదర్శి డాక్టర్ బి. రాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దాసరి ప్రవీణ్ పర్యవేక్షించారు. మధ్యాహ్నం 'ఆధునిక యువతి- సమస్యలు-సవాళ్లు' అంశంపై చర్చావేదిక నిర్వహించారు. డాక్టర్ జి.శ్యామల, డాక్టర్ జానయ్య, డాక్టర్ సుమన బాల, వరలక్ష్మి పాల్గొన్నారు.

## Seminar on 'role of language' gets under way

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

Vice-Chancellor of Acharya Nagarjuna University (ANU) P. Rajasekhar threw light on the different aspects of language and literature and how they were related to one's culture.

He was delivering the keynote address at the inaugural of a two-day seminar on "The role of language, literature and culture" organised by the Department of English, Andhra Loyola College (ALC). Head of the Department of English N. Ranga Babu gave an outline of the theme of the seminar. Two books – Critical Studies in World Literature edited by B. Raju and Namburi Tyaga Raju, and New Perspectives in Women Literature by Gollapudi Varalakshmi – were released on the occasion.

Suman Bala from the University of Delhi provided insights into the issues and problems faced by women in the contemporary era.

Twenty-odd research scholars presented papers in the afternoon session which ended with Sunil Geria, a creative writer from Goa sharing his experiences in creating writing.

3. Train the Trainers, 16 March 2020

## ఆంగ్ల బోధనలో నైపుణ్యాలు అవసరం



ఉపాధ్యాయులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఫాదర్ రెక్స్ ఏంజిలో, తదితరులు

ఆరెన్నీనగర్, న్యూస్‌టుడే: ఆంగ్ల బోధనలో నైపుణ్యాలు అవసరమని ఆంధ్రా లయోలా పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో అన్నారు. లయోలా డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'ట్రైన్ ది ట్రైనర్' పేరిట ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు భావవ్యక్తీకరణ, సంభాషణ నైపుణ్యాలపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. లయోలా కళాశాల ఆంగ్ల విభాగాధిపతి ఎన్.రంగబాబు ఆంగ్ల భాషను బోధించే ఉపాధ్యాయులకు ఉండాల్సిన లక్షణాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు శ్యామల, మమత, శుభ, సంజీవ్‌కుమార్ రిసోర్సు పర్సన్లుగా వ్యవహరించారు. సదస్సుకు హాజరైన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈనాడు - 16.03.2020

* ఆంధ్రప్రభ : 16.08.2019 *

**DEPARTMENT OF MATHEMATICS, NEWS PAPER CLIPPINGS**

**2019 - 2020**

**GUEST LECTURE : 16.08.2019**



కుంచెం శ్యామ్‌ప్రసాద్‌కు మొమెంటో అందజేస్తున్న ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపాల్

## బీజగణిత అభ్యాసం సులభం

గుణదల, ఆగస్టు 16: బీజగణితాన్ని సులభంగా అభ్యసించవచ్చని మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ గణిత విభాగాధిపతి కుంచెం శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఆంధ్ర లయోల డిగ్రీ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ గణిత విభాగాధిపతి కుంచెం శ్యామ్ ప్రసాద్ విచ్చేశారు. గణిత శాస్త్రంపై ఆసక్తి కనబర్చిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ విదేశాల్లో గణిత శాస్త్రంలో ఉన్నత విద్యను పూర్తిచేసిన వారికి మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సులువైన మార్గంలో మార్కులు స్కోర్ చేసుకోవడానికి అవకాశం ఉన్న సబ్జెక్టు గణిత శాస్త్రం ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్, గణితశాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

* ఈనాడు 16.12.2019 *

## ఉద్యోగ మేళాకు విశేష స్పందన



అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఆంధ్రా లయోలా కళాశాలలో ఆదివారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించింది. ఉద్యోగ మేళాలో బధిరులు, అంధులు, శారీరక వైకల్యం వర్గాలకు చెందిన దాదాపు 100 మంది హాజరుకాగా, వారిలో 69 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మేళాలో ఫ్లిప్‌కార్ట్, కల్లం టెక్స్‌టైల్స్, ఎక్సెంచర్, ఎక్స్‌పర్ట్ సొల్యూషన్స్, ఏజీస్ తదితర 14 కంపెనీల ప్రతినిధులు హాజరై డేటా ఎంట్రీ ఆపరేటర్లు, స్టోర్ ఇన్‌ఛార్జి, బిల్లింగ్ అకౌంటెంట్స్, ఏఎన్ఎం నర్సింగ్ ఉద్యోగాలకు రాత, ఇంటర్వ్యూలు నిర్వహించారు. నియామక ప్రక్రియను లయోలా కళాశాల హెప్సన్ సమన్వయకర్త సహాయ భాస్కరన్ పర్యవేక్షించగా, కంపెనీల ప్రతినిధులు నగేష్, ప్రకాశ్, రమేష్, సారా, అమీర్ సొహైల్‌లు పాల్గొన్నారు.

# Many challenged youth land jobs in mela at ALC

**STAFF REPORTER**
VIJAYAWADA

About 70% of the physically challenged candidates who attended the job mela at the Andhra Loyola College landed jobs in 14 different companies on Sunday.

The recruitment drive was organised by the College and Youth4Jobs, a skill training and placement firm for youth with disabilities. It was supported by A.P. State Skill Development Corporation and A.P. Differently-Abled & Senior Citizens Assistance Corporation (APDASCAC).

The companies that recruited the candidates include Accenture, Kallam Textiles, Flipkart, Expert Solutions, Aegis and First Source.

Over 100 candidates attended the recruitment drive and 70% of them landed jobs, according to ALC's Higher Education for Persons with Special Needs (HEPSN) coordinator G. Sahaya Basakaran.

Kallam Textiles alone recruited 14 candidates with hearing impairments. Candidates were recruited for the posts of data entry operators, office assistants, billing assistants, accountants, nursing assistants and others.

Kallam Textiles representative Nagesh said that they give preference to hearing-impaired candidates as they could work without any issues in the industry.

He said that they also provide apartments for the staff and the candidates could live and work along with them.

Flipkart's representative Prakash said that they have recruited billing assistants (barcode readers) for their Hyderabad office and candidates with orthopaedic impairments.

APDASCAC Assistant Director (Krishna) Narayana Rao and others were present.

THE HINDU
* 16.12.2019 *

*ఈనాడు: 17-02-2020*

## ఎన్‌సీసీ 'బి' సర్టిఫికెట్ పరీక్షలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** 17వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ ఆర్మీ విభాగం ఆధ్వర్యంలో కేడెట్లకు 'బి' సర్టిఫికెట్ రాత పరీక్షలను ఆదివారం స్థానిక ఆంధ్రా లయోలా కళాశాలలో నిర్వహించారు. ఈ పరీక్షలకు నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన ఆర్మీ, నేవీ, వాయుసేన విభాగాలకు చెందిన రెండేళ్ల శిక్షణ పూర్తి చేసుకున్న 813 మంది కేడెట్లు హాజరయ్యారు. తొలుత కవాతు నిర్వహించారు. ఈ పరీక్షలను 9వ ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి జి.ఎస్.రావు, 16వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ అన్సారి, 17వ (ఎ) బెటాలియన్ అధికారి మధుసూదనరావు పర్యవేక్షించారు.



పరీక్ష రాస్తున్న కేడెట్లు

## సమాచార నైపుణ్యాలతోనే రాణింపు




మిస్టర్ అండ్ మిస్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఫాదర్ రెక్స్ ఏంజిలో

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు సమాచార నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే అన్ని రంగాల్లో రాణించగలరని మారిస్ స్టెల్లా కళాశాల పీజీ పరిశోధన కేంద్రం ఆచార్యులు కె.సంధ్య అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల ఆంగ్ల భాష విభాగం, ఈఎల్‌టి పరిశోధన కేంద్రం సంయుక్తంగా 'గ్లోబల్ ఇంగ్లీష్ ఫెస్ట్'ను కళాశాలలో సోమవారం నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులకు బృంద నృత్యం, వ్యాసరచన, గుప్తనిధి, స్పెల్ బీ, జస్ట్ ఎ మినిట్, మిస్టర్ అండ్ మిస్... విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, ఆంగ్ల విభాగాధిపతి ఎన్.రంగబాబు పాల్గొన్నారు. సాయంత్రం విజేతలకు పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో బహుమతులు, ధ్రువపత్రాలను అందజేశారు. పోటీలను జి.శ్యామల, సాయి మమత, శుభ పర్యవేక్షించారు.

2019 – 2020

* ఈనాడు : 17-03-2020 *

## చురుకైన ఆలోచనలతోనే రాణింపు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే చురుకైన ఆలోచనలతో ఉన్న వారు చదువురులుగా రాణిస్తారని ఆంధ్రా లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. కళాశాల ఫాదర్ గొర్డైన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో రాబిన్ శర్మ రచించిన 'ది మాంక్ హు సోల్డ్ హిజ్ ఫెరారి' సాహిత్య పుస్తక సమీక్ష సోమవారం కళాశాలలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చదవడం, వినడం లోపలకు పంపే జ్ఞానం అయితే.. రాయడం, మాట్లాడడం జ్ఞానాన్ని వ్యక్త పరిచే విధానాలన్నారు. ఈ నాలుగింటి సమన్వయంతోనే మానవుని ఆలోచన శక్తి పెరుగుతుందని చెప్పారు. పుస్తకాన్ని ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్.కృష్ణకిశోర్ సమీక్ష చేసి మాట్లాడుతూ సరదా, అద్భుతం, సాహసం అనే లక్షణాలు వ్యక్తిత్వ వికాసం, వ్యక్తిగత సామర్థ్యం, వ్యక్తి ఆనందం, మానవత విలువలు పెంచేవిగా ఉంటాయన్నారు. మన జీవనశైలి ఆహారపు అలవాట్లే మనలను గొప్ప విజయాల వైపు నడిపిస్తాయని రచయిత పేర్కొన్నారని వివరించారు. కళాశాలలో పదవీ విరమణ చేయనున్న పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శివరామ్‌లను పుస్తక సమీక్ష సంఘం సన్మానించింది. మారుతున్న కాలాన్ని అర్థం చేసుకునే పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ. ప్రసాదరావు అన్నారు. పుస్తక సమీక్ష సంఘం సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, మెంటర్‌గా టి.అజయ్ కుమార్ పాల్గొన్నారు.



ఫాదర్ రెక్స్ ఏంజిలో సత్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

## ఆంగ్ల బోధనలో నైపుణ్యాలు అవసరం



ఉపాధ్యాయులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఫాదర్ రెక్స్ ఏంజిలో, తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంగ్ల బోధనలో నైపుణ్యాలు అవసరమని ఆంధ్రా లయోలా పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో అన్నారు. లయోలా డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో 'ట్రైన్ ది ట్రైనర్' పేరిట ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు భావవ్యక్తీకరణ, సరళీకరణ నైపుణ్యాలపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. తొలుత కళాశాల ఆంగ్ల విభాగాధిపతి ఎన్.రంగబాబు ఆంగ్ల భాషను బోధించే ఉపాధ్యాయులకు ఉండాల్సిన లక్షణాలను వివరించారు. కళాశాల అధ్యాపకులు శ్యామల, మమత, శుభ, సంజీవ్‌కుమార్ రిసోర్సు పర్సన్లుగా వ్యవహరించారు. సదస్సుకు హాజరైన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈనాడు : 17.03.2020

EENADU 17-08-2019



ఆడమ్ పాల్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ ఇమ్మాన్యుయేల్ తదితరులు

## మెదడుకూ వ్యాయామం ఉండాలి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** లయోల కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'స్టడీ స్కిల్స్ ఫిజిక్స్ స్టూడెంట్స్' అంశంపై రెండు రోజుల కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. హర్యానా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్య ఆడమ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధానంగా మెదడుకు వ్యాయామం ఉండాలని, తరచూ మాటలను, పదాలను మననం చేసుకుంటూ ఎప్పటికప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలని, దీనికి పజిల్స్ వాడుకలోని పదాలు, ఊరు, వాడ పేర్లు మదిలో మననం చేసుకోవాలన్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సహాయ భాస్కరన్ పర్యవేక్షించారు.

## గణితశాస్త్రంతో పట్టుతో ఉన్నత విద్యావకాశాలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** గణితశాస్త్రంతో పట్టుతో విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సులువుగా పొందవచ్చని కర్ణాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆచార్యులు కుంచెం శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు.

## సాంఖ్యక శాస్త్రంలో ఉపాధి మెండు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** జనాభా అధ్యయనంలో కీలక అంశాలైన మానవ వనరుల వినియోగ నైపుణ్యం, ప్రజా ఆరోగ్య విషయాలపై న్యూఢిల్లీలోని జనాభా మండలి డైరెక్టర్ డాక్టర్ నిరంజన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. లయోలా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



కుంచెం శ్యామ్‌ప్రసాద్‌కు మొమెంటో అందజేస్తున్న ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపాల్

## బీజగణిత అభ్యాసం సులభం

**గుణదల, ఆగస్టు 16:** బీజగణితాన్ని, సులభంగా అభ్యసించవచ్చని మణిపాల్ అకాడమీ 'ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ గణిత విభాగాధిపతి కుంచెం శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఆంధ్ర లయోల డిగ్రీ కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ గణిత విభాగాధిపతి కుంచెం శ్యామ్ ప్రసాద్ విచ్చేశారు. గణిత శాస్త్రంపై ఆసక్తి కనబర్చిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ విదేశాల్లో గణిత శాస్త్రంలో ఉన్నత విద్యను పూర్తిచేసిన వారికి మంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సులువైన మార్గంలో మార్కులు స్కోర్ చేసుకోవడానికి అవకాశం ఉన్న సబ్జెక్టు గణిత శాస్త్రం ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, గణితశాస్త్రం విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ANDHRA JYOTHI 17-08-2019

ఆంధ్రజ్యోతి : 17.08.2019

ANDHRA JYOTHI , 17.08.2019

## గణితశాస్త్రంతో పట్టుతో ఉన్నత విద్యావకాశాలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** గణితశాస్త్రంతో పట్టుతో విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సులువుగా పొందవచ్చుని కర్ణాటకలోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆచార్యులు కుంచెం శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల గణిత విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు.

EENADU, 17.08.201

× ప్రజాశక్తి 17-09-2019 ×

విజయవాడ

# విద్యార్థుల అభివృద్ధికి కళలు దోహదం

**ఆంధ్రా లయోలాలో**
**భీమస్ సాంస్కృతికోత్సవ్ ప్రారంభం**





భీమస్ సాంస్కృతికోత్సవ్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సృజనాత్మక కార్యక్రమాలు దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్ర రెడ్డి అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో భీమస్ - 2019 జాతీయస్థాయి సాంస్కృతిక పోటీలను సోమవారం కళాశాల ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంపొందించుకుని ఆల్‌రౌండర్‌గా ఎదగాలన్నారు. విద్యార్థులు తరగతి గదిలో 25 శాతం, స్వీయ అభ్యాసం 25 శాతం, పరిశీలన ద్వారా 25 శాతం, ఫీర్ లెర్నింగ్ ద్వారా 25 శాతం నేర్చుకుంటారన్నారు. ప్రతిభను వెలికితీయడానికి , మెరుగుపరచడానికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి భీమస్ లాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల వాణిజ్యశాఖ విభాగాధిపతి వీరయ్య చౌదరి,. కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్‌ఫాదర్ సగాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కీయోర్, పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ బుజ్జిబాబు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన గ్రూప్ డ్యాన్స్‌లో విద్యార్థులు డ్యాన్స్ హైలెట్‌గా నిలిచింది.

---

## లయోలాలో
## 'భీమాస్-2019' ప్రారంభం

**విశాలాంధ్ర-విజయవాడ (పటమట) :** నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యాన 'భీమాస్-2019' పేరుతో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి, మెరుగుపరచడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. కళాశాల వాణిజ్య విభాగాధిపతి వీరయ్య చౌదరి, రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కీయోర్, పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 500 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. తొలి రోజు రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు గ్రూప్ డ్యాన్స్, క్విజ్ పోటీలు, జాతీయ స్థాయిలో డిగ్రీ విద్యార్థులు కేస్ స్టడీ, గ్రూప్ డిస్కషన్, ప్రోడక్ట్ లాంచింగ్ అంశాల్లో పోటీలు నిర్వహించారు.

× విశాలాంధ్ర 17-09-2019 ×

* HANS INDIA 17-09-2019 *

# Andhra Loyola College holds BEMUS-19




Prof K Hemachandra Reddy, Chairman, AP State Council of Higher Education being felicitated by the ALC principal at BEMUS-19 in Vijayawada on Monday

HANS NEWS SERVICE

Vijayawada: A two-day 'Edutainment' programme, BEMUS-19 organised by the Department of Commerce of Andhra Loyola College commenced here on Monday. The chief guest of the inaugural programme was Prof K Hemachandra Reddy, chairman of AP State Council of Higher Education. Speaking on the occasion, he said that the students of present generation learn 25 percent from their classrooms, 25 percent through self-learning, 25 percent by mere observation and 25 percent through peer learning and all this at the end of the day lead to a complete learning experience.

For degree students, Group Discussion, Product Launching and Case Study were conducted and for Intermediate students Quiz and Group Dance were conducted. About 500 students from all over the country, from places like Trichy, Bangalore, Vellore, Chennai, Vishakhapatnam, Warangal, Kakinada and Hyderabad as well as local colleges attended.

Principal Rev Father Victor Emmanuel, Rector Rev Father Balashowry, Vice-Pincipal Rev Fr Melchior, event coordinator Rev Fr N Bujji Babu and Ch Veeraiah Chowdary, Bemus convener and head of the commerce department were present.

* EENADU 17-09-2019 *

# సమాజ అనుభవాలతోనే జ్ఞానం పెంపు

**లయోలాలో 'బీమస్ కామర్స్ ఫెస్ట్' ప్రారంభం**

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్ టుడే:** ప్రతిభకు ఎప్పుడూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయస్థాయి కామర్స్ ఫెస్ట్ 'బీమస్-2019'ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో పొందే జ్ఞానం కంటే సమాజంలోని అనుభవాలతో కూడిన జ్ఞానమే ఎక్కువన్నారు. సృజనాత్మకత ఆలోచనలను బహిర్గతం చేసే అవకాశాలకు వేదికగా బీమస్ నిలుస్తుందని చెప్పారు. కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడానికి, ఆలోచనల సరళిని మెరుగుపర్చుకోవడానికి పోటీలు దోహదపడతాయని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు 500 మంది విద్యార్థులు విచ్చేయగా, బృందగోష్ఠి, కేస్‌స్టడీ, ప్రొడక్ట్ లాంచింగ్, వ్యాపార ప్రణాళిక, బృంద నృత్య పోటీలను నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజు, డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, వీరయ్య చౌదరి, ఫ్రాన్సిస్ జేవియర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల బృంద నృత్యం

మంగళవారం 17 సెప్టెంబర్ 2019



మాట్లాడుతున్న హరిశ్చంద్రప్రసాద్

# లయోలాలో పూర్వ విద్యార్థి మండలి ఏర్పాటు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

ఆంధ్రా లయోలా కళాశాల పూర్వ విద్యార్థి సంఘ మండలి ఏర్పడిందని, కళాశాలకు సంబంధించిన ప్రస్తుత, పూర్వ విద్యార్థులందరూ ఈసంఘంలో నమోదుకావచ్చని సంఘం అధ్యక్షులు వై.హరిశ్చంద్రప్రసాద్ తెలిపారు. మొగల్‌రాజపురంలోని కల్చరల్ సెంటర్‌లో సోమవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1954లో విజయవాడలో ఏర్పడిన ఆంధ్రా లయోలా కళాశాల, మానవతా విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. 1963లో రెవరెంట్ ఫాదర్ మిరెండా, ఓటీపీపేరుతో ఆంధ్రా లయోలా పూర్వ విద్యార్థి సంఘం ఏర్పడిందన్నారు. తరువాత ఈనెల 5వ తేదీన ఆల్కా - ఆంధ్రా లయోలా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం 220 మంది సభ్యులతో ఆంధ్రప్రదేశ్ సొసైటీస్ రిజిస్టర్ యాక్ట్ 2001 ప్రకారం నమోదైందని ఆయన ప్రకటించారు. ఈసందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులందరూ ఆల్కా

* PRAJA SAKTHI

17-09-2019

* ANDHRA PRABHA 17-09-2019 *

# అట్టహాసంగా ప్రారంభమైన భీమాస్-19

❑ విద్యార్థుల కేరింతలతో మారుమోగిన ఆడిటోరియం
❑ చదువుతో పాటు జ్ఞానాన్ని సంపాదించుకోవాలి
❑ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి



ప్రొఫెసర్ హేమచంద్రరెడ్డిని జ్ఞాపికతో సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

విజయవాడ సిటీ, సెప్టెంబర్ 16 (ప్రభ న్యూస్) : ఆంధ్ర లయోలా కళాశాల దేవయ్య ఆడిటోరియంలో వాణిజ్యశాస్త్రం ఆధ్వర్యంలో జరుగుతున్న బీమస్-19కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి వారితో పాటు ఆంధ్రలయోలా కళాశాల రెవ ఫాదర్ రెక్టర్ బాలచౌరి కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ చాలా ఆనందంగా ఉంది చదువుతోపాటు జ్ఞానాన్ని కూడా సంపాదించుకోవాలి ప్రతిభ పాఠాలను వారి నైపుణ్యాన్ని గుర్తించాలి మనకు వచ్చిన విద్యను పదిమందికి దానం చేస్తూ విద్య అనేది విడిచిపెట్టి పోదు అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ రెవ్ ఫాదర్ మిల్క్ యార్ మాట్లాడుతూ బీమాస్ అనేది గ్రీకు భాషా పదం, బీమాస్ 13 సంవత్సరాల నుండి మా కళాశాలలో జిందా జరుపుకోవడం అభినందనీయమని కొనియాడారు. వాణిజ్య శాస్త్రం విభాగాధిపతి డాక్టర్. వీరయ్య చౌదరి మాట్లాడుతూ బీమాస్ కామర్స్ విద్యార్థినీ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల స్టాఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ఈ రోజు వాణిజ్య శాస్త్రం విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ప్రతి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలి ప్రతి పనిని క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ చదువుతోపాటు, వినోదం కూడా ముఖ్యమైందన్నారు విలువలతోకూడిన విద్య నేర్చుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి వెళ్లవచ్చనని ఎదుగుదలకు ఒడిదుడుకులును ఎదురుకుంటేనే మనం ఉన్నత స్థాయికి వెళ్లవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రొఫెసర్ హేమచంద్రరెడ్డిని కళాశాల యాజమాన్యం వాణిజ్య శాస్త్రం విభాగం జ్ఞాపికతో సత్కరించారు. డిగ్రీ విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ స్థాయిలో క్విజ్, కేస్ స్టడీ, ప్రొడక్ట్ లాంచింగ్, ఇంటర్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో గ్రూప్ డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎంఏ దాస్, నాగేంద్ర బీమస్ కో ఆర్డినేటర్. రేవ్ బుజ్జి బీమస్ ఆర్గనైజర్ ప్రాన్సిస్‌జేవిఆర్ ఇంటర్ బీమస్ ఆర్గనైజర్, మహాలక్ష్మీ, అధ్యాపకులు సరిత, భారతి, విజయలక్ష్మీ, నిర్మాలా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర లయోలా పూర్వ విద్యార్థి సంఘం ప్రారంభం



విశాలాంధ్ర-విజయవాడ: నగరంలో 1954లో ప్రారంభించిన ఆంధ్ర లయోలా కళాశాల విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ 1963లో రెవరెండ్ ఫాదర్ మిరెండా, ఓబీపీ పేర ఆంధ్ర లయోలా పూర్వ విద్యార్థి సంఘం ఏర్పడిందని సంఘం అధ్యక్షులు వై.హరిశ్చంద్ర ప్రసాద్ తెలిపారు. కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 5న ఆల్మా (ఆంధ్ర లయోలా పూర్వ విద్యార్థి సంఘం) 220వ సంఖ్యతో ఆంధ్ర ప్రదేశ్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 2001 ప్రకారం నమోదైందని అన్నారు. అధ్యక్షులు, పూర్వ విద్యార్థులు ఆల్మా సభ్యులుగా నమోదు చేసుకోవాలని కోరారు. కళాశాల ఆవరణలో ఆల్మా కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫారెన్స్, ఫాస్టర్ బాలశౌరి, ఫాస్టర్ విక్టర్, చంద్రరావు, టి.రమేష్, మొవ్వా శ్రీనివాసరెడ్డి, శివశంకర్, విశ్వనాథం, రాయపరెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.

* ANDHRA PRABHA *

17-09-2019

## ఓజోన్ భద్రత -మానవాళి బాధ్యత



సుబ్రహ్మణ్యశాస్త్రి చేతుల మీదగా బహుమతి అందుకొంటున్న విద్యార్థిని

గుణదల, సెప్టెంబర్ 16(ప్రభ న్యూస్) : వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా లయోల కళాశాల రసాయనశాస్త్ర విభాగం వారు ఓజోన్ పొర దెబ్బతినడానికి కారణాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విభాగాధిపతి డా. వై. హనుమంతరావు మాట్లాడుతూ ఓజోన్ డెప్లీటింగ్ సబ్ స్టన్సెస్ (ఒడిఎస్) అనగా సిఎఫ్ సిఎస్ (క్లోరో ఫ్లోరో కార్బన్స్, ఫ్రియాన్ గ్యాస్ ఉత్పత్తి అవడం వల్ల ఓజోన్ తన సహజమైన ట్రైయాక్సైడ్ రూపాన్ని కోల్పోయి డైయాక్సైడ్ (ఓ2 ) రూపంలో రగులుతుందని దీనివలన ఓజోన్ పోరలో రంధ్రాలు ఏర్పడతాయని తెలిపారు. ముఖ్య అతిథిలుగా ప్రొ డా. బివిరావు ప్రోడా. జి. సుబ్రహ్మణ్యశాస్త్రి విచ్చేసి ఓజోన్ పొర దెబ్బతినడం వలన అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమ్మీదట పడతాయని దీని ప్రభావంగా చర్మ క్యాన్సర్లు వస్తాయని తెలిపారు. కాబట్టి ఓజోన్ పొరను కాపాడుకోవడానికి రసాయనిక ఎరువులు, పురుగుమందులు, పెట్రోలియం ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. పోటీల్లో పాల్గొన్నా విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ విభాగాధిపతి మాట్లాడుతూ మాంచిస్ట్రియల్ ఒప్పందానికి అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

*PRAJA SAKTHI ×

17-09-2019



బహుమతులు అందిస్తున్న డాక్టర్ వై.హనుమంతరావు

## ఓజోన్‌డే సందర్భంగా కళాశాల విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓజోన్ పొర దెబ్బదినడానికి కారణాలు అనే అంశంపై సోమవారం కళాశాల ఆవరణలో చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన కళాశాల రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.హనుమంతరావు మాట్లాడుతూ ఓజోన్ డెప్లీటింగ్ సబ్‌స్టన్సెస్ అనగా క్లోరోఫ్లోరో కార్బన్స్, ఫ్రియాన్ గ్యాస్ ఉత్పత్తి అవడం వల్ల ఓజోన్ తన సహజమైన ట్రై యాక్సైడ్ రూపాన్ని కోల్పోయి డై యాక్సయిడ్ రూపంలో మిగులుతుందనానరు. దీని వలన ఓజోన్ పొరలో రంధ్రాలు ఏర్పడత్తాయన్నారు. కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ బి.వి.రావు మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బతినడం వల్ల అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమిమీదకు పడతాయని దీని ప్రభావంగా చర్మ క్యాన్సర్లు వస్తాయన్నారు. కాబట్టి ఓజోన్ పొరను కాపాడుకోవడానికి రసాయన ఎరువులు, పురుగు మందులు , పెట్రోలియం ఉత్పత్తులు వాడకాన్ని తగ్గించాలన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

× ఈనాడు: 17.09.2019 ×

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** లయోలా కళాశాల పీజీ జంతు శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఓజోన్ స్నేహపూర్వక పదార్థాలు-ఓజోన్ పొర పరిరక్షణలో వాటి పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. డీన్ డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు. లయోలా డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విభాగాధిపతి డాక్టర్ వై. హనుమంతరావు, అతిథులు డాక్టర్ టీవీ రావు, సుబ్రహ్మణ్యశాస్త్రిలు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతుల అందజేశారు.

* ANDHRAJYOTHI 17-09-2019 *

# బీమస్.. బిందాస్

- అదిరేటి స్టెప్పులతో అలరించిన విద్యార్థులు
- క్విజ్, కేస్‌స్టడీ, ప్రొడక్ట్ లాంచింగ్ పోటీల్లో ప్రతిభ • లయోలాలో నేషనల్ లెవెల్ కామర్స్ ఫెస్ట్

**విజయవాడ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి)** : ప్రతిరోజూ తరగతి గదిలో అధ్యాపకులు చెప్పే పాఠాలు వింటూ.. పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు కొందరు అదిరేటి స్టెప్పు మేమేస్తే.. అంటూ గ్రూపు డ్యాన్సులతో అదరగొట్టారు. మరికొందరు సంప్రదాయ వస్త్రధారణతో నృత్యాలు చేసి, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కళ్లెదుట నిలిపారు. క్విజ్, కేస్‌స్టడీ, గ్రూప్ డిస్కషన్, ప్రొడక్ట్ లాంచింగ్ పోటీల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగిన ఈ ప్రతిభా ప్రదర్శనలకు విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాల ఆడిటోరియం వేదికగా నిలిచింది. ఈ కళాశాల వాణిజ్య విభాగం (కామర్స్ డిపార్ట్‌మెంట్) ఆధ్వర్యంలో 2007 నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తున్న 'నేషనల్ లెవెల్ కామర్స్ ఫెస్ట్' సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. 'బీమస్-2019' పేరుతో



నిర్వహిస్తున్న ఈ పోటీల్లో రాష్ట్రంలోని కళాశాలలతోపాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల పరిధిలోని పలు కళాశాలల విద్యార్థులు సైతం పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తున్నారు. తోటి విద్యార్థుల చప్పట్లు, కేరింతల నడుమ 'బీమస్-2019' పోటీలు బిందాస్‌గా సాగుతున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, ఆ ప్రతిభా పాటవాలను మరింత మెరుగుపరచడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలన్న లక్ష్యంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలోనూ, డిగ్రీ విద్యార్థులకు జాతీయస్థాయిలోనూ పలు అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. లయోలా కాలేజీ వాణిజ్య విభాగాధిపతి సీహెచ్ వీరయ్య 'బీమస్-2019'కు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

కాలేజీ రెక్టార్ బాలశౌరి, కరస్పాండెంట్ సగాయరాజ్, ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మానియేల్, వైస్ ప్రిన్సిపాల్ మిల్కియార్, పరీక్షల నియంత్రణాధికారి బుజ్జిబాబు, ఆర్గనైజర్ ఫ్రాన్సిస్ గ్జేవియర్ తదితరులు 'బీమస్-2019' ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మంగళవారం కూడా ఈ పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.





గ్రూపు డ్యాన్సులతో అలరించిన పలు కళాశాలల విద్యార్థినులు

ఈనాడు 18-07-2019

# జీవితంలో ఎదగాలంటే పుస్తకాలే నేస్తాలు

## లయోలాలో పుస్తక సమీక్ష

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** జీవితంలో మంచి వ్యక్తిగా ఎదగాలంటే పుస్తకాలనే నేస్తాలుగా చేసుకోవాలని లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. కళాశాల ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో సుధామూర్తి రచించిన 'భరతభూమీ! నమస్తుభ్యం' పుస్తక సమీక్ష కార్యక్రమం బుధవారం జరిగింది. కళాశాల గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు మాట్లాడుతూ... విద్యార్థుల మానసిక వికాసానికి పుస్తకాలు ఉపకరిస్తాయని అన్నారు. పుస్తక సమీక్షించిన డిగ్రీ విద్యార్థిని యువరాణి మాట్లాడుతూ... దేశంలో ఉన్నత, మధ్య తరగతి స్త్రీల మనస్తత్వాలను వివరిస్తూ మాతృత్వం అనే కథను రచయిత చక్కగా వివరించినట్లు తెలిపారు. మనుషులను ప్రేమించేందుకు, ఆదుకునేందుకు, కులమతాలు దేశంలో ఎన్నడూ అడ్డు పడలేదని చల్లని తల్లి కథ చెబుతుంది. 'మిత్రుల ఎంపిక' అనే కథలో స్నేహానికి స్థాయితో సంబంధం లేదు. తప్పంతా మన ఆలోచనా క్రమంలోనే ఉంటుంది. మన తక్కువ తనం అందులోనే ఉంటుందన్నారు. ఈ పుస్తకానికి మెంటర్‌గా భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు వ్యవహరించి మాట్లాడారు. విద్యార్థులు తెలివి తేటలు, శ్రమ రెండు కలసి పనిచేసినప్పుడే ఏదైనా సాధించగలుగుతారన్నారు. పుస్తక సమీక్ష సంఘం సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆవశ్యక అధ్యయనం రాజకీయ సాంస్కృతిక చరిత్రని అన్నారు. గత ఏడాది పుస్తక సమీక్ష చేసిన పది మంది అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ మర్రివాడ శివరామ్, డాక్టర్ శామ్యూల్ దయాకర్‌లు పాల్గొన్నారు.



విద్యార్థిని యువరాణిని అభినందిస్తున్న కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ తదితరులు

ఆంధ్రప్రభ 18-07-2019

# విద్యార్థులకు పుస్తకాలే నేస్తాలు

గుణదల,జూలై17(ప్రభ న్యూస్): ఫాదర్ గొర్డెన్ లైబ్రరీ ఆంధ్రలయోలకళాశాలలో బుధవారం సెమినార్ హల్ తో సుధామూర్తి రచించిన భరత భూమీ! నమస్తుభ్యం అనే పుస్తక సమీక్ష కార్యక్రమం కళాశాల కోఆర్డినేటర్ డా. టి. శ్రీకుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ పుస్తక సమీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాదర్ డా. యమ్ సగాయరాజ్, ఎస్ జె. కరస్పాండెంట్, ఆంధ్ర లయోల కళాశాల లో పాల్గొని విద్యార్థులు ఒక లక్ష్యంతో శ్రమ చేసి తాము కన్న కలలను నెరవెర్చుకోవాలని, జీవితంలో మంచి వ్యక్తిగా ఎదగాలంటే పుస్తకాలే మన నేస్తాలని ఆయన అన్నారు. డా. జిఎ ప్రసాదరావు లైబ్రెరియన్ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క మానసిక వికాసానికి పుస్తకాలు ఉపకరిస్తాయని ఆయన అన్నారు. తృతీయ సంవత్సరం డిగ్రీ విద్యార్థిని కె. యువరాణి మాట్లాడు తూ భారతదేశంలో ఉన్నత మధ్య తరగతి స్త్రీల మనస్తత్వాలను వివరిస్తూ మాతృత్వం అనే కథను చక్కగా వివరించింది. మనుషులను ప్రేమించేందుకు ఆదుకొనేందుకు, కుల మతాల భారతదేశంలో ఎన్నడు అడ్డుపడ లేదని చల్లని తల్లి కథ చేపుతుందన్నారు. కాకి కోకిల్లా కూయగూడదు నెమలి చాలా అందమైన పక్షి కాని ఎగర్లేదు. కోకిల నల్లగా ఉంటుంది. కాని దాని స్వరం వెన్నెలా మధురంగా ఉంటుంది. కోకిల నాట్యమాడే ప్రయత్నం చేయ్యకూడదు. నెమలి పాట పాడాలను కోరాదు. కావున మనం కాని దానిని అవునన్నట్లు నటించడం తప్పు అని చెప్పారు. మిత్రుల ఎంపిక అనే కథలో స్నేహానికి స్థాయితో సంబంధం లేదని తప్పంతా మన ఆలోచనా క్రమంలోనే ఉంటుందన్నారు. మన తక్కువ తనం అందులోనే ఉందని సుధామూర్తి ఒక మాట ప్రత్యేకంగా చెప్పారు. అది ఎంటి అంటే బంధువుల మధ్య పుట్టావు, దేవిడి దయవల్ల స్నేహితుల్ని ఎంపిక చేసుకునే అవకాశం మన అందరికి ఉందన్నారు. కాబట్టి మనం కూడా మంచి స్నేహితులని ఎంచుకొని వాళ్ళపట్ల మనం మంచి గా ఉండాలన్నారు. భరత భూమీ , సమస్తుభ్యం విధేశీయత మొదలగు కథలను చక్కగా వివరించింది. ఈ పుస్తకానికి మెంటర్‌డా. జి. శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలివితేటలు శ్రమ రెండు కలిసి పనిచేసినప్పుడే దేనినైనా సాధించగలుగుతారని అన్నారు. గత సంవత్సరం పుస్తక సమీక్ష చేసిన పది మంది అధ్యాపకులకు ప్రసంశా పత్రాలను అందించారు. డా. తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యంత అవశ్యక అధ్యయనం రాజకీయ సాంస్కృతిక చరిత్ర అని, చరిత్ర తెలియని విద్యార్థులు చరిత్ర సృష్టించలేరని, భారత పౌరునిగా తోటివారిని అర్థం చేసుకొని సహనంతో వ్యవహ రించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో డా. యమ్ శివరామ్, డా. శామ్యూల్‌దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని 'భరత భూమీ నమస్తుభ్యం' అనే పుస్తకాన్ని బహూకరిస్తున్న దృశ్యం

SAKSHI 18-09-2019

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**వైఎస్సార్ సీపీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ**

గుణదల(విజయవాడ తూర్పు): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళా రంగాల్లో రాణించాలని వైఎస్సార్ సీపీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన బీమస్–2019 విద్యా వినోద కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌పై మంచి ప్రణాళిక కలిగి ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. విద్య అనంతరం యువకులు రాజకీయ, పారిశ్రామిక రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రూప్ డ్యాన్స్, క్విజ్, గ్రూప్ డిస్కషన్ అంశాలలో పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. మిస్ బీమస్, మిస్టర్ బీమస్ కార్యక్రమం ప్రత్యేకాకర్షణగా నిలిచింది. ఈ పోటీలలో తమిళనాడు వెల్లూరుకు చెందిన విద్యార్థిని దీపాలక్ష్మి మిస్ బీమస్‌గా ఎంపిక కాగా, బెంగళూరుకు చెందిన విద్యార్థి వెంకటేష్ మిస్టర్ బీమస్‌గా ఎంపికయ్యారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, రెక్టర్ ఫాదర్ బాలశౌరి, ఫాదర్ మెల్కియోర్, అధ్యాపకులు వీరయ్య చౌదరి, సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

# భీమస్ ఓవరాల్ ఛాంపియన్ విట్ వెల్లూరు

**– మిస్ భీమస్‌గా దీపాలక్ష్మి**

ప్రజాశక్తి – ఎడ్యుకేషన్

నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో జరుగుతున్న భీమస్ – 2019 కల్చరల్ ఈవెంట్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను విట్ వెల్లూరు సంస్థ విద్యార్థులు కైవశం చేసుకున్నారు. గత రెండు రోజుల నుండి నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో జరుగుతున్న భీమస్ – 2019 కల్చరల్ ఈవెంట్ ముగింపు కార్యక్రమం మంగళవారం సాయంత్రం కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈసందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికిప్రముఖ పారిశ్రామికవేత్త యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కియోర్, భీమస్‌కో ఆర్డినేటర్‌ఫాదర్ బుజ్జిబాబు, పీజీ వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ రెక్సియాంజిలో తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి గ్రూప్ డ్యాన్స్‌లో 18 గ్రూపులు, గ్రూప్ డిస్కషన్స్‌లో 14, క్విజ్‌లో 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయస్థాయిలో జరిగిన ఈవెంట్‌లో గ్రూప్ డిస్కషన్స్‌లో 56, కేస్ స్టడీలో 17, ప్రొడక్ట్ లాంచింగ్‌లో 52, పర్సనాలిటీ కాంటెస్ట్‌లో 22, బిజినెస్ ప్లాన్‌లో 16 మంది పాల్గొన్నారన్నారు. ఈసందర్భంగా మిస్ భీమస్‌గా విట్ వెల్లూర్‌కు చెందిన దీపాలక్ష్మి, మిస్టర్ భీమస్‌గా క్రీస్తు జయంతి కాలేజ్ బెంగుళూరుకు చెందిన వెంకటేష్ ఎంపికయ్యారు.



బహుమతులు అందుకుంటున్న విట్ వెల్లూరు కళాశాల విద్యార్థులు

PRAJA SAKTHI 18-09-2019

* ఈనాడు : 18-09-2019 *

## సాగర్‌బాబుకు అభినందనలు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే :** ఆంధ్రా లయోలా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న వి. సాగర్‌బాబు ఇటీవల చిలకలూరిపేటలో జరిగిన సౌత్ జోన్ అంతర్ రాష్ట్ర సీనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ క్రీడాకారుడి అవార్డును అందుకున్నారు. సాగర్‌బాబును వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్‌క్యూర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఫాదర్ బుచ్చిబాబు, పీడీ జేవీఎస్ ప్రసాద్, తదితరులు అభినందించారు.

ANDHRA JYOTHI X 18-09-2019



బీమస్‌లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు

# యువత పారిశ్రామికవేత్తలు కావాలి

**• బీమస్ ముగింపు సభలో యార్లగడ్డ వెంకట్రావు**

**భారతీనగర్, సెప్టెంబరు 17 :** ప్రపంచంలో యువత అధికంగా ఉన్న మన దేశం పారిశ్రామికంగా ఇంకా అభివృద్ధి సాధించాల్సి ఉందని, యువత ఉద్యోగాల కోసం వేచి చూడకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని గన్నవరం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు యువతకు పిలుపునిచ్చారు. ఆంధ్రా లయోలా కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలోని దేవయ్య ఆడిటోరియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి కామర్స్ ఫెస్టివల్ బీమస్-19 మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యార్లగడ్డ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న తర్వాత ఇక్కడే పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. మన దేశం సామాజికంగా, ఆర్థికంగా పెను సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ముఖ్యంగా కుల, మత, ప్రాంతీయ విభేదాలు దేశ సమగ్రతకు ముప్పు తెస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని అధిగమించేందుకు కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి పండుగల వల్ల విద్యార్థులు ఒకరి అభిప్రాయాలను మరొకరు పంచుకోవటంతో పాటు ఇతర రాష్ట్రాలకు విభిన్న ఆచార, వ్యవహారాలను తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు.

**విజేతలు వీరే..**

పాయకాపురం : రాష్ట్ర స్థాయిలో జరిగిన బీమస్-2019 పోటీల్లో గ్రూప్ డ్యాన్స్‌లో 18 గ్రూప్‌లు, గ్రూప్ డిస్కషన్‌లో 14 మంది, క్విజ్‌లో 16 మంది పాల్గొన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో గ్రూప్ డిస్కషన్‌లో 56 మంది, కేస్ స్టడీలో 17 మంది, ప్రొడక్ట్ లాంచింగ్‌లో 52 మంది, పర్సనాలిటీ కాంటెస్ట్‌లో 22 మంది, బిజినెస్ ప్లాన్‌లో 16 మంది పాల్గొన్నారు.

మిస్ బీమస్‌గా దీపాలక్ష్మి వీఐటీ వెల్లూర్ దక్కించుకోగా, మిస్టర్ బీమస్‌గా క్రీస్తుజయంతి కాలేజ్ బెంగుళూరుకు చెందిన వెంకటేష్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల వాణిజ్య విభాగాధిపతి సీహెచ్. వీరయ్యచౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్కియార్, బీమస్ కో-ఆర్డినేటర్ ఫాదర్ బుజ్జిబాబు విజేతలకు బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న యార్లగడ్డ

# ఆత్మవిశ్వాసాన్ని పెంచే పోటీలు

లయోలాలో ముగిసిన 'బీమస్ కామర్స్' ఫెస్ట్ పోటీలు

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే :** విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి, బాధ్యతాయుత పౌరులుగా ఎదిగేందుకు పోటీలు దోహదపడతాయని ప్రముఖ పారిశ్రామిక వేత్త యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ స్థాయి కామర్స్ ఫెస్ట్ 'బీమస్-2019' పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, పరీక్షల నియంత్రణాధికారి ఫాదర్ బుజ్జిబాబు, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో తదితరులు పాల్గొన్నారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు 750 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఓవరాల్ ఛాంపియన్లుగా వెల్లూరు విట్ కళాశాల విద్యార్థులు ట్రోఫీ అందుకున్నారు. మిస్టర్ బీమస్‌గా బెంగుళూరు క్రీస్తు జయంతి కళాశాల విద్యార్థి వెంకటేష్, మిస్ బీమస్‌గా విట్ వెల్లూరు కళాశాల విద్యార్థిని దీపాలక్ష్మి నిలిచారు.

**❖ విజేతలు వీరే...**

జాతీయ స్థాయి క్విజ్‌లో విట్ వెల్లూరు, సెయింట్ జోసెఫ్ విశాఖపట్నం, విజ్ఞాన్ యూనివర్సిటీ గుంటూరు విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. బృంద గోష్ఠి విభాగంలో క్రీస్తు జయంతి (బెంగుళూరు), సెయింట్ జోసెఫ్స్(విశాఖపట్నం), కె.ఎల్. విశ్వవిద్యాలయం(వడ్డేశ్వరం) విద్యార్థులు గెలుపొందారు. ప్రోడక్ట్ లాంచింగ్ విభాగంలో విట్ వెల్లూరు, నలంద డిగ్రీ(విజయవాడ), జేకేసీ కళాశాల(గుంటూరు) విద్యార్థులు గెలుపొందారు. పర్సనాలిటీ కాంటెస్ట్ విభాగంలో విట్ వెల్లూరు, వూర్హీస్ కళాశాల(వెల్లూరు), క్రీస్తు జయంతి కళాశాల (బెంగళూరు) విద్యార్థులు గెలుపొందారు. వ్యాపార ప్రణాళిక విభాగంలో వెల్లూరు విట్, సెయింట్ జోసెఫ్స్, కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. రాష్ట్ర స్థాయి బృంద నృత్య విభాగంలో నలంద విద్యానికేతన్, ఆంధ్రా లయోల కళాశాల, మాస్టర్ మైండ్స్ విద్యార్థులు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. బృంద గోష్ఠి విభాగంలో పీబీ సిద్ధార్థ, నలంద విద్యానికేతన్, అట్కిన్‌సన్ సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు.



ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందుకుంటున్న విట్ వెల్లూరు కళాశాల విద్యార్థులు

EENADU X 18-09-2019

the pioneer
VIJAYAWADA | MONDAY | NOVEMBER 18, 2019

# A tribute to Gandhi and a delectable fare for book-lovers

SEELAM AROZIE
VIJAYAWADA






(Left) The most striking exhibit was the rarest of rare books (at least in this part of the country) that contained the photo of Mahatma Gandhi making salt during the Salt Satyagraha (right) Denizens browsing books at the National Book Week in Vijayawada

It was like diving into the recesses of history and coming back with the treasure of knowledge encapsulated in collection of numerous priceless books. Above all, it was a wonderful tribute to Mahatma Gandhi whose 150th birth anniversary the nation is celebrating this year.

The three-day book exhibition conducted by the Visual Communication Department of Andhra Loyola College organised as part of the National Book Week drew an overwhelming response. The exhibition concluded on Saturday, leaving the visitors in a spell.

A fabulous display of works of renowned authors as well as biographies and autobiographies of great leaders, scientists and prominent personalities in various fields was a visual treat to book-lovers.

Featuring seven sections, namely, 'India's freedom struggle', 'The collected works of Mahatma Gandhi', 'Great museums of the world', 'Select speeches of great personalities', 'The complete edition of Oxford English Dictionary', 'Books donated by Fr Dr A Rex Anjelo, SJ, and 'The books reviewed by students', offered a delectable fare to bibliophiles.

The most striking exhibit on display was the rarest of rare books (at least in this part of the country) that contained the photo of Mahatma Gandhi making salt during the Salt Satyagraha.

A book entitled 'Human anatomy for artists', which is a compilation of pencil sketches by Andras Szumyoghy on human anatomy, is mind-boggling. The description of the sketches by Dr Georgy Feher is equally impressive.

College Librarian G Prasad said though the college is a Minority institute, it has imbibed a secular culture. "The college has a great collection of books not only on Christian themes but also on Hindu and Islamic discourses. The unique feature of the exhibition is that it was dedicated to Mahatma Gandhi to commemorate his 150th birth anniversary. As many as 103 collected works on Gandhi were put on display. Perhaps, no other college in the city has such a large collection of Gandhi. Even the works of critics of Gandhi were on display."

> A fabulous display of works of renowned authors as well as biographies and autobiographies of great leaders, scientists and prominent personalities in various fields was a visual treat to book-lovers

> The most striking exhibit on display was the rarest of rare books (at least in this part of the country) that contained the photo of Mahatma Gandhi making salt during the Salt Satyagraha

Under the 'Great museums of the world' section, a treasure trove of rare books was put on display. It was heartening to see the paintings of the legendary Ravi Varma and a few of works on Van Gogh, Michalangelo and many more.

Ananth Abhinay, a second Year BA student, who visited the exhibition said, "The event was a reflection of religious, social, economic and secular facets of India as the books on display touched upon all these aspects. I was particularly happy to find a book on motivational speeches by Robin Sharma under the 'Select speeches' section."

18.11.2019

* సాక్షి: 19.02.2020 *

# అంధ విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

గుణదల: అంధత్వం ప్రతిభకు అడ్డుకాదని, అంధ విద్యార్థులు మనోధైర్యంతో మెలగాలని హెల్ప్ ది బ్లైండ్ ఫౌండేషన్ ట్రస్టీ జేవీ రమణి అన్నారు. ఆంధ్రలయోల కళాశాల ఆవరణలో అంధ విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీ రమణి మాట్లాడుతూ అంధ విద్యార్థులను ప్రోత్సహించే దిశగా హెప్సన్, హెల్ప్ ద బ్లైండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు ఇస్తున్నట్లు తెలిపారు. నగరంలోని పలు కళాశాలల్లో చదువుతున్న అంధ విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు, అంధ విద్యార్థుల అభ్యున్నతి కోసం 60 లక్షల ఉపకార వేతనాలు అందిచనున్నట్లు పేర్కొన్నారు. అంధ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు అందజేశారు. లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్, కో- ఆర్డినేటర్ సహాయభాస్కరన్ పాల్గొన్నారు.

* ఈనాడు 19.02.2020 *

# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ప్రత్యేక అవసరాల విద్యార్థులను ఆదుకోవడం అందరి బాధ్యతని హెల్ప్ ది బ్లైండ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జె.వి.రమణి అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాలలో హయ్యర్ ఎడ్యుకేషన్ ఫర్ ది పర్సన్స్ విత్ స్పెషల్ నీడ్స్(హెప్సాన్), హెల్ప్ ది బ్లైండ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం మంగళవారం కళాశాలలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఏటా డేస్కాలర్స్ విద్యార్థులకు రూ.10వేలు, హాస్టల్‌లో ఉన్న వారికి రూ.25 వేలు చొప్పున అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 67 మంది విద్యార్థులకు రూ.7.35 లక్షలు పంపిణీ చేస్తామని, దేశంలో 2381 మందికి రూ.2.8 కోట్ల ఉపకార వేతనాలను సంస్థ అందించిందని తెలిపారు. తొలుత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డి.కె.పాటిల్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, హెప్సాన్ సమన్వయకర్త డాక్టర్ జి.సహాయ భాస్కరన్ పాల్గొన్నారు. ఎ.సి.కళాశాల (గుంటూరు) విద్యార్థులకు రూ.1,65,000, లయోలా(విజయవాడ)- రూ1,70,000, నాగార్జున విశ్వవిద్యాలయం- రూ.20,000, ఎస్ఆర్ఆర్(విజయవాడ)- రూ.2,20,000, మారిస్ స్టెల్లా విద్యార్థులకు రూ.10,000 చొప్పున చెక్కులు అందజేశారు.



విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న ప్రిన్సిపల్, సంస్థ ప్రతినిధులు

# ఇంగ్లీష్ ఫెస్ట్-2020 పోటీల్లో విజేతలకు అభినందనలు

**లబ్బీపేట, ఫిబ్రవరి 18:** ఆంధ్రా లయోల కళాశాల ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఫెస్ట్-2020 పోటీల్లో బహుమతులు గెలుపొందిన విద్యార్థినులను మంగళవారం కళాశాల డైరెక్టర్ టి.విజయలక్ష్మి అభినందించారు. వ్యాస రచనలో హారిక, స్టోరీ టెల్లింగ్‌లో సాహితి, గ్రూప్ డ్యాన్స్‌లో ఊహ అండ్ గ్రూప్ ప్రథమ బహుమతి గెలుపొందగా, సోలో డ్యాన్స్‌లో మనోజ్ఞ ద్వితీయ, గ్రూప్ డ్యాన్స్‌లో హరిప్రియ అండ్ గ్రూప్, సోలో సింగింగ్‌లో శర్వాణి తృతీయ బహుమతి, మిస్ జెన్ ఎఫ్‌గా శ్వేత నిలిచినట్లు తెలిపారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ ఎం.నళిని, అధ్యాపకురాలు సరళాదేవి అభినందించారు.

* ఆంధ్రజ్యోతి : 19-02-2020 *

THE HANS INDIA

19-07-2019



# Sudha Murthy's book reviewed

3

# Sudha Murthy's book reviewed

HANS NEWS SERVICE

**Vijayawada:** The Book Review Association of Andhra Loyola College has conducted a book review on Bharatha Boomi Namasthubyan written by Sudha Murthy on Wednesday.

The programme was chaired by Rev Fr Dr M Sagaya Raj. In his remarks, he advised the students to develop and achieve the dreams by inculcating reading habits.

Secretary of the association Dr G A Prasad Rao said the book reviews are useful to strengthen mental health and maturity in students.

The student reviewer Yuva Rani studying B Sc final year narrated many stories in the book. Matrutvam is a great gift to female gender and how the servant women rejected to gift / sell the child even though offered a great amount of money. In another story, the student reviewer mentioned about 'Kaki Kokila Laa Kooya Kudadu' and also Nemali the Peacock should not try to sing. Each person / species was gifted with some great traits and they should make use of the same but should not copy others. She advised students to develop and excel by utilising the traits or skills of their own.

Trainer Dr G Srinivas Rao, coordinator Dr T Sri Kumar and others were present.



Student reviewer Yuva Rani being honoured by Rev Fr Dr M Sagaya Raj in Vijayawada on Wednesday

Congrats

EENADU 19-09-2019

# పోరాడే ప్రజలు తగ్గితే అభివృద్ధికి విఘాతం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మానవత్వం అడుగులు తడపడితే క్రూరత్వం అడుగులు బలపడతాయని లయోలా కళాశాల రెక్టార్ ఫాదర్ పి.బాలశౌరి అన్నారు. కళాశాల ఫాదర్ గార్డైన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో చేతన్ భగత్ రచించిన 'మేకింగ్ ఇండియా ఆసమ్' అనే పుస్తక సమీక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ దేశంలో సరైన అంశాలతో పోరాడే ప్రజానీకం తగ్గడంతోనే అభివృద్ధి కుంటుపడిందన్నారు. పుస్తకాన్ని సమీక్ష చేసిన డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థి కె.రామకృష్ణ తన సమీక్షలో 80 శాతానికి పైగా ప్రజానీకం స్వార్థపర తత్వంతో సొంత ప్రయోజనాలకు పనిచేస్తుంటారని, కేవలం 4 శాతం ప్రజానీకం మాత్రమే ఆశావాదం దృక్పథంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు, పుస్తక సమన్వయకర్త తుమ్మల శ్రీకుమార్ ప్రసంగించగా పుస్తకానికి మెంటర్‌గా మైక్రోబయాలజీ విభాగాధిపతి కె.బాలచంద్ర వ్యవహరించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, రెక్టార్ బాలశౌరి తదితరులు

* ఈనాడు : 19.11.2019 *

# వర్సిటీ వెస్ట్ జోన్ క్రికెట్ విజేత కేబీఎన్

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణా వర్సిటీ వెస్ట్ జోన్ అంతర్ కళాశాలల పురుషుల క్రికెట్ టోర్నీలో కేబీఎన్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన నలంద జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 24 ఓవర్లలో 128 పరుగులకు ఆలౌటైంది. జట్టులో దుట్టా ఉత్తమ్‌సాయి (51) రాణించగా. . ప్రత్యర్థి బౌలర్లు అలెన్ డొమినిక్ విల్సన్ (5/9), సీహెచ్ సూర్యకుమార్ (2/14) మెరిశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కేబీఎన్ కళాశాల జట్టు 25.1 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేదించింది.



సీహెచ్ సూర్యకుమార్ (80 నాటౌట్)



అలెన్ డొమినిక్ విల్సన్ (5/9)

జట్టులో సీహెచ్ సూర్యకుమార్ (80 నాటౌట్; 72 బంతులు, 62, 47), పృథ్వీ (12) రాణించారు. ప్రత్యర్థి బౌలర్లు శ్రీను, వర్ధన్, శివలు రెండేసి వికెట్లు కూల్చారు. తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ కళాశాల జట్టు రెండు వికెట్ల తేడాతో ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఎస్సారార్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 30 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పీబీ సిద్ధార్థ జట్టు 26.1 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

# ఆధిక్యంలో లయోలా, వికాస్ జట్లు

## వర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల బాస్కెట్‌బాల్ పోటీలు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో తొలిరోజు సోమవారం ఆతిథ్య ఆంధ్రా లయోలా కళాశాల జట్టు 31-4 స్కోర్ తేడాతో నోబుల్ కళాశాల (మచిలీపట్నం)పై, కేబీఎన్ కళాశాల జట్టు 30-12 తేడాతో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలపై, డీఏఆర్ కళాశాల (నూజివీడు) జట్టు 45-22తో ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై విజయం సాధించి లీగ్ దశలో ప్రవేశించగా.. వికాస్ వ్యాయామ విద్య కళాశాల జట్టు నేరుగా లీగ్‌కు అర్హత సాధించింది. లీగ్ దశలో ఆతిథ్య లయోలా జట్టు 63-44 స్కోర్ తేడాతో డీఏఆర్ కళాశాలపై, వికాస్ వ్యాయామ విద్య కళాశాల జట్టు 36-18 స్కోర్ తేడాతో కేబీఎన్ కళాశాలపై గెలుపొంది ముందంజ వేశాయి. తొలుత కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ ముఖ్యఅతిథిగా హాజరై బంతిని బాస్కెట్‌లో వేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్క్యూర్, వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి జేవీ నాగేంద్రప్రసాద్, పలు కళాశాలల వ్యాయామవిద్య అధ్యాపకులు పాల్గొన్నారు.



బంతిని బాస్కెట్‌లో వేసి పోటీలను ప్రారంభిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్

ఈనాడు 19.11.2019

# ప్రకృతిని కాపాడాలి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ బి.శివకుమారి, డాక్టర్ జి.శ్యామల, తదితరులు

**విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే:** కాలుష్యం లేని ప్రకృతే లక్ష్యంగా అందరూ కృషిచేయాలని డాక్టర్ బి. శివకుమారి అన్నారు. సోమవారం ఆంధ్రలయోలా ఇంజినీరింగ్ కళాశాలలో కెనడా రచయిత్రి మార్గరేట్ ఎట్‌ఉడ్ జయంతి సందర్భంగా మూవింగ్ టూవార్డ్స్ ఎకోలాజికల్ జస్టిస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ బి. శివకుమారి హాజరై మాట్లాడుతూ ప్రకృతిలో ఎలా కలిసి మెలసి జీవించాలో వివరించారు. పర్యావరణాన్ని కలుషితం చేయకుండా, మనమే కాపాడాలని విద్యార్థులకు వివరించారు. పూల మొక్కలను పట్టుకుని కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ జి. శ్యామల, ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ చిరంజీవి, ఆనందరావు, కళాశాల ప్రిన్సిపల్ డి. మహేష్ పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

**వర్క్‌షాపులో లయోల కాలేజీ వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ బి.శివకుమారి**



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, అధ్యాపకురాలు శివకుమారి, డాక్టర్ శ్యామల, పుస్తక రచయిత క్యాండీ

**విజయవాడ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి):** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో సహజ వనరులను దుర్వినియోగం చేస్తూ ప్రకృతి వినాశనానికి కారకులవుతున్నారని ఆంధ్రా లయోల కాలేజీ వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ బి.శివకుమారి ఆవేదన వ్యక్తం చేశారు.పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడిన కెనడా రచయిత్రి మార్గరెట్ అట్‌వుడ్ 80వ జన్మదినం సందర్భంగా ఆంధ్రా లయోల ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో సోమవారం 'మూవ్ టువార్డ్స్ ఎకొలాజికల్ జస్టిస్' అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. డాక్టర్ బి.శివకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రకృతితో కలిసి మెలిసి ఎలా జీవించాలో వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన డాక్టర్ జి.శ్యామల మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ఎవరికి వారు నడుం బిగించకపోతే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. కళాశాలలోని లిటరరీ క్లబ్, ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, అసిస్టెంట్ డైరెక్టర్స్ డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ఆనంద్, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ వి.వి.ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, లిటరరీ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ క్యాండీ డి కునా ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. కెనడా రచయిత్రి మార్గరెట్ అట్‌వుడ్ పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన కృషిని వివరిస్తూ డాక్టర్ క్యాండీ రాసిన పుస్తకాన్ని ఈ కార్యక్రమంలో అతిథులు ఆవిష్కరించారు. ఈ పుస్తకం ఆన్‌లైన్ పోర్టల్ అమెజాన్‌లో అందుబాటులో ఉందని తెలిపారు.

ఈ పుస్తకం అమ్మకాల ద్వారా ఏడాదికి రూ. 1.5 లక్షల రాయల్టీ తనకు వస్తుందని, ఆ మొత్తాన్ని తమ కాలేజీ లోను, బయట పర్యావరణ పరిరక్షణపై నిర్వహించే కార్యక్రమాలకు వెచ్చిస్తానని పుస్తక రచయిత్రి డాక్టర్ క్యాండీ డి.కునా తెలిపారు. వర్క్‌షాపులో పాల్గొన్న అతిథులు, విద్యార్థులంతా మొక్కలను చేతబట్టుకుని పర్యావరణాన్ని పరిరక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఐటి విభాగం నుంచి ఆరు, సీఎస్ఈ విభాగం నుంచి ఆరు గ్రూపులు ఈ పోటీల్లో పాల్గొని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

-✓ ఆంధ్రజ్యోతి : 20.02.2020 ×



సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న రావూరి కిరణ్‌కుమార్

## లయోలాలో 'మనూస్-2020' ప్రారంభం

**విజయవాడ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) :** ఆంధ్ర లయోలా కాలేజీలో 'మనూస్-2020' పేరుతో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ అండ్ కల్చరల్ మీట్‌ను బుధవారం ప్రారంభించారు. బీబీఏ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రావూరి కిరణ్‌కుమార్ ప్రారంభించారు. నిష్ఠా సీఈవో ఐ.సుందర్ చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దాదాపు 40 కళాశాలల నుంచి ఎంబీఏ, బీబీఏ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొం టున్నారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర లయోలా కాలేజ్ ప్రిన్సిపాల్ జి.విక్టర్ ఇమ్మాన్యుయేల్, ఉపప్రధానోపాధ్యాయుడు ఎస్.మిచోయిర్, కళాశాల ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.జగదీశ్, విద్యార్థి సమన్వయకర్త బండి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయిస్తేనే విజయాలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** ఒత్తిడిని జయిస్తేనే విజయాలు సాకారమవుతాయని భారతీయ స్టాటస్టిక్స్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రావూరి కిరణ్ కుమార్ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల బీబీఏ విభాగం ఆధ్వర్యంలో 'మానూస్-2020' పేరిట రెండు రోజుల రాష్ట్ర స్థాయి పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు సాగితే ఉన్నత స్థితికి చేరుకోవచ్చన్నారు. ప్రస్తుతం మార్కెటింగ్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఆ దిశగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. నిష్ఠా ఎడ్యు విద్యా సంస్థ సీఈవో సుందర్ చైతన్య మాట్లాడుతూ..విద్యార్థి దశలో తమ ఆలోచనలకు పదును పెడితేనే ఆయా రంగాల్లో రాణించగలరన్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్‌లు మాట్లాడుతూ...కామర్స్ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తున్నాయని, డిగ్రీ స్థాయిలోనే వాటిపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం యంగ్ మేనేజర్, మార్కెట్ మేకర్స్, హెచ్‌ఆర్ ఈవెంట్, ఫైనాన్స్, స్టాక్ మార్కెట్ అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. గురువారం చివరి రోజున బృంద నృత్యం, ట్రెజర్ హంట్, మిస్టర్ అండ్ మిస్ మానూస్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని సమన్వయకర్త జగదీష్ పేర్కొన్నారు. 40 బీబీఏ, ఎంబీఏ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు 20.02.2020

## విద్యార్థులు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలి

### స్టాటిస్టిక్స్ మినిస్ట్రీ డెప్యూటీ డైరెక్టర్ జనరల్ రావూరి కిరణ్‌కుమార్

గుణదల: విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ప్రణాళికాబద్ధంగా ఉంటే ఉన్నత జీవన విధానం అలవడుతుందని స్టాటిస్టిక్స్ మినిస్ట్రీ డెప్యూటీ డైరెక్టర్ జనరల్ రావూరి కిరణ్ కుమార్ అన్నారు. ఆంధ్రలయోల కళాశాల సెమినార్ హాల్‌లో బుధవారం మానస్-2020 కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగాలన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, కో ఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

* సాక్షి : 20.02.2020 ×

SAKSHI 20-08-2019

# స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న లయోల విద్యార్థులు

గుణదల (విజయవాడ తూర్పు): ప్రజలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛభారత్‌కు మద్దతు తెలియచేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు చేపట్టిన స్వచ్ఛతా పక్వాడా సైకిల్ ర్యాలీని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమం పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించే దిశగా సైకిల్ ర్యాలీ నిర్వహించడం శుభపరిణామమన్నారు. లయోల కళాశాల విజయవాడ నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ యాత్ర ఆంధ్రలోని పలు ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తూ సాగుతుందని తెలిపారు. వచ్చేనెల 20వ తేదీ నాటికి తెలంగాణలోని నల్గొండ జిల్లాకు చేరుకుంటుందన్నారు. సుమారు నెల రోజుల పాటు ప్రజలకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం జండా ఊపి ర్యాలీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్మీ అధికారులు పి.కుమార్, జితేంద్ర సింగ్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లక్ష్మీ నిరంజన రావు, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్ పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఎన్‌సీసీ కాకినాడ గ్రూప్‌నకు చెందిన ఆర్మీ విభాగం కేడెట్లు 'స్వచ్ఛత పక్వాడా' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆంధ్రా లయోల కళాశాల నుంచి తెలంగాణలోని నల్గొండకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, 17(ఎ) బెటాలియన్ అధికారి లెఫ్ట్‌నెంట్ కల్నల్ పి.కుమార్, 4(ఎ) మహిళల విభాగం అధికారి జితేంద్ర సింగ్, కళాశాల ఎన్‌సీసీ అధికారి ఎన్.లక్ష్మీ నిరంజన్‌లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. - **కరెన్సీనగర్, న్యూస్‌టుడే**

EENADU 20-08-2019

* Andhra Jyothi : 20.08.2019 *



సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎన్‌సీసీ ఆర్మీ విభాగం కమాండెంట్లు పి.కుమార్, లక్ష్మీనిరంజన్, జితేంద్ర సింగ్

# స్వచ్ఛభారత్‌పై చైతన్యానికి సైకిల్ ర్యాలీ

**గుణదల, ఆగస్టు 19:** స్వచ్ఛభారత్‌పై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు లయోల కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు నల్లగొండ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీని ఎన్‌సీసీ కమాండెంట్లు పి.కుమార్, లక్ష్మీనిరంజన్, జితేంద్రసింగ్ సోమవారం ప్రారంభించారు. స్వచ్ఛభారత్‌లో ఏపీని ప్రథమ స్థానంలో నిలపాలన్నదే ప్రధాన లక్ష్యంగా యువత పనిచేయాలని కమాండెంట్ పి.కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ర్యాలీలో లయోల ఎన్‌సీసీ క్యాడెట్లు 20 మంది పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాను యేల్ తెలిపారు. వీరంతా మంగళవారం నల్లగొండ చేరుకుంటారని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల్లోనూ స్వచ్ఛ భారత్‌పై పూర్తి అవగాహన అవసరమన్నారు. సమాజంలో ఏదైనా పెనుమార్పు తేవాలంటే అది యువతకే సాధ్యమని నిరూపించేందుకు స్వచ్ఛత పక్వాడా సైకిల్ ర్యాలీ ఎంతగానో దోహద పడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

ANDHRA PRABHA 20-09-2019

# జాతీయ స్థాయి పోటీల్లో లయోలా విద్యార్థిని ప్రతిభ



మేఘనను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

విజయవాడ స్పోర్ట్స్, సెప్టెంబర్ 19 (ప్రభ న్యూస్): ఈనెల 13 నుండి 18 వరకు ఐఐటి కాన్పూర్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇండియాన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్, ప్రొఫెసర్ హెచ్.సి వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్వేశిఖ జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రా లయోలా కళాశాలకు చెందిన టి.మేఘన 3వస్థానం పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మానియల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని మేఘనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మిల్క్ యర్.ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ జి.సహాయ భాస్కర్స్, ఫిజిక్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# కృష్ణా వర్సిటీ క్రాస్ కంట్రీ పోటీల్లో లయోలకు ద్వితీయ స్థానం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమన్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాలల క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ పోటీలలో నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ద్వితీయ స్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్‌విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. విజయం సాధించిన క్రీడాకారుల అభినందన సభ గురువారం కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ప్రతి ఏటా కృష్ణా వర్సిటీ అంతర కళాశాలల పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరచి పతకాలు సాధిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే వికాస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో లయోలా విద్యార్థులు బి.శ్రాంత్ కుమార్, జె.సతీష్, పి.రామాంజనేయరెడ్డి, జె.ప్రవీణ్‌కుమార్, పి.భాను సూర్య ప్రకాష్, ఎస్.కుమార్‌లు చక్కని ప్రతిభ కనపరచి పతకాలు సాధించారన్నారు. ఈసందర్భంగా ప్రతిభ కనపరచిన విద్యార్థులను, కళాశాల ఫిజికల్‌డైరెక్టర్ జె.వి. నాగేంద్ర ప్రసాద్‌ను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

ANDHRA PRABHA 20-09-2019

* ఈనాడు : 20.09.2019 *

# విద్యార్థినికి అభినందనలు



మేఘనను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ అధ్యాపకులు, ఐఐటీ కాన్పూర్ సంయుక్త ఆధ్వర్యంలో 'అన్వేషిక' ప్రయోగాత్మక పరీక్షను ఈ నెల 13 నుంచి 15 వరకు జాతీయ స్థాయిలో నిర్వహించారు. దేశం నుంచి 70 మంది విద్యార్థులు ఇందులో పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్ నుంచి లయోల కళాశాల విద్యార్థిని టి. మేఘన డిగ్రీ, పీజీ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా గురువారం మేఘనను కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సహాయ భాస్కరన్, సీహెచ్ శ్రీనివాసులు, అధ్యాపకులు అభినందించారు.

* HANS INDIA
20.09.2019 *

# ALC student wins 3rd place in Anveshika contest



Meghana being greeted by the ALC principal and faculty on securing third place in Anveshika

HANS NEWS SERVICE

**Vijayawada:** T Meghana from Andhra Loyola College (ALC) represented Andhra Pradesh and secured third place in the national-level competition on experimental skill test 'Anveshika' which was held at IIT Kanpur from September 13 to 15.

The competition was organised by Indian Association of Physics Teachers (IAPT), under the leadership of Prof HC Varma of IIT, Kanpur. About 70 students from across the country participated and Meghana stood at third position in both the Degree and PG category. The first two positions were bagged by students from Hyderabad and Punjab.

ALC principal Rev Fr Victor Emmanuel, vice-principal Rev Fr Melchior, HoD Dr G Sahaya Baskaran and the faculty of the college conveyed their greetings to Meghana on securing third place in the competition.

* విశాలాంధ్ర : 20.11.2019 *




# లయోలాకు బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రలయోలా కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న కృష్ణాయూనివర్సిటీ అంతర్ కళాశాల బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌ను ఆంధ్ర లయోలా కళాశాల ఆరు పాయింట్లతో కైవసం చేసుకుంది. 4 పాయింట్లతో వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ఎడ్యుకేషన్ నున్న కళాశాల ద్వితీయ స్థానంలో, 2 పాయింట్లతో నూజివీడు డి ఎ ఆర్ కళాశాల మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ సహాయరాజ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. కళాశాల వ్యాయామ విద్య విభాగాధిపతి నాగేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ మెల్ కియోర్ తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్రజ్యోతి: 20.11.2019 *

# లయోలలో కేక్ మిక్సింగ్




గుణదల, నవంబరు 19: క్రిస్మస్ వేడుకలకు నగర వాసులను సన్నద్ధం చేయడంలో భాగంగా కేక్ మిక్సింగ్ చేశామని ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. ఆంధ్ర లయోల కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్.. ఫుడ్ టెక్నాలజీ సంయుక్తంగా క్రిస్మస్ వేడుక పురస్కరించుకుని కళాశాల ల్యాబ్‌లో మంగళవారం కేక్ మిక్సింగ్ కార్యక్రమం చేపట్టారు. జీడిపప్పు, చెర్రీస్, బాదంపప్పు, ద్రాక్ష, డ్రైఫ్రూట్స్ ఆల్కహాలిక్ ద్రావణాలతో మిక్సింగ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ... మిక్సింగ్ చేసిన దాన్ని 45 రోజుల పాటు నిల్వ ఉంచి ఆ తర్వాత సెమీక్రిస్మస్ వేడుక రోజున కేక్‌గా తయారుచేసి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత విభాగాధిపతి మ్యాథ్యూస్ శ్రీరంగం, వైస్ ప్రిన్సిపాల్ మెల్కిమార్, స్పెస్‌కింగ్ చైర్మన్ డాక్టర్ ఆకాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కేక్.. తయారీ భేష్



క్రిస్మస్ కేక మిక్సింగ్ సెర్మనీలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

క్రిస్మస్... క్రీస్తు జననాన్ని అంతా ఓ పండుగలా చేసుకుని ఆనందించే శుభతరుణం. క్రిస్మస్ అంటేనే క్రిస్మస్ ట్రీ, స్టార్లు, క్యాండిల్స్, వింతకాంతులీనే లైట్లు, పశువులపాక ఇవన్నీ గుర్తొస్తాయి.. అయితే క్రిస్మస్ కేక ప్రత్యేకత వేరు.. ఆ శుభవేళ కేకలు కట్ చేసి బంధువులు, మిత్రులకు పంచి, వారి ఆనందంలో పాలు పంచుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యంగా రుచిలో విన్నగా ఉండేలా కేకను తయారు చేసేందుకు నెల రోజుల ముందుగా ఏర్పాట్లు చేసుకుంటారు. అలాంటి ఏర్పాట్లే విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో మంగళవారం జరిగాయి. క్రిస్మస్ పర్వదిన వేళ తమ వేడుకలకు అవసరమైన కేక తయారీకి వారంతా శ్రీకారం చుట్టారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, అధ్యాపకులు శ్రీరంగం, కో ఆర్డినేటర్ నరేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

* సాక్షి: 20.11.2019 *

ప్రజాశక్తి : 20.12.2019

ప్రజాశక్తి
తూర్పు
9
శుక్రవారం 20 డిసెంబర్ 2019



విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్

## లయోలాలో ఇన్ఫోసిస్ క్యాంపస్ ఇంటర్వ్యూలు

### 24 మందికి ఉపాధి అవకాశం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

ఇన్ఫోసిస్-ఉద్యోగ నియామకాలలో లయోలా నుండి 24 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు. రింగురోడ్డు వద్ద గల కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్ నందు గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ఫోసిస్‌సంస్థ వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలను నిర్వహించిందన్నారు. ఇందులో తమ విద్యార్థులు ఉపాధి అవకాశాలు లభించడం ఆనందంగా ఉందన్నారు. లయోలాలో అందిస్తున్న చక్కటి విద్యా విధానం, కమ్యూనికేషన్ విభాగం వల్ల తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

* ఈనాడు : 20.12.2019 *



డీన్ డాక్టర్ శ్రీకుమార్‌ను సన్మానిస్తున్న సీసీఎల్ఆర్ బృందం

## పరిశోధనలపై అవగాహన పెంపొందించాలి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** మెండలీన్ ఆవర్తన పట్టిక కనుగొని 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రా లయోలా కళాశాల పరిశోధన విభాగం(సీసీఎల్ఆర్) ఆధ్వర్యంలో మెండలీన్ లెక్చర్ పరంపర గురువారం మొదలైంది. ఈ సందర్భంగా సీసీఎల్ఆర్ డైరెక్టర్ డాక్టర్ బాల కరుణకుమార్ మాట్లాడుతూ భౌతిక, రసాయన, జీవశాస్త్ర, అంతరిక్ష, వ్యవసాయ రంగాల్లో పరిశోధన పరంగా వచ్చే మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఆయా రంగాల్లో వారు శాస్త్రవేత్తలు ఎదగడానికి కృషి చేయాలని కోరారు. కళాశాల డీన్ ఆఫ్ సైన్స్ డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా ప్రాథమిక పరిశోధనా రంగంలో 600కి పైగా పరిశోధన పత్రాలను ముద్రించి, దేశంలోనే అగ్రగామి విద్యాసంస్థగా లయోలా కళాశాల నిలిచిందన్నారు. భౌతిక శాఖ విభాగాధిపతి డాక్టర్ సహాయ భాస్కరన్, కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, పీజీ, యూజీ ఔత్సాహిక పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో విద్యార్థుల ప్రతిభ

కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : ఆంధ్రా లయోలా కళాశాల ఆవరణలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ స్టేట్ స్ట్రీట్ గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 44 మంది డిగ్రీ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, అధ్యాపకులు ఫ్రాన్సిస్ జేవియర్, సహాయ. బాస్కరన్, జీవీఆర్, నెహ్రూ, పూనమ్‌లు విద్యార్థులను అభినందించారు.

* ఈనాడు : 20.12.2019 *

× ఈనాడు: 20.12.2019 ×

## ఆంధ్రా లయోలా ఘన విజయం



ఉదయం జూనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో ఆంధ్రా లయోలా జూనియర్స్ కళాశాల జట్టు పది వికెట్ల తేడాతో పీఎస్‌సీ ఎంఆర్ పాలిటెక్నిక్ (కొత్తపేట)కళాశాల జట్టుపై గెలుపొందింది. టాస్ గెలిచిన ఆంధ్రా లయోలా జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత పది ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. జట్టులో బాలరెడ్డి (49 పరుగులు; 27 బంతులు; 2×6, 7×4), రంజన్ (34 పరుగులు; 30బంతులు; 1×6, 5×4) రాణించారు. 105 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పీఎస్‌సీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 68 పరుగులు మాత్రమే స్కోర్ చేసింది. ప్రత్యర్థి బౌలర్లు సందీప్ ఆరు పరుగులు ఇచ్చి మూడు వికెట్లు కూల్చగా.. కల్యాణ్, ధీరజ్ చెరో వికెట్ పడగొట్టారు.

## పరిశోధనలే ప్రగతికి సోపానం

గుణదల: విద్యార్థులు పాఠ్యాంశాలతోపాటు పరిశోధనలపై దృష్టి సారించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆంధ్రలయోల కళాశాల పరిశోధన వి. భాగం డైరెక్టర్ డాక్టర్ బాల కరుణాకర్ అన్నారు. కళాశాల ఆవరణల్లోని సెమినార్ హాలులో మాండలీవ్ లెక్చర్ పేరిట గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాండలీవ్ శాస్త్రవేత్త ఆవర్తన పట్టికను కనుగొని 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన పేరిట సదస్సు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు పరిశోధన రంగంలో వస్తున్న మార్పులు, పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠ్యాంశాలలో పట్టు సాధించడం ద్వారా ప్రయోగాలు సులువుగా చేయవచ్చని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు ప్రతిపాదించిన సిద్ధాంతాలను అవగతం చేసుకుని దృష్టి సారించాలన్నారు. ఆధునిక ప్రపంచంలో భౌతిక, రసాయన శాస్త్రాలకు అధిక ప్రాముఖ్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి సహాయభాస్కరన్ పాల్గొన్నారు.

* సాక్షి: 20.12.2019 *

## ఉద్యోగాలకు 44 మంది ఎంపిక

గుణదల: ప్రయివేటు సంస్థలు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో, తమ కళాశాలకు చెందిన 44 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆనందదాయకమని ఆంధ్రలయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. ఇటీవల కళాశాల ఆవరణలో హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ సంస్థలు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. పలు కళాశాలల నుంచి అనేక మంది విద్యార్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారన్నారు.

* సాక్షి: 20.12.2019 *

ANDHRA PRABHA 21-09-2019

# విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి చూపాలి



పరిశోధనల గురించి వివరిస్తున్న ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్

గుణదల, సెప్టెంబరు20(ప్రభన్యూస్) : విద్యార్థులు పరిశోధనల పట్ల ఆసక్తి చూపా లని ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. సెంటర్ ఫర్ కంటిన్యువల్ లెర్నింగ్ అండ్ రీసర్చ్ ఆధ్వర్యంలో గత 5రోజులుగా జరుగుతున్న కార్యశాల శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాల్గొన్నా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సహాయంతో పరిశోదనలు చేయడానికి నేడు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. పరిశోదనలతో పాటు కంప్యుటేషన్ స్కిల్స్ కూడా అలవర్చుకుంటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సొంతం అవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, కరస్పాం డెంట్ ఫాదర్ సహాయరాజ్, సెంటర్ ఫర్ కంటిన్యువల్ లెర్నింగ్ అండ్ రీసర్చ్ కార్య దర్శి డాక్టర్ బాల కరుణకుమార్, ఫాదర్ మెల్కియోర్, రసాయన విభాగాదిపతి వై.హనుమంతరావు, జి వి రమణ, అనీల, రాయప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణన నైపుణ్యాలతోనే బంగారు భవిష్యత్తు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు ప్రయోగ నైపుణ్యాలతో పాటుగా గణన (కాంప్యుటేషనల్) నైపుణ్యాలను అలవర్చుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. సెంటర్ ఫర్ కంటిన్యూస్ లెర్నింగ్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో కళాశాలలో 5 రోజుల 'కాంప్యుటేషనల్ అనాలసిస్' కార్యశాల శుక్రవారంతో ముగిసింది. కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశోధన పత్రాలు, ప్రయోగ ఫలితాలతో పాటుగా కాంప్యుటేషనల్ డేటా కూడా తోడైతే ఆ పరిశోధన పత్రం త్వరితగతిన ముద్రణకు అనుమతి పొందుతుందని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ్‌రాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, డాక్టర్ బాలకరుణ కుమార్, థామస్ రాజ్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.హనుమంతరావు పర్యవేక్షించారు.



కార్యశాల ముగింపు సమావేశానికి హాజరైన ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ తదితరులు

EENADU 21-09-2019

* ఆంధ్రప్రభ : 21.11.2019 *

## యువతకు ఆదర్శం మహాత్ముడు

గుణదల, నవంబర్ 20(ప్రభ న్యూస్) : మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని సత్యశోధన మహాత్మా గాంధీ ఆత్మకథ పుస్తక సమీక్ష ఫాదర్ గార్డెన్ లైబ్రరీ ఆంధ్రలయోలా కళాశాల లో బుధవారం సెమినార్ హాల్ లో పుస్తక సాహిత్య సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాదర్ పి. అనిల్ కుమార్, ఎస్ జె, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశం ఆత్మవంటిదని మహాత్మా జీవితం అని ఆయన అనుసరించిన సత్య అహింస మార్గాలే మనకు సిరోధార్యాం అని ఆయన అన్నారు. ఈ పుస్తకసమీక్షకు జి. లిల్లి మేరి, జువాలజీ అధ్యాపకురాలు మేంటర్‌గా వ్యవహరించారు. ఇంటర్ చరిత్ర విద్యార్థులందరితో సత్యశోదన పుస్తకాన్ని చదివించి ఈ సమీక్ష ప్రారంభించారు. మహాత్మ గాంధీ ఆత్మకథ పుస్తకాన్ని ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎన్. శ్రావణి సాహిత్య సమీక్ష చేస్తూ ఎక్కువ శాతం ప్రజానీకం స్వార్ధపర తత్వంతో సొంత ప్రయోజనాలకు పని చేస్తుంటారని కేవలం కొద్ది శాతం ప్రజానీకం మాత్రమే అశావాద దృక్పథంతో సమస్యల పరిష్కారానికి పని చేస్తుంటారని భారత దేశం గొప్పగా తాయారవ్వాలంటే మహాత్ములాంటి వ్యక్తిత్వం ఉన్న రాజకీయ నాయకులు కేవలం ఎన్నికల కోసమే రంగుల వాగ్దనాలే కాక నిజమైన పౌరుడిగా దేశ సేవ చేయాలన్నారు. మాతృభాష ప్రాధాన్యత పేరగకుండా దేశ సంస్కృతి వికసించదు. మహాత్మగాంధీ మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా, భరక్ ఓభామ వంటి ఎందరో నేతలకు స్ఫూర్తి ప్రధాతగా నిలవటానికి ఆయన సత్యసాధన ప్రయోగమే ఒక కారణమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా ఆర్ట్ అకాడమి కార్యదర్శి గాళ్ళ నారాయణరావు మాట్లాడుతూ 1921 గాంధీ విజయవాడ వచ్చి సందర్భంగా వాల్ల తాత నాయనమ్మ గాంధీ కి జాతీయ స్వాతంత్ర్య నిధికింద నిలువు దోపిడి ఇచ్చిన విధానాన్ని కస్తూర్బి, గాంధీకి సంఘర్షణ సమాజాన్ని మార్చి మహిళ సాధికారిత సాధించటానికి, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన విధానాన్ని తెలిపారు.




విద్యార్థినికి బహుమతి ప్రదానం చేస్తున్న ఫాదర్ పి.అనిల్ కుమార్

ఈ కార్యక్రమంలో డా. జిఏ ప్రసాదరావు, లైబ్రెరియన్ పాల్గొని జాతీయ పుస్తక వారోత్సవాల ముగింపులో మహాత్మ గాంధీ సత్యగ్రహ స్ఫూర్తితో గ్రంధాలయ ఉద్యమం కొనసాగాలని అన్నారు. డా. తుమ్మల శ్రీకుమార్ కోఆర్డినేటర్ భారత దేశంలో ప్రజలందరు ఒక్క తాటిపై రావటానికి గ్రామాలు ఆర్థిక వ్యవస్థకు పట్టు కొమ్మలుగా మారటానికి, దేశం స్వలంబన దిశగా ప్రయాణించటానికి ప్రజా స్వామ్య మనుగడకు, మహాత్మ గాంధీ స్ఫూర్తి అన్నారు.

## గాంధీ మార్గమే శిరోధార్యం




విద్యార్థినికి పుస్తకం అందజేస్తున్న వైస్ ప్రిన్సిపల్ అనిల్‌కుమార్

**పటమట, న్యూస్‌టుడే :** మహాత్మాగాంధీ అనుసరించిన సత్యం, అహింస మార్గాలే మనకు శిరోధార్యమని ఆంధ్ర లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అనిల్‌కుమార్ అన్నారు. మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకొని 'సత్యశోధన మహాత్మాగాంధీ' ఆత్మకథ పుస్తక సమీక్ష ఆంధ్ర లయోలా కళాశాలలోని ఫాదర్ గార్డెన్ లైబ్రరీలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అనంతరం మహాత్మాగాంధీ ఆత్మకథ పుస్తకాన్ని ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎన్. శ్రావణి సాహిత్య సమీక్ష చేసింది. మాతృభాష ప్రాధాన్యత పెరగకుండా దేశ సంస్కృతి వికసించదని వివరించింది. కార్యక్రమంలో ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ల నారాయణరావు, లైబ్రరియన్ డాక్టర్ జీఏ ప్రసాదరావు, డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, జువాలజీ అధ్యాపకురాలు జి. లిల్లీ మేరి తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు : 21.11.2019 *

the pioneer
VIJAYAWADA | THURSDAY | NOVEMBER 21, 2019

# Follow Gandhi's ideals, people told

**PNS** ■ VIJAYAWADA

The life of Mahatma Gandhi is the soul of the country and his policies of non-violence and truth will ever serve as guiding principles for us, said Fr P Anil Kumar, SJ, Vice-Principal of Andhra Loyola College.

He was addressing a meeting organised on the college campus to review Gandhi's autobiography 'My experiments with truth' on Wednesday. Zoology lecturer at the college G Lily Mary coordinated the book review by students of the college.

N Sravani, a second year under-graduate student, said most of the people in society are selfish and only a few of them would rise above narrow-mindedness and think about the common good in an optimistic manner.



A student speaking on Gandhi at Andhra Loyola College in Vijayawada on Wednesday

"We should follow in the footsteps of Gandhi to find a lasting solution to problems plaguing the society," she felt.

She stressed the promotion of mother tongue to preserve the nation's culture and tradition. Great leaders like Martin Luther King, Nelson Mandela and Barak Obama were inspired by Gandhi's experiments with truth, she added. Chief guest of the programme Golla Narayana Rao, Secretary of the Andhra Arts Academy explained how the debates between Gandhi and his wife Kasturba Gandhi had paved the way for women's empowerment and emancipation of the untouchables.

* THE PIONEER : 21.11.2019 *

* [illegible]: 21.12.2019 *

# INVITED TALK : 21 - 12 - 2019

సంక్షిప్తం

## పోటీ పరీక్షల్లో విజయానికి ప్రణాళికలు అవసరం



వేగే మణి చైతన్యను సన్మానిస్తున్న పరుచూరి వేణుగోపాలరావు

గుణదల, డిసెంబరు 21: పోటీ పరీక్షలు రాసేవారికి చక్కని ప్రణాళిక అవసరమని నగర తూర్పు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వేగే మణిచైతన్య అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కళాశాల పూర్వ విద్యార్థి అయిన ఆయన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. పలు రంగాల్లో ఉన్న ఉపాధి అవకాశాలు వాటిని చేయకునే విధానాన్ని వివరించారు. ప్రాథమికంగా దిన పత్రికల ద్వారా వివిధ అంశాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. మౌఖిక పరీక్ష సమయంలో సహనం, అవగాహనతో అడిగిన ప్రశ్నలకు జాగ్రత్తగా సమాధానాలు ఇవ్వాలన్నారు. పోటీ పరిక్షలకు ఎలా సిద్ధమవ్వాలో ముందుగా ప్రణాళికను ఎలా తయారు చేసుకోవాలో ఆయన సూచించారు. కళాశాల గణిత విభాగం అధిపతి పరుచూరి వేణుగోపాలరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పాదర్ మిల్కియార్ సన్మానించారు.

ఆంధ్రజ్యోతి ABN Sun, 22 D https://e

## ఉపాధి అవకాశాలపై అవగాహన



సబ్‌రిజిస్ట్రార్ మణి చైతన్యకు జ్ఞాపిక అందజేస్తున్న ఫాదర్ మెల్కియోర్

గుణదల: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని విజయవాడ ఈస్ట్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వేగే మణిచైతన్య అన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్ర లయోల కళాశాలలో ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ మణిచైతన్య మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలన్నారు. విద్యతో పాటు పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పట్టుదలతో ప్రణాళికా బద్ధంగా చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యావిధానంలో మార్కులే పరమావధిగా మారిందన్నారు. భవిష్యత్‌లో మంచి అవకాశాలను పొందాలనుకునే విద్యార్థులు మార్కులే కొలమానం కాకూడదని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్కియోర్, గణిత శాస్త్ర విభాగాధిపతి పరుచూరి వేణుగోపాలరావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 22 December 2019 https://epaper.sakshi.com/c/47

* ఈనాడు 21.12.2019 *

# కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలి




విద్యార్థికి పుస్తకాన్ని అందజేస్తున్న ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** పుస్తక సమీక్ష చేయాలంటే భాష, పరిశీలన, అధ్యయనం ఎంతో అవసరమని ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం రచించిన 'నా జీవన గమనం-కలల సాకారం' పుస్తకం సాహిత్య సమీక్ష శుక్రవారం కళాశాల ఫాదర్ గార్డెన్ లైబ్రరీ ఆధ్వర్యంలోజరిగింది. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కలాం బాల్యం, చదువు, గురువుగా, శాస్త్రవేత్తగా, దేశాధ్యక్షునిగా ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి కావాలని పేర్కొన్నారు. కళాశాల ద్వితీయ సంవత్సరం బీఏ విద్యార్థి టి.సుజిత్ పుస్తక సమీక్ష చేస్తూ కలాం భారత సైన్యాన్ని శక్తిమంతం చేయడానికి అగ్ని, పృథ్వీ, ఆకాష్, నాగ్ అనే క్షిపణులను రూపొందించి మిస్సైల్ మేన్‌గా మారారని, పోఖ్రాన్ అణు పరీక్షలతో దేశాన్ని అణు శక్తి సంపన్న జాబితాలో చేర్చారని చెప్పారు. గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.పి.ప్రసాదరావు, సమీక్ష సంఘం సమన్వయకర్త తుమ్మల శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపల్ శివరామ్, మెంటర్ ఐ.ప్రశాంతి పాల్గొన్నారు.

* ఈనాడు: 22.01.2020 *



పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న పూర్వవిద్యార్థులు

విజయవాడ

## ఆల్కా @ లయోలా




పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆల్కా సంఘం ప్రతినిధులు

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తొలినాళ్లలో విద్యావ్యాప్తికి బీజం పడింది బెజవాడలోనే. ఆంధ్రా లయోల కళాశాల పేరిట 1954లో విద్యాసంస్థను ఏర్పాటు చేశారు. అప్పట్లో ఎందరో ప్రముఖులు, విద్యావేత్తలు ఇక్కడ చదువుకున్నారు. 1979-80లో కళాశాల రజతోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులంతా కలసి ఆంధ్రా లయోల కాలేజ్ అల్యుమినై అసోసియేషన్ (ఆల్కా)గా ఏర్పడ్డారు. తొలుత రూ.50 లక్షలతో ఫాదర్ దేవయ్య ఆడిటోరియం నిర్మించారు. 2005లో కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థులు నిధులు కూడబెట్టి ఆల్కా స్కూల్ స్థాపించారు. దానికి ఫాదర్ ఢిక్‌మోరే వ్యవస్థాపక డైరెక్టరుగా నియమితులై, నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచిత ఆంగ్ల విద్యాబోధనే లక్ష్యంగా ఈ పాఠశాల నెలకొల్పారు. తొలుత కళాశాల, కళాదర్శిని ప్రాంగణాల్లో నిర్వహించిన పాఠశాలకు విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజ్‌గోపాల్ సొంత నిధులు రూ.25 లక్షలు, అమెరికాలోని పూర్వ విద్యార్థి రాజా కరణం రూ.25 వేల డాలర్లు, హరిశ్చంద్రప్రసాద్ రూ.5 లక్షలతో కళాశాల పడమర వైపున పాఠశాల నిర్మించారు. ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందివ్వడంతో పాటు పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల వేతనాలను పూర్వ విద్యార్థులే భరిస్తున్నారు. అలాగే గత ఏడాది మరో రూ.50 లక్షలతో మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టారు. పాఠశాల పదో వార్షికోత్సవం సందర్భంగా కేంద్రప్రభుత్వం ఆల్కా పాఠశాల పేరిట ప్రత్యేక పోస్టల్ కవర్‌ను విడుదల చేసింది. దీంతోపాటు పూర్వ విద్యార్థుల సంఘం పేరుతో రూ.75లక్షలు బ్యాంకులో ఫిక్స్‌డ్ చేసి పాఠశాల అభివృద్ధి, నిర్వహణకు వెచ్చిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో 185 మంది విద్యార్థులుండగా, ఏడో తరగతి వరకు ఉన్నతీకరించాలని యోచిస్తున్నారు. భవిష్యత్తులో ఆల్కా స్కూల్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పూర్వ విద్యార్థులంతా సమష్టిగా ఉంటామని ఆల్కా సంఘం అధ్యక్షుడు వై.హరిశ్చంద్రప్రసాద్, కార్యదర్శి మువ్వా శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శౌరి తెలిపారు.



ఆల్కా పాఠశాల భవనం

- న్యూస్‌టుడే, కరెన్సీనగర్ (విజయవాడ)

* ఈనాడు : 22-01-2020 *

# లయోలా పూర్వ విద్యార్థులకు అవార్డులు



ప్రతినిధుల నుంచి అవార్డు అందుకుంటున్న లయోలా ప్రతినిధులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఈ నెల 17, 18, 19 తేదీల్లో తిరుచ్చిలో జరిగిన జెస్యూట్ అల్యూమినై అసోసియేషన్ ఆఫ్ ఇండియా(జెఎఎ) జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఆంధ్రా లయోలా కళాశాల పూర్వ విద్యార్థులకు పలు అవార్డులు దక్కాయి. వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్కా స్కూల్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. 'సోషియల్ ఛాంపియన్ షిప్' అవార్డును కైవసం చేసుకుంది. 2017లో 'లయోలా రన్ ఫర్ అమరావతి' నిర్వహించినందుకు 'గ్లోరీ టు ది కాలేజ్' అవార్డు, జాతీయ స్థాయిలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో 50 మందికి పైగా లయోలా పూర్వ విద్యార్థులు హాజరైన సందర్భంగా 'గుడ్ మోరల్ సపోర్టు' అవార్డులు దక్కాయి. వీటిని ప్రస్తుత అల్కా స్కూల్ డైరెక్టర్ ఫాదర్ రెక్స్ ఏజింలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొత్తం 7 అవార్డులు ప్రకటిస్తే వాటిలో మూడు లయోలాకు వచ్చాయని చెప్పారు.

22-06-2019

Amaravati Express Expressway



*Students performing yogasanas on the occasion of International Yoga Day at the Andhra Loyola College in Vijayawada on Friday* | PRASANT MADUGULA

# Striking a mind-body balance

**Express Features**

ANDHRA Loyola College joined hands with *The New Indian Express* to celebrate the International Yoga Day in Vijayawada on Friday. The hour-long session was conducted by Sri Venkateswara Yoga Seva Kendram. Yogacharya Dr Iswara Reddy led the session in which he taught various yogasanas to 75 students.

Reddy, who has been teaching yoga for the past 10 years, also explained the benefits of each of the asanas that he and his team taught. Praramik Sadhana, Paadahastana, Trikonasan, Baddhapadmasanam, Padmasanam, Bhujangasanam, Tadasanam, Setu Bandha Sarvangasana, Vajrasanam and Pranayam were some of the asanas taught in the session.

"Vajrasanam is one the most beneficial asanas as it helps in the digestion of food. It is suggested that one should stay in the Vajrasanam pose for at least 10 to 15 minutes after having one's meal," said Reddy. He said that yoga helps in synchronising one's mind and heart, which is very important in order to lead a balanced life. Adding to it, principal Victor Immanuel said, "Yoga is not biased to any religion. In fact, it unifies all. One can attain good health and positive energy through yoga." He urged the students to perform yoga everyday to stay healthy, both mentally and physically.

"I go to the gym everyday. Today was the first time that I performed yogasanas and I must say that it was a very refreshing experience. I will try to perform these asanas everyday," said 17-year-old second-year Intermediate student Pawan Sungarapati.

* ఈనాడు : 22-10-2019 *

# పరిశోధన వైపు దృష్టిసారించేలా బోధన ఉండాలి



సావనీర్‌ను విడుదల చేస్తున్న అతిథులు

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్ టుడే:** విద్యార్థులను పరిశోధన రంగంలోకి మళ్లించే విధంగా బోధన సాగాలని ఆ బాధ్యత గురువులపై ఎంతో ఉందని అమెరికా సంయుక్త రాష్ట్రాల జాతీయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ ఆచార్యులు డాక్టర్ ఎస్.ఆర్.సుబ్రహ్మణ్య అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల భౌతిక, రసాయన, ఎలక్ట్రానిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణలపై అంతర్జాతీయ సదస్సు సోమవారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కఠోర శ్రమ, పట్టుదల, బాధ.. వంటివి లేకుండా ఎదుగుదల అసాధ్యమని చెప్పారు. బోధన, పరిశోధన రంగాల్లో మానవీయ కోణం చాలా అవసరమన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ విధానం పూర్తిగా మారనుందని, జీవిత కాలపు ఉద్యోగాలు ఉండవని తెలిపారు. కృష్ణా విశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య ఎంవీ బసవేశ్వర రావు మాట్లాడుతూ క్యాన్సర్ నివారణలో వాడే రసాయనిక అణువుల ఆవిష్కరణ, వైద్య రంగంలో వాటి ప్రాధాన్యాన్ని వివరించారు. తొలుత కళాశాల రెక్టార్ ఫాదర్ బాలశౌరి, ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్ సమక్షంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి సావనీర్‌ను ఆవిష్కరించారు. ఇంటర్నేషనల్ మల్టీ డిసిప్లీనరీ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ డి.రత్నాకర్, కళాశాల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# పరిశోధనలవైపు మరలేలా విద్యాబోధన..



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఆర్ సుబ్రహ్మణ్యం

**గుణదల, అక్టోబర్ 21(ప్రభ న్యూస్):** పరిశోధన రంగం వైపు మరలే విధంగా విద్యార్థులకు విద్యాబోధన చెయ్యాల్సిన బాధ్యత గురువులపై ఉందని ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపల్ రెవ. ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. సోమవారం కళాశాల భౌతిక ,రసాయన శాస్త్ర, ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. అమెరికా ప్రొఫెసర్ డా. ఎస్ ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శ్రమ, బాధ లేకుండా ఎదుగుదల అసాధ్యమని ప్రతి పనిలో ముఖ్యంగా బోధన, పరిశోధన రంగలలోమానవీయ కోణం చాలా అవసరం అని ఆవిష్కరణలు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార రంగం వారు నైతిక ధోరణి ఉండాలని, భవిష్యత్ లో ప్రస్తుతం ఉన్న ఉద్యోగ విధానం పూర్తిగా మారిపోతుందని ఇక జీవిత కాలపు ఉద్యోగాలు ఉండదని ఆయన అన్నారు. రెవ. ఫాదర్ బాలసౌరిరెక్టర్ రెవ. డా. యమ్ సహాయం రెవ డా. మిల్కియార్, జి. సహాయభాస్కరన్ , భాను, అంతర్జాతీయ సెమీనార్ పరిశోధకుల సమక్షంలో ఆవిష్కరించారు.

ఆంధ్రప్రభ
* 22-10-2019 *

* HANS INDIA : 22-10-2019 *

# JOB ROLES WILL CHANGE IN A DECADE: US PROFESSOR

HANS NEWS SERVICE



Dr SR Subramanya, Professor of Electronics, National University, San Diego, USA, lighting lamp at the inaugural of the two-day conference in Vijayawada on Monday

**Vijayawada:** The inaugural of the two-day international conference on 'Innovations in Physics, Electronics & Chemistry' began at Andhra Loyola College on Monday.

Dr SR Subramanya, professor of Electronics at National University, San Diego, USA was the chief guest at the inaugural programme.

He said that the education system must produce students with scientific temper and attitude for hard work. Merely providing everything like notes and study materials makes the students dull and fail to make them critical thinkers. The lecturers must be like facilitators and never replace the work of the students. Students must be encouraged to ask questions and that is very important for research.

Dr Subramanya also said that as the technology is moving fast no country is afford to be lacking. Today's job market is fast changing. In 10 years time most of the existing jobs will vanish and job roles are also going to be changed. With this scenario, preparing the students is very important and conferences such as this will help the lecturers come together and think differently and plan their curriculum.

Prof M Basaveswara Rao, the guest of honour also presented a plenary lecture. He shared his research work that enabled the discovery of new compounds that are very useful in cancer therapy. The chemical synthesis and innovative methods invented by their group were also well explained by him.

Fr Bala Showri, the Rector of Andhra Loyola Institutions, Fr Dr M Sagaya Raj, correspondent, ALC, Fr Victor Emmanuel, principal, Rev Fr Dr Melchior, vice-principal degree, Dr Ratnakar, chairman of the seminar and CEO, director (academics), IMRF, Dr G Srinivasa Rao, coordinator of IQAC, organising secretaries of this conference, Dr G Sahaya Baskaran HoD of Physics, Dr Y Hanumantha Rao HoD of Chemistry and Sri Balaji Bhanu, HoD of Electronics, delegates from different institutions, research scholars participated.

# Global conference gets under way at ALC

STAFF REPORTER
VIJAYAWADA

A two-day international conference on 'Innovations in Physics, Electronics & Chemistry' organised by Andhra Loyola College was inaugurated on the campus on Monday.

Professor of Electronics National University, San Diego, USA, S.R. Subramanya, who was the chief guest, said the education system must produce students with scientific temper and attitude for hard work. He also said lecturers must be like facilitators. Students must be encouraged to ask questions and that is very important for research. Father Bala Showri, Rector of Andhra Loyola Institutions, and Father M Sagaya Raj, Correspondent, ALC were present.

* THE HINDU : 22-10-2019 *

* సాక్షి : 23-01-2019 *

23-01-2019

# యువతలో చైతన్యం రావాలి

- సత్యం గురించి తెలుసుకోవాలి
- ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ కిషోర్



సదస్సులో మాట్లాడుతున్న లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్

లబ్బీపేట: యువత చైతన్యవంతులై సత్యం గురించి తెలుసుకునే ప్రయత్నం చేయాలని ఆంధ్రా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ జీపీ కిషోర్ అన్నారు. మాటిస్సోరి మహిళా కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశంలో 19,20 శతాబ్ధాలలో జరిగిన సామాజిక , సాంస్కృతిక పునరుజ్జీవనాలు ద్వారా జరిగిన చైతన్యం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ సాంకేతిక విలువలు పెరగడం వలన, వస్తు మార్పిడి విధానం ద్వారా ప్రపంచీకరణ వైపు అడుగులు వేసినట్లు తెలిపారు. ప్రవేట వ్యక్తులు రావడం ద్వారా సత్యం వైపు సమ్మిళతంగా మార్పు రావాలిన్న అవసరం ఉందన్నారు. మరో అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రశాఖ విభాగాధిపతి హెచ్ అర్జునరావు మాట్లాడుతూ ఐరోపా దేశాలలో 14,15, 16వ శతాబ్ధాల్లో వచ్చిన సామాజిక ఆర్థిక, రాజకీయ పునరుజ్జీవాల ద్వారా చైతన్యం వచ్చి, కొత్త రకాలైన ఇన్నోవేషన్స్ రావడానికి కారణాలైనట్లు తెలిపారు. అందులో ముఖ్యంగా ప్రింటింగ్ ప్రెస్, బల్బు, అచ్చు యంత్రం కనుగొనడం ద్వారా అనేక మార్పులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా లయోలా కళాశాల చరిత్ర అధ్యాపకులు మువ్వా శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామ్ సుందర్‌రాజు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ లక్ష్మి, అకడమిక్ కో ఆర్డినేటర్ రాధికానాయుడు, అరుణ, దయానిధి పాల్గొన్నారు.

* ఆంధ్రప్రభ : 23-01-2020 *

# సెల్ఫిస్ జీన్ పుస్తకంపై సమీక్ష



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఫాదర్ జియమ్ విక్టర్ ఇమ్మానియేల్ తదితరులు

**విజయవాడ** : ఆంధ్రలయోల కళాశాలలో సెమినార్ హాల్లో రిచర్డ్ డౌకిన్స్ రచించిన ది సెల్ఫిస్ జీన్ అనే పుస్తకం సాహిత్య సమీక్ష బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ జియమ్ విక్టర్ ఇమ్మానియేల్, ఎస్ఇ ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠ్యంశాలతో పాటు ప్రపంచ గతిని మార్చిన స్వార్థ జణ్యువు వంటి పుస్తకాలను సమీక్ష చేయాలంటే భాష, పరిశీలన, అధ్యాయనం అవసరమన్నారు. ఫాదర్ డాక్టర్ ఎస్.మెల్కియార్, ఎస్జె, వైస్ ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని సెల్ఫిస్ జీన్ అనే పుస్తకం ఈ భూమి మీద మనుషులు, జంతువులు, వక్షాలు ఇతర జీవరాసులు మనుగడ సాగించడానికి మూలమైనదన్నారు. ఎన్ఎ అనే జన్య యంత్రమే కారణమని ఈ జన్యువే ప్రవర్తనకు, మనుగడకు కారణమని అయన అన్నారు. సమీక్షకు డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు, డిన్ ఆఫ్ సెన్స్ మేంటర్‌గా వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన అటవి మంటల కారణంగా గత కొన్ని నెలలుగా నిరంతరం వినిపించే ఫెరింజన్ సెరన్ కొన్ని పక్షి జాతులు తమ సహజ కూతను మర్చిపోయి ఫెరింజన్ వలే శబ్దం చేయటం ఈ జన్యువు అనుకరణ ప్రభావంగా చెప్పవచ్చు. స్త్రీ, పురుష నిర్ధారనలో జన్యువుల పాత్ర ప్రధానమైనది. రిచర్డ్ డౌకిన్స్ రాసిన పుస్తకాన్ని తతియ సంవత్సరం బిఎస్‌సి విద్యార్థి ది.వివన్ సాయి కింద్ సాహిత్య సమీక్ష చేస్తూ చార్లస్ డార్విన్ పుస్తకం ఆరిజన్ ఆఫ్ స్పీసెస్ తరువాత ప్రపంచంలో అత్యంత అధరణ పొందిన పుస్తకం ది సెల్ఫిస్ జీన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీఎ ససాదరావు, లైబ్రేరియన్ పాల్గొని పరియావరణం, ఆహారం, జీవ సాంకేతిక విజ్ఞానం, అంతరీక్ష విషయాలపై పుస్తకాలు అనేకం లైబ్రెరిలో ఉన్నాయని, మారుతున్న కాలాన్ని అర్థం చేసుకోవటానికి ఈ రచనలు సహకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి మిత్రులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# పుస్తక సమీక్షకు అధ్యయనం కీలకం

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** ప్రపంచ గతిని మార్చిన 'స్వార్థ జన్యువు' వంటి పుస్తకాలను సమీక్ష చేయాలంటే భాష, పరిశీలన, అధ్యయనం ఎంతో అవసరమని లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. బుధవారం కళాశాలలో ఫాదర్ గార్డెన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో రిచర్డ్ డాకిన్స్ రచించిన 'ది సెల్ఫిష్ జెనే' పుస్తకంపై సాహిత్య సమీక్ష జరిగింది. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ పుస్తకం భూమిపై మనుషులు, జంతువులు, వృక్షాలు ఇతర జీవరాశుల మనుగడ సాగించడానికి మూల కారణమైన డీఎన్‌ఏ అనే జన్యు యంత్రమే కారణమని, ఈ జన్యువే ప్రవర్తనకు, మనుగడకు కారణమన్నారు. పుస్తక సమీక్షకు మెంటర్‌గా వ్యవహరించిన డీన్ ఆఫ్ సైన్స్ డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన అటవీ మంటల కారణంగా గత కొద్ది నెలలుగా నిరంతరం వినిపించే ఫైరింజన్ సైరన్ కారణంగా కొన్ని పక్షిజాతులు తమ సహజ కూతను మర్చిపోయి ఫైరింజన్ మాదిరిగా శబ్దం చేయడం ఈ జన్యువు అనుకరణ ప్రభావంగా చెప్పవచ్చన్నారు. కళాశాల బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి కె.పవన్ సాయి కిరణ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.ప్రసాదరావులు ప్రసంగించారు. సాహితీ మిత్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్ తదితరులు

* ఈనాడు : 23-01-2020 *

* ఆంధ్రప్రభ : 23.01.2020 *

# లయోలా కళాశాలలో బుక్‌షేర్‌పై వర్క్‌షాప్



సమావేశంలో మాట్లాడుతున్న డా.హోమియార్ యోబెడ్జీ

గుణదల, జనవరి 22(ప్రభ న్యూస్) : స్థానిక ఆంధ్రలయోలా కళాశాలలో హెప్ సన్, ఎనేబుల్ ఇండియా, బెంగుళూరు వారి ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు కోసం వర్క్ షాప్ ఆన్ బుకేషేర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మాన్యుయల్. ముఖ్య అతిథిగా న్యూఢిల్లీ నుండి విచ్చేసిన ఆసియా, ఆఫ్రికా ఖండాల అధ్యక్షులు డా. హోమియార్ యోబెడ్జీ మాట్లాడుతూ బుక్ షేక్ వెబ్ సెట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. దీనలో 7 లక్షల పై చిలుకు పుస్తకాలను పొందిపరిచామని, ప్రతి నెల 5 వేల క్రొత్త పుస్తకాలను అదనంగా జోడిస్తున్నామని తెలియజేశారు. బుక్ షేర్‌లో విద్యార్థులకు కావలసిన అన్ని పాఠ్యభాగ పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అంధులు వాలంటీర్స్ క న్నా టెక్నాలజీ మీద ఆధారపడాలని తెలియజేశారు. వాలంటీర్స్ తో మాట్లాడుతూ అంధులు తమ పనులు వారే స్వతహాగా చేసుకునే విధంగా వాలంటీర్స్ సహకారం అందించాలని చెప్పారు. విజువల్లీ ఛాలెంజ్‌డ్ విద్యార్థులకు ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మిల్కియార్, ఎనాబుల్ ఇండియా తరపున మొసెస్ చౌదరి, నవీన్, కళాశాల హెప్ సన్ కోఆర్డినేటర్ డా. సహాయ భాస్కర్, విజయమేరి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఫర్ బ్లైండ్ ప్రిన్సిపల్ సిస్టర్ అమల తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి డా. హోమియార్ మోబెడ్జీని ప్రిన్సిపల్ సత్కరించారు.

# సాంకేతికతలో పట్టు సాధించాలి



యోబెడ్జీని సత్కరిస్తున్న ఇమ్మాన్యుయేల్ తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** బుక్‌షేర్‌లో విద్యార్థులకు కావాల్సిన అన్ని పాఠ్య పుస్తకాలతోపాటు ఇతర పుస్తకాలను అందుబాటులో ఉంచామని బుక్‌షేర్ ఆసియా, ఆఫ్రికా ఖండాల అధ్యక్షుడు డాక్టర్ హోమియార్ యోబెడ్జీ అన్నారు. ఆంధ్రా లయోల కళాశాల హెప్సాన్ సంస్థ, బెంగ లూరు ఎనేబుల్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు కార్యశాలను బుధవారం కళాశాలలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆన్‌లైన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యశాలకు లయోల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, ఎనేబుల్ ఇండియా ప్రతినిధులు మోజెస్ చౌదరి, నవీన్, కళాశాల హెప్సాన్ సమన్వయకర్త డాక్టర్ సహాయ భాస్కరన్, విజయమేరీ అంధుల పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అమల, విద్యార్థులు పాల్గొన్నారు.

* ఈనాడు : 23.01.2020 *

సాక్షి: 23.02.2020

## బలహీనతలనే బలంగా మార్చుకోవాలి

ఎస్‌బీఐ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీమణి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీమణి

గుణదల: వికలాంగులు తమ శారీరక బలహీనతలను మానసిక ధైర్యంతో బలంగా మార్చుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ పి. శ్రీమణి అన్నారు. ఆంధ్రలయోల కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వికలాంగులకు ఉచితంగా లాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీమణి మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న విద్యార్థులు మనో ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. శారీరక బలహీనతను బలంగా మార్చుకుని ప్రతిభావంతులుగా ఎదగాలన్నారు. శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక పరిస్థితులను అధిగమించి కష్టించిన నాడే విద్యార్థులు అభివృద్ధి సాధిస్తారన్నారు. సంకల్పబలంతో ప్రణాళికా బద్ధంగా ముందుడుగేస్తే విజయం తథ్యమని తెలిపారు. అంగవైకల్యం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించి వారి భవిష్యత్ కోసం ఆంధ్రలయోల కళాశాల చేస్తున్న కృషిని అభినందించారు. తమవంతు సాయం చేసేందుకుగానూ లాప్‌టాప్‌లు, కంప్యూటర్ టేబుల్స్ వితరణ చేసినట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ శారీరక వైకల్యం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించే దిశగా స్టేట్ బ్యాంక్ చేస్తున్న సహాయ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సహాయభాస్కరన్, ఎస్‌బీఐ అధికారులు అరుణ్‌కుమార్, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

ఈనాడు: 23.02.2020

## 26, 27 తేదీల్లో ఎంబీఏ 'మాగ్నలైట్-2020' జాతీయ మీట్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న లయోలా పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, తదితరులు

**భారతీనగర్ (కరెన్సీనగర్), న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోలా కళాశాల పీజీ విభాగం ఎంబీఏ విద్యార్థుల 'మాగ్నలైట్-2020' మెగా ఈవెంట్ ఈ నెల 26, 27తేదీల్లో నిర్వహిస్తున్నట్లు పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో తెలిపారు. ఇందుకు సంబంధించి గోడపత్రికను శనివారం విడుదల చేశారు. దేశవ్యాప్తంగా వివిధ కళాశాలలు పాల్గొనే మీట్‌లో హెచ్‌ఆర్ ఈవెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, క్విజ్, యంగ్ బిజినెస్ టైకూన్ పోటీలు జరుగుతాయన్నారు. అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ పూనమ్, ఎంబీఏ విభాగాధిపతి ఎ. మాధురి పాల్గొన్నారు.

ఈనాడు : 23-06-2019


# ఉచితంగా రాత పుస్తకాల పంపిణీ



పుస్తకాలను పంపిణీ చేస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ విక్టరీ ఇమ్మాన్యుయేల్

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** మైత్రిక వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్రా లయోల కళాశాల విద్యార్థులకు శనివారం ఉచితంగా రాత పుస్తకాల పంపిణీ జరిగింది. కళాశాల ఫాదర్ గొర్డైన్ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఫాదర్ విక్టరీ ఇమ్మాన్యుయేల్ విచ్చేశారు. తొలుత కళాశాల గ్రంథాలయాధికారి డాక్టర్ జీఏ ప్రసాద్ రావు మాట్లాడుతూ గతంలో మైత్రిక సంస్థచే ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారని, ఈ ఏడాది 1600 మందికి నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నారన్నారు. మైత్రిక సంస్థ వ్యవస్థాపకులు అనుదీప్ నేతృత్వంలో తేజ్, గోవింద్, నవీన్, చందన్, పవన్, కార్తీక్‌లు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఇంటర్ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అనిల్, అక్టా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏవీ రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ




గుణదల,జూన్22(ప్రభ న్యూస్) : మైత్రిక ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లయోలా కళాశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి. యం విక్టర్ ఇమ్మానుయేల్ శనివారం పంపిణీ చేశారు.కళాశాల లైబ్రరీ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.విద్యార్థులు దీనిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.లైబ్రేరియన్ డాక్టర్ జి ఎ ప్రసాద్ రావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఇంటర్ పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను 1600 మంది విద్యార్థులకు పంపిణీ చేస్తూ విద్యార్థులకు సహకరిస్తున్న మైత్రిక సభ్యుల సేవా భావం అభినందనీయమన్నారు.మైత్రిక ఆర్గనైజేషన్ అధ్యక్షులు అనుదీప్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడంలో ఆనందం లభిస్తుందన్నారు. మైత్రిక సభ్యులకు ఇంటర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ అనిల్ ఎస్ జె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైత్రిక సభ్యులు ఇంద్ర వంశీ, శివ, తేజ్, గోవిందా, నవీన్, చందన, పవన్, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రభ : 23-06-2019

* ఈనాడు : 23-08-2019 *

# జానపదాలు.. సంస్కృతికి పట్టుగొమ్మలు



జానపద గాయకుడు గణపతిరావును సన్మానిస్తున్న లయోల యాజమాన్యం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రా లయోల కళాశాల ప్రాచ్య విభాగం ఆధ్వర్యంలో రేలారే రేలా ఫేం, టీవీ కళాకారుడు దామోదర గణపతిరావుచే ఏర్పాటు చేసిన జానపద గేయాలాపన కార్యక్రమం ఉద్రూతలూగించింది. ఏం పిల్లడో యెల్దాం వస్తావా.., మందులోడా ఓరి మాయలోడా...., చేను గడ్డు పిల్లా.. తదితర జానపద గేయాలను ఆలపించారు. గాయకులతో పాటుగా విద్యార్థులు లయబద్ధంగా నృత్యాలతో అలరించారు. జానపదాలు సంస్కృతికి పట్టుగొమ్మలని, అలాంటి కనుమరుగవుతున్న జానపద కళారూపాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ పేర్కొన్నారు. కార్యక్రమాన్ని తెలుగు శాఖాగ్రణి డాక్టర్ రెంటపల్లి రవీంద్ర బాస్, సంస్కృత శాఖాధిపతి డాక్టర్ శివరామ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గణపతిరావును సన్మానించారు.

VISALANDHRA 23-09-2019

## నేడు 'బోటనీ అండ్ బియాండ్' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ప్రతిష్ఠాత్మకమైన 'బోటనీ అండ్ బియాండ్' డిక్షనరీ ఆఫ్ ప్లాంట్‌సైన్సెస్ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈ నెల 23వ తేదీ సాయంత్రం 7 గంటలకు నగరంలోని హోటల్ నోవాటెల్‌లో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు దాసరి అరుణకుమారి, దాసరి అమరనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. దాసరి లక్ష్మణరావు రచించారని, నీల్‌కమల్ పబ్లికేషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ పుస్తక ప్రచురణ చేసిందన్నారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా, ప్రత్యేక అతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామ్‌జీ పాల్గొంటారన్నారు. అతిథులుగా వెలగపూడి సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.దివాకర్ బాబు, తిరుపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ డాక్టర్ టి.ఎస్. చంద్రశేఖర రావు, శ్రీసాయికృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.అప్పన్న, లయోలా కళాశాల బోటనీ విభాగాధిపతి డాక్టర్ టి.రోజ్‌మేరి పాల్గొంటారు.

## పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర సమాజం

### లయోల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్



లయోల కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్

గుణదల, సెప్టెంబరు 22: పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర, సమాజం స్థాపించ వచ్చని ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. ఆంధ్ర లయోల కళాశాల ఆవరణలో ఆదివారం గ్రీన్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన కళాశాల ఆవరణలో సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంతో పాటు మొక్కల పెంపకంపై యువత ఆసక్తి కనపర్చాలని కోరారు.

నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చి దిద్దాలని చెప్పారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గుగ్గెరాజు, గ్రీన్ క్రాస్ సొసైటీ కార్యదర్శి వర ప్రసాద్, డైరెక్టర్ మర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

SAKSHI 23-09-2019

# విద్యార్థులకు మొక్కలు పంపిణీ



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న కరస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్

గుణదల: ప్రతిఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని లయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్ పేర్కొన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గ్రీన్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవ తప్పిదాల కారణంగా పర్యావరణంలో కాలుష్యం పెరిగిపోతోందని చెప్పారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని చెప్పారు. గ్రీన్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని పలు కళాశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని వివరించారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా అన్నివర్గాల ప్రజలు విధిగా మొక్కలు నాటాలని కోరారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, గ్రీన్ క్రాస్ సొసైటీ సభ్యులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్కియోర్, గ్రీన్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ దుర్గారవి కుమార్ పాల్గొన్నారు.



లయోలా కళాశాలలో ప్రదర్శన

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** అసమానతలు, దోపిడీ, అత్యాచారాలు, అవినీతి లేని సమాజం కోసం నేటి యువత పాటుపడాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా శనివారం స్థానిక లయోలా కళాశాలలో విద్యార్థులచే మానవహారం, సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు తమ్ముల శ్రీకుమార్ మాట్లాడుతూ దేశభవిష్యత్తు నేటి యువత పైనే ఉందని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ శివరామ్, ప్రజానాట్య మండలి కార్యదర్శి అనిల్, ఐద్వా నగర కార్యదర్శి కె.శ్రీదేవి, కాజ సరోజ, అరుణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు భగవాన్, ఆర్.రవీంద్ర భాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

EENADU 22-09-2019

* ఈనాడు: 23.10.2019 *

# పరిశోధకులు, వైద్యుల సమన్వయంతోనే అద్భుతాలు

కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్ టుడే: ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేలాది ఔషధ మొక్కల్లో కేవలం 14శాతం మాత్రమే వివిధ వ్యాధుల నియంత్రణకు వినియోగిస్తున్నారని మలేషియాలోని లింకన్ విశ్వవిద్యాలయ మెడిసినల్ కెమిస్ట్రీ డైరెక్టర్ డాక్టర బాలె స్వామి అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల భౌతిక, రసాయన, ఎలక్ట్రానిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణలపై జరుగుతున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు మంగళవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరై బాలె స్వామి మాట్లాడుతూ ప్రతి దేశంలో స్థానికంగా దొరికే ఫలాలు, ఔషధ మొక్కలను గుర్తించే భౌతిక, రసాయన శాస్త్ర పరిశోధకులు, వైద్యులతో కలసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. ముఖ్యంగా మధుమేహం టైప్-1, టైప్-2 చికిత్సల్లో ఔషధ మొక్కలు పాత్ర మరువలేనదని చెప్పారు. బెంగళూరు గీతం విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆర్. వెంకట్‌నాథ్, వదోదరా ఎం.ఎస్. విశ్వవిద్యాలయ ఆచార్యులు కె.వి.ఆర్. మూర్తి , డాక్టర్ వై. గాంధీలు వివిధ అంశాలను వివరించారు. అనంతరం పరిశోధనా పత్రాలను వెల్లడించిన వారికి ప్రశంసా పత్రాలను ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, విభాగాధిపతులు అందజేశారు. ఇంటర్నేషనల్ మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ డి.రత్నాకర్, జి.శ్రీనివాసరావు, డాక్టర్ సహాయ భాస్కరన్, హనుమంతరావు, బాలాజీ భాను పర్యవేక్షించారు.



పరిశోధకులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న నిర్వాహకులు

# ఔషధ మొక్కల పాత్ర మరువలేనిది

గుణదల,అక్టోబరు22(ప్రభ న్యూస్) : వివిధ రోగాల చికిత్సలో ఔషద మొక్కల పాత్ర మరువలేనిది అని మలేషియా కు చెందిన లింకన్ విశ్వవిద్యాలయ రసాయన విభాగ డైరెక్టర్ డాక్టర్ బాలె స్వామి అన్నారు. ఆంద్ర లయోలా కళాశాల భౌతిక,రసాయన శాస్త్ర, ఎలక్ట్రానిక్స్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా నూతన ఆవిష్కరణలపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు మంగళవారం ముగిసింది. ఈ సదస్సులో పాల్గొన్న బాలెస్వామి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేల ఔషద మొక్కలలో కేవలం 14 శాతం మాత్రమే వివిధ అనారోగ్యాలకు మందులుగా ఉపయోగిస్తున్నారని అన్నారు.ప్రతి దేశంలో స్థానికంగా దొరికే ఫలాలు, మొక్కలు గుర్తించి భౌతిక,రసాయన శాస్త్ర పరిశోదకులతో కలసి పని చేసినప్పుడు అధ్బుత ఫలితాలు సృష్టించవచ్చున్నారు. ముఖ్యంగా మదుమేహం టైప్ 1, టైప్ 2 చికిత్సలో ఔషద మొక్కల పాత్ర అమోఘం అని అన్నారు.బెంగుళూరు గౌతం విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఆర్. వెంకటనాధ్ మాట్లాడుతూ కుందేటి కొమ్ము మొక్క కడుపు నొప్పి నివారణలో అద్భుతంగా పనిచేస్తుందన్నారు.ప్రొఫెసర్ కె వి ఆర్ మూర్తి కొత్త కాంతి దౌపాల ఆవిష్కరణ కు అవసరమైయ్యే ప్రతిదీప్తి పదార్థాలు,వాటి ప్రయోజనాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్, ఐఎంఆర్ ఎఫ్ ఛైర్మన్ డాక్టర్ రత్నాకర్,విబాగాదిపతులు డాక్టర్ వై. హనుమంతరావు, డాక్టర్ జి.సహాయ భాస్కరన్ పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో డా.బాలస్వామి

* ఆంధ్రప్రభ : 23.10.2019 *

* ఆంధ్ర ప్రభ : 23.11.2019 *

# ప్రణాళికాబద్ధమైన విద్యతోనే లక్ష్య సాధన

- రాష్ట్ర పెట్టుబడుల సలహాదారు మేకపాటి వెంకట్
- లయోలా కళాశాలలో సాంస్కృతిక ఉత్సవాలు



జ్యోతి ప్రజ్వలన గావిస్తున్న ఫాదర్ ఇమ్మాన్యుయేల్, వెంకట్




విద్యార్థినుల నృత్య ప్రదర్శన

గుణదల,నవంబరు22(ప్రభ న్యూస్) : ప్రణాళికా బద్దమైన విద్యాతోనే విద్యార్థులు లక్ష్యాన్ని సాధించగలరని రాష్ట్ర పెట్టుబడుల సలహాదారు మేకపాటి వెంకట్ పేర్కొన్నారు. ఆంధ్ర లయోలా కళాశాలలో 2019 సాంస్కృతిక ఉత్సవాలు కళాశాల క్రీడామైదానంలో శుక్రవారం అట్ట హాసంగా ప్రారంభమైనాయి.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్ మాట్లాడుతూ కష్టపడే వాళ్ళకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలి పారు.లయోలా కళాశాలలో తాను చదువుతున్నప్పుడు ఉన్న క్రమశిక్షణ ఎంతగానో ఉపయోగ పడిందన్నారు. ఆంగ్ల భాషలో పట్టు సాదిస్తే విదేశాల్లో చదువుకునే అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. సమయాన్నిసద్విని యోగం చేసుకోవడం, నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకోవడం, మొబైల్స్ తో జాగ్రత్తగా ఉండడం అభ్యుదయానికి కారణమన్నారు. కళాశాల సంచాలకులు రెవరెండ్ ఫాదర్ సయాగ రాజ్ మాట్లాడుతూ సాధనతోనే దేనినైనా సాదించగలమని తెలిపారు. కళాశాల ప్రాచార్యులు రెవ. ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ తరగతి గదుల్లో ఎలా చదవాలో, ఎలా రాయాలో నేర్చుకుంటారని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా వేదికపై ఎలా ఉండాలో, ఎలా ప్రవర్తించాలో నేర్చుకుంటారని తెలిపారు.కళాశాల డైరెక్టర్ రెవ. ఫా. బాలశౌరి మాట్లాడుతూ ప్రతిభ అనేది అందరికీ ఉంటుందని..దానిని సాదన చేసినప్పుడే రాణిస్తారని,అందరికీ పంచినప్పుడే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సోలో సాంగ్, సోలో డాన్స్, మైమ్, బృంద నృత్యాలు తదితతర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెవ.ఫా. మెల్కియోర్, డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ దయాకర్ , డాక్టర్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్ర జ్యోతి : 23.11.2019 *

# సమయస్ఫూర్తితో..

## లయోలలో స్ఫూర్తి-2019 ప్రారంభం





ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులు (ఇన్‌సెట్‌లో) ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

**పాయకాపురం, నవంబరు 22 :** ఉత్సాహాన్ని నింపిన సోలో డ్యాన్స్. ఉల్లాసాన్ని రేకెత్తించిన సోలో సింగింగ్.. ఆకట్టుకున్న మైమ్.. ఇలా ఒకటి కాదు.. అలరించే ఎన్నో కార్యక్రమాలతో లయోల కళాశాలలో 'స్ఫూర్తి-2019' సందడి చేసింది. విద్యార్థులు సమయస్ఫూర్తితో ఆలోచించి పోటీల్లో పాల్గొన్నారు. కాలేజీ ఫుట్‌బాల్ మైదానంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పెట్టుబడుల సలహాదారు మేకపాటి వెంకట్ మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకున్న తాను గర్వపడుతున్నానని, ఇక్కడ నేర్పిన క్రమశిక్షణ తనకెంతో ఉపయోగపడిందన్నారు. ప్రతి విద్యార్థి చదువుకుంటూనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, దాన్ని సాధించేందుకు అహర్నిశలు శ్రమించాలన్నారు. కష్టపడిన ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆంగ్లభాష నేర్చుకుని, తెలుగు భాషపై పట్టు సాధించాలన్నారు. దానివల్లే దేశ, విదేశాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని చెప్పారు. కళాశాల సంచాలకుడు రెవరెండ్ ఫాదర్ సగాయ రాజ్ మాట్లాడుతూ సాధన చేసినప్పుడు విజయం వరిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడారు. ముందుగా సోలో సింగింగ్, సోలో డ్యాన్స్, మైమ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు.

* ఈనాడు : 23.11.2019 *




విద్యార్థినుల మూకాభినయ ప్రదర్శన



ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

లక్ష్య సాధనతోనే

# ఉన్నత శిఖరాలు

## లయోలాలో 'స్ఫూర్తి-2కె19' సాంస్కృతిక పోటీలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, వాటి సాధనకు కృషిచేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల సలహాదారు మేకపాటి వెంకట్ అన్నారు. ఆంధ్ర లయోలా డిగ్రీ కళాశాలలో 'స్ఫూర్తి-2కె19' రెండు రోజుల సాంస్కృతిక ఉత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషను నేర్చుకుంటూ తెలుగు భాషలో పట్టు సాధించాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, చరవాణిలకు దూరంగా ఉంటూ మెరుగైన సమాజంలో భాగస్వాములు కావాలని సూచించారు. కళాశాల సంచాలకులు ఫాదర్ సగాయ రాజ్ మాట్లాడుతూ సాధనతో దేన్నయినా సాధించగలమని, ఇటువంటి వేదికల్లో వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోవాలని చెప్పారు. కళాశాల ప్రాచార్యులు ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్కియోర్, డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, దయాకర్, శివరామ్ పర్యవేక్షించారు. అనంతరం బృంద నృత్యాలు, మూకాభినయం, సోలో నృత్యం, రంగవల్లుల పోటీలు జరిగాయి.



కళాశాల ప్రాంగణంలో రంగవల్లుల పోటీలు

ఆంధ్రా లయోలాలో

# 2019 సాంస్కృతికోత్సవ్

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్**

నగరంలోని ఆంధ్ర లయోలా కళాశాలలో స్ఫూర్తి 2019 సాంస్కృతిక ఉత్సవాలు కళాశాలలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల సలహాదారు మేకపాటి వెంకట్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకున్నందుకు తాను గర్వపడుతున్నానన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ కళాశాలలో చదువుతున్నప్పుడు ఇక్కడ ఉన్న క్రమశిక్షణ తనకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. కష్టపడిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఆంగ్ల భాష నేర్చుకొని, తెలుగు భాషలో పట్టు సాధించాలని, దానివలన దేశ విదేశాల్లో చదువుకునే అవకాశాలు కలుగుతాయని అన్నారు. సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడం, ఒక లక్ష్యం కలిగి ఉండటం, మొబైల్స్‌తో జాగ్రత్తగా ఉండటం అభ్యుదయానికి కారణం అవుతాయని విద్యార్థులకు చెప్పారు. కళాశాల సంచాలకులు రెవరెండ్ ఫాదర్ సగాయ రాజ్ మాట్లాడుతూ సాధన చేసినప్పుడు దేనినైనా సాధించగలమని, ఈ వేదిక మీ సాధనకు ఒక అవకాశం కావాలని తెలియజేశారు. కళాశాల ప్రాచార్యులు రెవరెండ్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ తరగతి గదుల్లో ఎలా చదవాలో ఎలా రాయాలో నేర్చుకుంటారు కానీ ఈ వేదికపై ఎలా ఉండాలో ఎలా ప్రవర్తించాలో నేర్చుకుంటారు అన్నారు. కళాశాల డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ బాలశౌరి ప్రతిభ అనేది అందరికీ ఉంటుందని కానీ ఆ ప్రతిభను సాధన చేసినప్పుడే రాణిస్తుందని అది అందరికీ పంచినప్పుడే అందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోలో సింగిగ్, సోలో డాన్స్, మైమ్ పోటీలను నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ మెల్కియోర్, డాక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ దయాకర్, డాక్టర్ శివరాం పర్యవేక్షించారు.




డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు



ముగ్గుల పోటీల్లో విద్యార్థులు




నృత్యం చేస్తున్న విద్యార్థులు

* ప్రజాశక్తి : 23.11.2019 *

* ఈనాడు 24.02.2020 *

# అంగవైకల్యం బలహీనత కాదు... బలంగా మార్చుకోవాలి




అంధ విద్యార్థుల సౌకర్యాలకు చెక్కును అందజేస్తున్న ఎస్‌బీఐ ముఖ్యఅధికారి మణి పాల్వేశం

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే:** అంగవైకల్యం బలహీనత కాదని దానిని బలంగా మార్చుకోవాలని భారతీయ స్టేట్ బ్యాంక్ అమరావతి సర్కిల్ ముఖ్య అధికారి మణి పాల్వేశం అన్నారు. బ్యాంకు సామాజిక బాధ్యత కింద ఆంధ్రా లయోలా కళాశాలలో అంధ విద్యార్థులకు డిజిటల్ లిటరసీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మణి పాల్వేశం మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు సాయమందించడంలో బ్యాంకు ముందుంటుందన్నారు. 10 బల్లలు, 30 కుర్చీలు, 2 అల్మారాలు, 5 కంప్యూటర్ల కొనుగోలుకు రూ.4లక్షల చెక్కును కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ బ్యాంకు ప్రాంతీయ అధికారి అరుణ్ కుమార్ సాహి, హెప్సాన్ సమన్వయకర్త సహాయ భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి : 24.11.2019 *

## బాక్సింగ్ ఓవరాల్ చాంప్ 'ఆంధ్ర లయోల'



విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో కళాశాల యాజమాన్యం

విజయవాడ స్పోర్ట్స్: కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను ఆంధ్ర లయోల కళాశాల కైవసం చేసుకుంది. ఆంధ్ర లయోల కళాశాలలో ఆంధ్ర లయోల కళాశాలలో జరిగిన ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. 49 కేజీల లైట్‌ఫ్లై కేటగిరీలో జి.రామయ్య (శారద కళాశాల), ఎస్.వెంకట్ సుమంత్ (ఆంధ్ర లయోల కళాశాల), 52 కేజీల కేటగిరీలో ప్రభుచంద్ (ఆంధ్రలయోల), డి.మణికంఠ (శారద కళాశాల), బాంటమ్ వెయిట్ 57 కేజీల విభాగంలో కె.సింహాద్రి (నలంద), జగన్ మోహన్‌రావు (ఆంధ్ర లయోల), లైట్ వెయిట్ 63 కేజీల విభాగంలో జి.వెంకట దుర్గారావు (వికాస్ కళాశాల), దాసరి అవినాథ్ (ఆంధ్ర లయోల), మిడిల్ వెయిట్ 75 కేజీల విభాగంలో హోసన్న క్రాన్ (ఆంధ్ర లయోల), జేవీవీ సాయి (గౌతం డిగ్రీ), హెవీ వెయిట్ 91 కేజీల విభాగంలో బి.రత్నసింగ్ (ఆంధ్ర లయోల), పి.నిఖిల్ (వెస్టిన్ కళాశాల) వరుసగా మొదటి రెండు స్థానాల్లో నిలిచారు.

## ఆంధ్రా లయోలా జట్టు సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషుల బాక్సింగ్ పోటీల్లో ఆతిథ్య లయోలా కళాశాల జట్టు 27 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఏడు వెయిట్ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో ఆంధ్రా లయోలా కళాశాల జట్టు మూడు పసిడి, నాలుగు రజత పతకాలు సొంతం చేసుకొని ఆధిక్యంలో నిలిచింది. శనివారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలు బహూకరించారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, వర్సిటీ జట్టు ఎంపిక కమిటీ సభ్యులు ఫాదర్ మెల్క్యూర్, కృష్ణారెడ్డి, పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి, కళాశాల వ్యాయామ విద్యా అధ్యాపకుడు జేవీ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా ఈ పోటీలను శనివారం ఉదయం కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని బౌట్‌ను ప్రారంభించారు.



పతకాలు సాధించిన క్రీడాకారులతో ఫాదర్లు సహాయరాజ్, విక్టర్ ఇమ్మానియేల్, మెల్క్యూర్, కృష్ణారెడ్డి

* ఈనాడు : 24.11.2019 *

* ఆంధ్రజ్యోతి : 24.11.2019 *






## అదే స్ఫూర్తి

లయోల కళాశాలలో 'స్ఫూర్తి-2019' రెండో రోజైన శనివారం కూడా అంతే సందడిగా సాగింది. విద్యార్థులు కళారూపాలతో అదరగొట్టారు.

* సాక్షి: 24.11.2019 *

# విద్యావంతులే భావి భారత నిర్మాతలు

## వైఎస్సార్ సీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గౌతంరెడ్డి




మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు **పూనూరు గౌతంరెడ్డి**

గుణదల: విద్యావంతులైన యువకులే భావి భారత నిర్మాతలని, విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలగాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పూనూరు గౌతంరెడ్డి అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న స్ఫూర్తి-2019 కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సత్యశీలతతో మెలగాలన్నారు. విద్యావంతులైన యువతపైనే దేశ భవిత ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులంతా చక్కగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థి దశలోనే ప్రతిఒక్కరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్కియోర్, అధ్యాపకులు వీరయ్య చౌదరి, సహాయ భాస్కరన్, ఫ్రాన్సిస్ జేవీయర్, విద్యార్థులు పాల్గొన్నారు.

---

యపరిచారు.

# అదిరే.. అదిరే..



కోలాటం చేస్తున్న యువతులు



ఆకట్టుకున్న నృత్యం



కార్యక్రమాలను తిలకిస్తున్న విద్యార్థినులు



జానపద నృత్యం చేస్తున్న విద్యార్థిని

ఆంధ్ర లయోల డిగ్రీ కళాశాలలో 'స్ఫూర్తి-2కె19' పేరిట రెండు రోజులపాటు జరిగిన సాంస్కృతిక ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. విద్యార్థులు పలు నాటికలు, నృత్యాలు చేసి సందడి చేశారు.

– కరెన్సీనగర్, న్యూస్‌టుడే

## కనుల పండువగా లక్ష దీపార్చన

## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

Deccan chronicle 25/09/19

# ANDHRA LOYOLA COLLEGE

(AUTONOMOUS):: VIJAYAWADA - 520008
(A CATHOLIC CHRISTIAN MINORITY INSTITUTION)
Approved by AICTE and Affiliated to Krishna University
PHONE NO. 0866 - 2474902, www.andhraloyolacollege.ac.in

**MBA & MCA Spot Admission ICET 2019**

**Date: 28.09.2019**

Students who have not taken admission in any College in MBA & MCA I year and MCA lateral entry into second year/non-reporting/dropout/unfilled seats are informed to attend Spot Admission at this College at 3.00 pm on 28.09.2019 with all Original Certificates and 4 Photos.

Date:24-9-2019 CORRESPONDENT

# ANDHRA LOYOLA COLLEGE

VIJAYAWADA - 520 008 (A Christian Minority Institution)
Approved by AICTE and affiliated to Krishna University
Ph: 0866 - 2474902, www.andhraloyolacollege.ac.in

**NOTIFICATION FOR CATEGORY - B ADMISSIONS 2019-20**

Applications are invited for MBA and MCA/MCA Lateral entry to Second year Courses under NRI/Management Quota as per the guidelines in vogue. Hostel facilities are available on the campus for boys and girls.

| Course | Intake | Category-B Seats |
|---|---|---|
| MCA | 60 | 18 |
| MBA | 60 | 18 |

Application forms may be obtained from the college office from 9.30 AM to 4.30 PM on all working days or can be downloaded from the college website. The duly filled-in application forms should be submitted at the office on or before 28.09.2019. The cost of application is Rs.200/-. The eligibility admission and the fees will be as per the Govt. orders.

CORRESPONDENT

ప్రంట్ ఛానెల్ 25-09-2019


# ANDHRA LOYOLA COLLEGE

VIJAYAWADA - 520 008 (A Christian Minority Instituion)
Approved by AICTE and affiliated to Krishna University
Ph: 0866 - 2474902, www.andhraloyolacollege.ac.in

**NOTIFICATION FOR CATEGORY - B ADMISSIONS 2019-20**

Applications are invited for MBA and MCA/MCA Lateral entry to Second year Courses under NRI/Management Quota as per the guidelines in vogue. Hostel facilities are available on the campus for boys and girls.

| Course | Intake | Category-B Seats |
|---|---|---|
| MCA | 60 | 18 |
| MBA | 60 | 18 |

Application forms may be obtained from the college office from 9.30 AM to 4.30 PM on all working days or can be downloaded from the college website. The duly filled-in application forms should be submitted at the office on or before 28.09.2019. The cost of application is Rs.200/-. The eligibility admission and the fees will be as per the Govt. orders.

CORRESPONDENT

# ANDHRA LOYOLA COLLEGE

(AUTONOMOUS):: VIJAYAWADA - 520008
(A CATHOLIC CHRISTIAN MINORITY INSTITUTION)
Approved by AICTE and Affiliated to Krishna University
PHONE NO. 0866 - 2474902, www.andhraloyolacollege.ac.in

**MBA & MCA Spot Admission ICET 2019**

**Date: 28.09.2019**

Students who have not taken admission in any College in MBA & MCA I year and MCA lateral entry into second year/non-reporting/dropout/unfilled seats are informed to attend Spot Admission at this College at 3.00 pm on 28.09.2019 with all Original Certificates and 4 Photos.

Date:24-9-2019 CORRESPONDENT

× THE HANS INDIA : 25.11.2019 *

# AL College holds 'Sphoorthi-2019' fest

HANS NEWS SERVICE

**Vijayawada:** Noted advocate Dr P Goutham Reddy said that 'Only education can make the students great but not the material wealth.

Goutham Reddy was the chief guest at the valedictory programme 'Sphoorthi-2019', a literary and cultural festival of Andhra Loyola College held on the college premises on Saturday.

Speaking on the occasion, he said that educated youth can only bring changes in the country. Students must concentrate on studies and also have a goal to serve the country through the democratic system. Team work and planning makes you better and the things which you learn today will make you fit for living in a competitive world, he said. Later, the chief guest gave prizes to the winners of various competitions held at Sphoorti 2019.

College principal Father Victor Emmanuel, Rev Father Balashowri, Rev Fr Sahaya Raj, college staff and students were present.




Noted advocate P Goutham Reddy giving prizes to students at the Sphoorti-2019 at the ALC on Saturday

## ఘనంగా ఎన్‌సీసీ వేడుకలు

గుణదల: ఆంధ్ర లయోల కళాశాలలో 71వ ఎన్‌సీసీ దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్స్ క్యాడెట్లు జెండా వందనం చేసి లాంగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్‌సీసీ దినోత్సవ విశేషాలను ఆర్మీ కమాండెంట్‌లు క్యాడెట్లకు వివరించారు.ఎన్‌సీసీ లో క్రమశిక్షణతో మెలిగి మంచి ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు.

× సాక్షి : 25.11.2019 *

* ఆంధ్రజ్యోతి 26-01-2020 *

## క్షయను అంతమొందించేందుకు కృషి చేయాలి



టీబీ నివారణ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ ఇమ్మానుయేల్ తదితరులు

ప్రభుత్వాసుపత్రి, జనవరి 25: క్షయను సమాజం నుంచి పారదోలడానికి విద్యార్థులు నడుం బిగించాలని లయోల కళాశాల ప్రిన్సిపాల్ విక్టర్ ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. స్థానిక లయోల కళాశాల డిగ్రీ విద్యార్థులకు 'క్షయ నివారణ.. విద్యార్థుల బాధ్యత' అనే అంశంపై శనివారం జిల్లా క్షయ నివారణ సంస్థ, టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ గాలి ద్వారా ఒకరి నుంచి ఒకరికి సోకే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి లక్షణాలపై అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయడం వల్ల వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం టీబీ నివారించడం విద్యార్థుల బాధ్యత అనే కరపత్రాన్ని విడుదల చేశారు. ఉమామహేశ్వరరావు, కరస్పాండెంట్ సగయిరాజ్, హెచ్‌వోడీ రోజ్‌మేరీ, గంగాధర్, శివకుమార్, శంకర్ పాల్గొన్నారు.

## లయోలలో ఘనంగా స్పోర్ట్స్ డే



గుణదల (విజయవాడ తూర్పు): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని మాజీ ఐఏఎస్ అధికారి శంగవల్లి వెంకట్ పేర్కొన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో స్పోర్ట్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ఆసక్తి మేరకు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించాలన్నారు. విద్యార్థి దశలో క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ప్రణాళిక, నమ్మకంతో ఏ రంగంలో అయినా రాణించవచ్చని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సర్వసాధారణమని, ఈ రెండింటినీ స్వీకరించే దిశగా క్రీడాకారులు సిద్ధపడాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ విద్యార్థులను క్రీడల్లో మరింత ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన క్రీడా విన్యాసాలు ఆహూతులను అబ్బురపరిచాయి. తైక్వాండో, రన్నింగ్‌లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రైఫిల్ షూటింగ్, బాడీ బిల్డింగ్‌తో పాటు విద్యార్థులు నిర్వహించిన ఫైర్ జంపింగ్ ప్రధానాకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ మెల్కియోర్, అధ్యాపకులు సహాయభాస్కరన్, ఫ్రాన్సిస్ జేవియర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి: 26.01.2020 *



కరెన్సీనగర్: లయోలా కళాశాలలో ఎన్‌సీసీ అధికారులు, కేడెట్లతో అతిథులు

* ఈనాడు: 27.01.2020

* ఈనాడు: 26-02-2020 *

# అర్థశాస్త్రంతోనే మానవుని పురోగతి




ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన పీబీ సిద్ధార్థ విద్యార్థులకు ట్రోఫీ అందజేస్తున్న ఫాదర్ మిల్కీయోర్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: అర్థశాస్త్రం నిత్య జీవితంలో మానవునికి ఎంతో దగ్గరగా ఉంటుందని శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సంహతి-2020' పేరిట రాష్ట్ర స్థాయి ఫెస్ట్ మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన గద్దె మాట్లాడుతూ అర్థశాస్త్రం పుట్టుకకు పునాది కుటుంబమన్నారు. ఆదాయం, పొదుపు, దేశాభివృద్ధి వంటి అంశాలన్నీ దీనితోనే ముడిపడి ఉంటాయని చెప్పారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కష్టపడి చదివే మనస్తత్వం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ పాల్గొన్నారు. సంహతి సమన్వయకర్తలు జేబీ రాణి, సత్యవేదం, విద్యార్థి సమన్వయకర్తలు విజ్ఞ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ అంశాల్లో జరిగిన పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా పీబీ సిద్ధార్థ కళాశాల విద్యార్థులు నిలిచారు.

# సృజనను వెలికితీస్తేనే ఉన్నత స్థితి



విశాలక్ష్మిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనను వెలికితీస్తేనే ఉన్నత స్థితికి చేరతారని బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పల్లవి గంధాలికర్ అన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల కామర్స్ విభాగం విద్యార్థులకు నాలుగు రోజుల 'స్వరూప్ ట్రెనింగ్ ప్రోగ్రామ్' మంగళవారం ప్రారంభమైంది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవడం ద్వారానే లక్ష్యాలను చేరుకోగలరని చెప్పారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, ట్రైనర్ విశాలక్ష్మి, డాక్టర్ సహాయ భాస్కరన్ పర్యవేక్షించారు.

* ఈనాడు: 26-02-2020 *

ఆంధ్రజ్యోతి: 26-06-2019

# 'లయోల' కళాశాల విద్యార్థుల పాదయాత్ర



చిన్నారిపై అకృత్యానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని లయోల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కోరారు. హన్మకొండలో జరిగిన ఘటనను నిరసిస్తూ విద్యార్థులు పాదయాత్ర చేశారు. దేశంలో ఇలాంటి ఘటనలు జరగకుండా చట్టాలు కఠినతరం చేయాలని వారు నినాదాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్ (ఎస్‌జే), డాక్టర్ ఫాదర్ చిరంజీవి (ఎస్‌జే), డాక్టర్ ఫాదర్ ఆనంద్ (ఎస్‌జే), ప్రిన్సిపాల్ ఓ.మహేష్, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

-విజయవాడ

* ఈనాడు : 26.10.2019 *

# మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత



ముగింపు కార్యక్రమానికి వచ్చిన అతిథులతో సదస్సు నిర్వాహకులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** భాషా ఉన్మాదం దేశానికి ఎంతో ప్రమాదకరమని, మానవ సమస్యలను తీర్చలేని ఏ భాష అయినా మృతభాషగా మారుతుందని కెన్యా తర్కాన విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ జి. కుప్పురం అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల ప్రాచ్య భాషా పరిషత్, ఆంగ్ల, చరిత్ర, వాణిజ్య, ఆర్థిక, విజువల్ కమ్యునికేషన్, బీబీఏ విభాగాల 'విద్యా విధానాలు- ఆధునిక పోకడల'పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలోని భాషలన్నీ ప్రపంచ శాంతికి మూలమని, వాటిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని చెప్పారు. చెన్నై అన్నా విశ్వవిద్యాలయం డాక్టర్ గణపతి వెంకట సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ పర్యావరణ శుభ్రత కాదు భాషా శుభ్రత, ఆచార సంప్రదాయాల శుభ్రత పాటించాలన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం ఆచార్యులు డాక్టర్ ఎం.ఎన్.రాజేష్ మాట్లాడుతూ చరిత్ర మానవ మనుగడకు ఎంతో అవసరమని, కానీ అలాంటి చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించడం అవమానించడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ విధివిధానాలను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు అంజిరెడ్డి వివరించారు. అనంతరం అతిథులకు ధ్రువపత్రాలు, పరిశోధక పత్రాల సంపుటిని అందజేశారు. ఇంటర్నేషనల్ మల్టీ డిసిప్లీనరీ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ డి.రత్నాకర్, విభాగాధిపతులు ఆర్.రవీంద్ర బాస్, సీహెచ్ వీరయ్య చౌదరి, డాక్టర్ జీపీ ప్రసాదరావు, ఎస్.రంగబాబు, బేబీ రాణి, లూర్థురాజు, రవీంద్ర రాజు, షబానా బేగం పాల్గొన్నారు.

* ప్రజాశక్తి : 27-02-2020 *

2019-2020

# లయోలాలో ఆకట్టుకుంటున్న సైన్సు ప్రదర్శన



సైన్సు ప్రదర్శనలో నమూనాల గురించి వివరిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో సైన్సు ఎగ్జిబిషన్‌ను బుధవారం నిర్వహించారు. ఈప్రదర్శనలో కలాశాల బియస్సీ ఎలక్ట్రానిక్స్ తృతీయ సంవత్సరం విద్యార్థినీ. విద్యార్థులుసుమారు 19 రకాల వర్కింగ్ మోడల్స్ నమూనాలను ప్రదర్శనగా ఉంచారు. తొలుత ఈప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్‌ఫాదర్ ఎం.విక్టర్ ఇమ్మానుయేల్‌ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సు దినోత్సవం సందర్భంగా తమ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం సైన్సు ప్రదర్శన నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులు ఈఏడాది పెద్ద ఎత్తున వివిధ నమూనాలను ప్రదర్శనగా ఏర్పాటుచేశారని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో గల అవకాశాలు ఈవిభాగం పట్ల అవగాహన కల్పించేందుకు ఈప్రదర్శన ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బి.బాలాజీ మాట్లాడుతూ ఈప్రదర్శన ఈఏడాది హైలెట్‌గా తమ విద్యార్థులు ఏర్పాటుచేశారన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి ' ఆటోమేటిక్ కంట్రోల్ ఆఫ్ఇరిగేషన్ సిస్టమ్ అండ్ మానిటరింగ్ ఎన్విరాన్‌మెంటల్ పారామీటర్స్ ' అనే అంశంపై ఏర్పాటుచేశారన్నారు. ఇది వ్యవసాయ క్షేత్రంలో స్థితి గతులను తెలుసుకుని ఎప్పటికప్పుడు అంచనా వేసి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉందో లేదోనని ఎక్కడి నుండి అయినా ఎప్పుడైనా తెలుసుకునే విధంగా రూపొందించారన్నారు. అలాగే ' ఇండోర్ ఫార్మింగ్ ' మరో నమూనాను ఏర్పాటుచేశారన్నారు. దీని ద్వారా ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా అనుకూలమైన వాతావరణం ఏర్పాటుచేసి వ్యవసాయం చేసే విధానాన్ని ప్రదర్శనకు ఉంచారన్నారు ఇవి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే స్కూల్ పిల్లలుస్కూల్‌కు వెళ్లేటపుడు వారుస్కూల్ బస్సులో ప్రయాణిస్తున్న లేదా మరో ప్రదేశంలో నైనా ఉన్న వారి లోకేషన్ తల్లిదండ్రులు తెలుసుకునే విధంగా 'చైల్డ్ సెక్యూరిటీ సిస్టమ్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. మహిళల రక్షణకు సంబంధించి 'ఉమెన్‌సేఫ్టీ ఎంపవర్', మానవ రహిత పరిసరాలను లేదా అసాంఘిక చర్యలపై నిఘా ఉంచే 'స్మార్ట్ సుర్వేలియన్స్ రోబోట్' పై ఏర్పాటుచేసిన నమూనాలు ప్రదర్శన చూడటానికి వచ్చిన వారిని ఆకట్టుకుంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్ డాక్టర్‌యస్. విల్సోర్, తదితరులు పాల్గొన్నారు.

3

* ప్రజాశక్తి : 27-02-2020 *

# లయోలాలో ఆకట్టుకుంటున్న సైన్సు ప్రదర్శన




సైన్సు ప్రదర్శనలో నమూనాల గురించి వివరిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి – ఎడ్యుకేషన్

నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో సైన్సు ఎగ్జిబిషన్‌ను బుధవారం నిర్వహించారు. ఈప్రదర్శనలో కలాశాల బియస్సీ ఎలక్ట్రానిక్స్ తృతీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులుసుమారు 19 రకాల వర్కింగ్ మోడల్స్ నమూనాలను ప్రదర్శనగా ఉంచారు. తొలుత ఈప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ రెవరెంట్‌ఫాదర్ ఎం.విక్టర్ ఇమ్మానుయేల్‌ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్సు దినోత్సవం సందర్భంగా తమ కళాశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం సైన్సు ప్రదర్శన నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులు ఈఏడాది పెద్ద ఎత్తున వివిధ నమూనాలను ప్రదర్శనగా ఏర్పాటుచేశారని తెలిపారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో గల అవకాశాలు ఈవిభాగం పట్ల అవగాహన కల్పించేందుకు ఈప్రదర్శన ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి బి.బాలాజీ మాట్లాడుతూ ఈప్రదర్శన ఈఏడాది హైలెట్‌గా తమ విద్యార్థులు ఏర్పాటుచేశారన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి ' ఆటోమేటిక్ కంట్రోల్ ఆఫ్‌ఇరిగేషన్ సిస్టమ్ అండ్ మానిటరింగ్ ఎన్విరాన్‌మెంటల్ పారామీటర్స్ ' అనే అంశంపై ఏర్పాటుచేశారన్నారు. ఇది వ్యవసాయ క్షేత్రంలో స్థితి గతులను తెలుసుకుని ఎప్పటికపుడు అంచనా వేసి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ఉందో లేదోనని ఎక్కడి నుండి అయినా ఎప్పుడైనా తెలుసుకునే విధంగా రూపొందించారన్నారు. అలాగే ' ఇండోర్ ఫార్మింగ్ ' మరో నమూనాను ఏర్పాటుచేశారన్నారు. దీని ద్వారా ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా అనుకూలమైన వాతావరణం ఏర్పాటుచేసి వ్యవసాయం చేసే విధానాన్ని ప్రదర్శనకు ఉంచారన్నారు ఇవి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే స్కూల్ పిల్లలుస్కూల్‌కు వెళ్లేటపుడు వారుస్కూల్ బస్సులో ప్రయాణిస్తున్న లేదా ఘరో ప్రదేశంలో సైనా ఉన్న వారి లొకేషన్ తల్లిదండ్రులు తెలుసుకునే విధంగా 'చైల్డ్ సెక్యూరిటీ సిస్టమ్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. మహిళల రక్షణకు సంబంధించి 'ఉమెన్‌సేఫ్టీ ఎంపవర్', మానవ రహిత పరిసరాలను లేదా అసాంఘిక చర్యలపై నిఘా ఉంచే 'స్మార్ట్ సుర్వేలియన్స్ రోబోట్' పై ఏర్పాటుచేసిన నమూనాలు ప్రదర్శన చూడటానికి వచ్చిన వారిని ఆకట్టుకుంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెవరెంట్ ఫాదర్. డాక్టర్‌యస్. మిల్కోర్, తదితరులు పాల్గొన్నారు.

# 'లయోలా'లో వైజ్ఞానిక ప్రదర్శన



మెమెంటోలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ విక్టర్

గుణదల, ఫిబ్రవరి 26 (ప్రభ న్యూస్) : ఆంధ్రా లయోలా కళాశాలలో బుధ వారం డిగ్రీ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన విద్యార్థులచే సైన్సు ఎగ్జి బిషన్ కార్యక్రమం నిర్వహించారు. తృతీయ సంవత్సరం చదువుతున్న బిఎస్సీ ఎలక్ట్రానిక్స్, 38 విద్యార్థిని , విద్యార్థులు 19 రకాల వర్కింగ్ మోడల్స్ నమూనాలను ప్రదర్శ నకు ఉంచారన్నారు. ఈ ప్రదర్శన చూడటానికి వచ్చిన వారందరిని నమూనాలు ఎంతగానో ఆకట్టు క ున్నాయి. ఇంధులో వ్యవసాయా నికి సంబంధించిన నమూనాలు ఆటోమ్యాటిక్ కంట్రోల్ ఆఫ్ ఇరి గేషన్ సిస్టమ్ అండ్ మోనిటరింగ్ ఎన్విరాన్ మెంటల్ పెరామీటర్స్, వ్యవసాయ క్షేత్రం లో స్థితి గతులను తెలుసుకొని ఎప్పటికప్పుడు అం చనా వేసి వాతావరణం పరిస్థితుల క ు అనుకూలంగా ఉందో లేదోనని ఎక్కడినుంచి అయిన ఎప్పుడైనా తెలుసుకునేలా విద్యార్థులు రూపొం దించారు. అలాగే ఇన్ డోర్ ఫార్మింగ్ పేరుతో ఎటువంటి వాతావరణ పరిస్థితుల్లో అయిన అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేసే వ్యవ సాయం చేసే విధానాన్ని ప్రదర్శనకు ఉంచారు. ఇవి రైతులకు ఎంతగానో ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. టోల్‌గేట్ వద్ద నెంబర్ ప్లేట్ ఆధారిత వాహనాలు అనుమతి ఇవ్వడం లేదా అనుమతి నిరాకరణ విధానాన్ని స్మార్ట్ గేట్ సిస్టమ్ అనే నమూ నాను ప్రదర్శించారు. స్కూల్ పిల్లలు స్కూలుకు వెళ్ళేటప్పుడు వారు స్కూల్ బస్ లో ప్రయాణిస్తున్న లేదా మరి ఇతర ప్రదేశంలో నైనా ఉన్న వారి లోకేషన్ తల్లి దండ్రులకు తెలియజేసేలా చైల్డ్ సెక్యూరిటీ సి స్టమ్ అలాగే మహిళల రక్షణకు సంబంధించిన ఉమెన్ సెఫ్టీ ఇమ్పవర్స్ మానవ రహిత పరిసరాలను లేదా అసాంఘిక చర్యలపై నిఘా ఉంచే స్మార్ట్ సర్ వేయలేన్స్ రోబోట్ ఇంకా మరెన్నో నమూనాలు ప్రదర్వన చూడటానికి వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో పాల్గొన్న ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు తమను ప్రోత్సహించి సహకరించిన లెక్చరర్లు , కాలేజ్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలి పారు.

ఈ కార్యక్రమానికి విచ్చే సిన కాలేజ్ ప్రిన్సిపల్ రెవ. ఫాదర్ జి. ఎమ్ విక్టర్ ఎమ్మానుయెల్ యస్. జె, వైస్ ప్రిన్సిపల్ రెవ. ఫాదర్ డా. యస్ మిల్కోర్, యస్‌జె. ఈకార్యక్రమలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను వారి నైపుణ్యాలను వెలికితీసేలా సహకరించిన ఎలక్ట్రానిక్స్ విభాగా ధిపతి బి. బాలజీ భాను , ఎలక్ట్రానిక్స్ అద్యాపక బృందానికి వారు అభినందనలు తెలిపారు.

# ఆత్మ విశ్వాసం అవసరం

## బజాజ్ ఫిన్ జీఎం పల్లవిగాంధలికర్




గుణదల, ఫిబ్రవరి 26(ప్రభన్యూస్) : బజాజ్ ఫిన్‌సర్వ్ ఆంధ్ర లయోలా కళాశాలలో నిర్వహించిన మొదటి ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రాం బుధవారం తో ముగి సిందని ప్రిన్సిపల్ ఫాదర్ జి. విక్టర్ ఇమ్మాన్యుయెల్ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరయిన బజాజ్ ఫిన్ సర్వ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పల్లవి గాంధలికర్ మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం విజయా నికి మూలమని చెప్పారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో స్వీయ అవగాహన, ఆత్మస్థైర్యం నింపడానికి సహాయపడతాయన్నారు. శిక్షణాధికారిగా వచ్చిన విశాలాక్షి, విద్యార్థులకు ఇచ్చిన సందేశంలో భావోద్వేగం, ఆత్మవిశ్వాసం ద్వారా వృత్తి పరంగా స్థిరపడగలరని వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడగలుగుతారని చెప్పారు. బిబిఎ, బికాం, ఎంబిఎ చివర సంవత్సరం విద్యార్థులకు జరిగిన రెండు రోజులు వర్క్ షాప్ లో బజాజ్ ఫిన్ సర్వ్, ప్రైవేట్ లిమిటెడ్, ఉచిత సర్టిఫికేట్లు అంద జేశారు. ప్రిన్సిపాల్ మూడు బ్యాచ్ లకు ఉచిత కోర్ సర్టిఫికేట్లు , స్వరూప్ ట్రైనింగ్ సర్టిఫికేట్లు అంద జేశారు. కోర్డినేటర్ జి. సహాయ భాస్కరన్, వైస్ ప్రిన్సి పల్ ఫాదర్ మిల్కియోర్ విద్యార్థులు పాల్గొన్నారు.

* ఆంధ్ర ప్రభ : 27-02-2020 *

3

× ఈనాడు: 27.02.2020 ×

## ఆకట్టుకున్న ప్రదర్శనలు



నమూనాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ జీఎం విక్టర్ ఇమ్మాన్యుయేల్

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోలా కళాశాలలో డిగ్రీ ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులతో బుధవారం ఉదయం నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. బీఎస్సీ ఎలక్ట్రానిక్స్‌కు చెందిన 38 మంది విద్యార్థులు 19 రకాల వర్కింగ్ మోడల్స్‌ను రూపొందించి సృజన చాటారు. వీటిలో వ్యవసాయక్షేత్రంలో ఉపయోగపడే ప్రాజెక్టు, అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేసి వ్యవసాయం చేసే ఇండోర్ ఫార్మింగ్, స్మార్టు గేట్ సిస్టమ్ ద్వారా టోల్ వద్ద ప్లేట్ ఆధారిత వాహనాలకు అనుమతి ఇవ్వడం, రైల్వు సెక్యూరిటీ సిస్టమ్, స్మార్టు రోబోట్, మహిళల సంరక్షణకు చెందిన ఉమెన్ సేఫ్టీ ఎన్‌పవర్, ఇతర ప్రాజెక్టులు సాంకేతికతను చాటాయి. ప్రిన్సిపల్ ఫాదర్ జీఎం విక్టర్ ఇమ్మాన్యుయేల్, మెల్కోయ్యర్, బీ.బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

× ఈనాడు: 28-02-2020 ×

## ఎంచుకున్న రంగాల్లో నైపుణ్యం సాధించాలి




విజేతలకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** సరైన ప్రణాళిక, లక్ష్యాలు ఉంటేనే జీవితంలో ఉన్నత స్థితి సాకారం అవుతుందని ఆయుష్ హాస్పిటల్స్ డైరెక్టర్ కె.రాజశేఖర్ అన్నారు. ఆంధ్రా లయోలా పీజీ కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన 'మాగ్నలైట్-2020' పోటీలు గురువారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఎంచుకున్న రంగాల్లో నైపుణ్యం సాధించాలన్నారు. ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ ఇటువంటి సదస్సుల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించామని, స్నేహపూరిత వాతావరణంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారన్నారు. అనంతరం విజేతలకు నగదు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అతిథులు అందజేశారు. పోటీలను ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎ.మాధవి పర్యవేక్షించారు.

## సమయపాలన అవసరం




ముఖ్యఅతిథి షేక్ సలీంతో కళాశాల యాజమాన్యం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** విద్యార్థుల జీవితాల్లో సమయపాలన, వ్యక్తిత్వం, నిబద్ధత, క్రమశిక్షణ ఎంతో అవసరమని మెడిరిచ్ హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్ షేక్ సలీం అన్నారు. బుధవారం ఆంధ్ర లయోలా కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మాగ్నలైట్ 2కే20 జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలపై దృష్టి సారించాలని, అప్పుడే మంచి పరిపాలన అందించే వీలుంటుందని పేర్కొన్నారు. తొలుత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ్ రాజ్, పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ యాంజిలో పాల్గొని పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఫైనాన్స్, హెచ్ఆర్, మార్కెటింగ్, బిజినెస్ స్కిల్స్, యంగ్ మేనేజర్, మాగ్నలైట్ ప్రాథమిక స్థాయి పోటీలను నిర్వహించారు. గురువారం జరిగే ముగింపు వేడుకల్లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని కళాశాల కో-వైస్ ప్రిన్సిపల్ పూసం, ఎంబీఏ విభాగాధిపతి ఎ.మాధురిలు వివరించారు. వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

* ఈనాడు: 27-02-2020 *

3

* ఈనాడు : 27-06-2019 *

# బ్యాంకింగ్ బీమా రంగాల్లో ఉపాధి మెండు



ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రిన్సిపల్ ఫాదర్ ఇమ్మాన్యుయేల్, రాజశేఖర్‌రెడ్డి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** బ్యాంకింగ్, బీమా, ఫైనాన్స్ రంగాల్లో ఉపాధి అవకాశాలకు సంబంధించి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఎంతో అవసరమని లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టరీ ఇమ్మాన్యుయేల్ అన్నారు. బజాజ్ ఫైన్‌సర్వ్ లిమిటెడ్ సంస్థ లయోల కళాశాలతో బుధవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఉపాధి కావల్సిన 40 మంది బీకామ్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా 40 రోజుల పాటు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. విద్యార్థులకు ప్రధానంగా ఆంగ్ల భాషపై పట్టు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను రోజుకు మూడు గంటల పాటు కళాశాలలోనే అందిస్తారని చెప్పారు. అనంతరం రేర్ అకాడమీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, కామర్స్ విభాగాధిపతి వీరయ్య చౌదరి, నైపుణ్య విభాగం సమన్వయకర్త సహాయ భాస్కరన్, ఆక్టా ప్రధాన కార్యదర్శి ఏవీ రవికుమార్, జి. శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

* THE HANS INDIA : 28-06-2019 *

[2018 - 2019]

CAPITAL REGION

# Loyola College inks pact with Bajaj Finserv

HANS NEWS SERVICE

**Vijayawada:** Bajaj Finserv Ltd entered into a memorandum of understanding (MoU) with Andhra Loyola College (ALC) to offer Certificate Programme in Banking, Finance and Insurance (CPBFI) from this academic year.

The contents of the training include banking, insurance, communication skills, computer awareness and interview skills.

A guest lecture was organised for the final year B Com students of the college on Wednesday on the topic 'Skills for Success in the world of Banking'. The programme was organised by the Department of Commerce and Employability Skills Centre of Andhra Loyola College.

Ajay Sathe, Group Head, Customer Experience and CSR, Bajaj Finserv Limited, Mumbai, delivered a guest lecture and said a majority of the jobs in the industry require students who can communicate with customers and make the business move. He said that the need is simply who can communicate in simple sentences and the students need to concentrate on this aspect while studying, he emphasised.

The young graduates could be mounded as professional to meet the emerging needs of the business sector, he said.

Principal Rev Fr G M Victor Immanuel appreciated Ch Veeraiah Chowdary, Head of the Dept of Commerce and Dr G Sahaya Baskaran, co-ordinator of Employability Skills Centre for facilitating the MoU.

Rajasekhara Reddy, director, RARE Academy and Rev Fr S Melchior participated along with the staff and students of ALC.



Ajay Sathe of Bajaj Finserv Limited and ALC principal Rev Fr G M Victor Immanuel exchanging MoU copies

HANS INDIA 28-08-2019



Head of Department of Physics in Andhra Loyola College Rev Fr GM Victor Emmanuel speaking at the workshop on Tuesday

# Workshop on electricity at Loyola College

HANS NEWS SERVICE

Vijayawada: The Department of Physics of Andhra Loyola College on Tuesday organised a workshop on 'I love Electricity', an experimental demonstration of electricity and magnetism and its application in everyday life. The resource person U Lakshmana Suri, science promoter and executive member of Indian Association of Physics Teachers, demonstrated nearly 30 experiments on electromagnetic induction and its applications.

Rev Father G M Victor Emmanuel, Head of the Department Dr G Sahaya Bhaskaran, Dr T Sri Kumar and other Lecturers from Physics and Electronics Departments participated.

ANDHRA PRABHA 28-08-2019

# లయోలాలో సాహిత్య రచనపై సమీక్ష




విద్యార్థిని అభినందిస్తున్న ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్

గుణదల,ఆగస్టు 27(ప్రభన్యూస్) : నగరంలోని లయోలా కళాశాల ప్రాంగణంలో నెల నెలా జరిగే పుస్తక సమీక్షలలో భాగంగా మంగళవారం ఫాదర్ లైబ్రరీ ఆంధ్రలయోలా కళాశాల లో అనితా దేశాయ్ రచించిన ఫైర్ ఆన్ ది మైన్‌టెన్ అనే పుస్తకాన్ని పలువురు వక్తలు సమీక్షించారు. ఈ సాహిత్య గ్రంథ సమీక్ష కార్యక్రమం ఫాదర్ యమ్ విక్టర్ ఇమ్మాన్యుయెల్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాల్గొని భారత దేశంలో లింగ వివక్ష అతి పెద్ద సామాజిక రుగ్మత అన్నారు. కళాశాలల్లో విశ్వవిద్యాలయాలలో కూడా స్త్రీ, పురుష అసమానతలను రూపుమాపటానికి పలు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఒక స్త్రీ వాద పుస్తకాన్ని ఓ విద్యార్థిని అధ్యాపకురాలి సహాయంతో సమీక్ష చేయటం గర్వించదగినదని ఆయన అన్నారు. ఈ పుస్తక సమీక్ష కార్యక్రమంలోఆంగ్ల అధ్యాపకురాలు డా. ఎల్ సుభ మెంటర్ గా వ్యవహరించారు. అనితా దేశాయ్ స్త్రీ సమస్యల పట్ల గళమెత్తిన గొప్ప స్త్రీవాద రచయిత అని, భారత దేశ మహిళల కష్టనష్టాలను ప్రోదిచేసి వాటిని అక్షర రూపం ఇచ్చిన రచయితగా పేరు ప్రతిష్ఠలు గడించడంతో ఆమెకు పద్మభూషణ్ పాటు సహపలువిదేశీ పురస్కారాలు దక్కాయని ప్రశంసించారు. అనితా దేశాయ్ రాసిన పుస్తకాన్ని ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జె. సాయి సుష్మ సాహిత్య సమీక్ష చేస్తూ స్త్రీ పుట్టుకతో ఛానిసని తన సామర్థలపై అనుభూతులపై ఏవరికి సరైన అవగాహన లేక స్త్రీ శారీరక, మానసిక ఎదుగుదలకు సరైన వాతావరణం కానరాక నేటి స్త్రీ అనేక ఇబ్బందులు పడుతుందని, ఈ పురుష అధిక్య సమాజంలో స్త్రీ తన మనుగడ కొనసాగించాలంటే యావత్ సమాజం సానుకూల ధృక్పథంతో ఆలోచించినప్పుడు స్త్రీకి నిజమైన స్వాతంత్ర్యం అని ఈ బ్రతుకు పోరాటంలో తండ్రి తో బుట్టువుతో పాటు సమాజం సహకరిస్తే స్త్రీ విజేతగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డా. జివి ప్రసాదరావు, లైబ్రేరియన్ పాల్గొని గత 5 సంవత్సరాలలో స్త్రీపాటకులే ఉత్తమ లైబ్రరి యుజర్ అవార్డ్ తీసుకోటం తనకు సంతోషం కల్గించిందన్నారు.

EENADU 28-08-2019

# 'ఫైర్ఆన్‌దిమౌన్‌టైన్' పుస్తక సమీక్ష

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోల కళాశాల ఫాదర్ గొర్డైన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో అనితా దేశాయ్ రచించిన 'ఫైర్ ఆన్ ది మౌన్‌టైన్' పుస్తక సమీక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ దేశంలో లింగవివక్ష అతి పెద్ద సామాజిక రుగ్మతని, కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో స్త్రీ, పురుష అసమానతలను రూపుమాపేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని చెప్పారు. పుస్తకానికి మెంటర్‌గా వ్యవహరించిన డాక్టర్ ఎల్.సుభ మాట్లాడుతూ అనితా దేశాయ్ స్త్రీ సమస్యలపై గళమెత్తిన గొప్ప స్త్రీవాద రచయితని, దేశంలో స్త్రీల కష్టనష్టాలను చక్కగా రచించిన ఆమెకు పద్మభూషణ్‌తో పాటుగా పలు విదేశీ పురస్కారాలు దక్కాయన్నారు. అనంతరం పుస్తకాన్ని సమీక్ష చేసిన డిగ్రీ ద్వితీయ సంవత్సర విద్యార్థిని జె.సాయిసుష్మను ప్రిన్సిపల్ అభినందించారు. గత ఐదేళ్లలో స్త్రీ పాఠకులే ఉత్తమ లైబ్రరీ యూజర్ అవార్డులు తీసుకోవడం హర్షనీయమని గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు పేర్కొన్నారు. పుస్తక సమీక్ష సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, తదితరులు పాల్గొన్నారు.



సాయిసుష్మను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ ఇమ్మాన్యుయేల్ తదితరులు

### శక్తి వనరులపై కార్యశాల

కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'విద్యుత్ శక్తిపై నా ప్రేమ' అంశంపై మంగళవారం ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. రిసోర్సు పర్సన్ యు.లక్ష్మణ సూరి విద్యార్థులకు విద్యుత్ అయస్కాంత ప్రేరణ, ప్రయోజనాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రిన్సిపల్ ఫాదర్ ఇమ్మాన్యుయేల్, కళాశాల డీన్ ఆఫ్ సైన్స్ డాక్టర్ టి.శ్రీకుమార్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సహాయ భాస్కరన్ పర్యవేక్షించారు.

2019 - 2020

* ఈనాడు . 28-09-2019 *



Eenadu - 28/09/19

## నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు



ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థులు

[illegible]

28/9/19

2019 – 2020

* ఈనాడు . 28-09-2019 *

Samiksha 2019

Eenadu – 28/09/19

## నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు



ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డిని సత్కరిస్తున్న విద్యార్థులు

[illegible]

28/9/19

Women Cell

SAKSHI 29-08-2019

# తెలుగు భాష గొప్పదనం తెలుసుకోండి



సదస్సులో పాల్గొన్న అధ్యాపకులతో గుమ్మా సాంబశివరావు

గుణదల: తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకుని, తెలుగు తల్లి ఔన్నత్యాన్ని గుర్తించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సాహితీవేత్త, లయోల కళాశాల తెలుగు అధ్యాపకుడు గుమ్మా సాంబశివరావు అన్నారు. ఆంధ్ర లయోల కళాశాలలో బుధవారం 'తెలుగు భాష -మాధుర్యం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ భాషల్లో తెలుగు ఒక ప్రత్యేకమైన భాషగా అభివర్ణించారు. ఎంతో మంది కవులు, సంగీత కళాకారులు తెలుగు తల్లికి సేవ చేశారని పేర్కొన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవరాయలు ప్రస్తావించి తెలుగుపై ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. సంగీతానికి అనువైన భాషగా తెలుగు ప్రత్యేకతను సంతరించుకుందని చెప్పారు. ప్రాచీన భాషల్లో ఒకటిగా ఉండాల్సిన తెలుగు భాష ప్రస్తుతం అంతరించిపోయే భాషల జాబితాలో చేరటం విచారకరమన్నారు. ఇరవైయ్యారు ఆంగ్ల అక్షరాల ముందు యాభైయ్యారు తెలుగు అక్షరాలు తలవంచాల్సిన పరిస్థితి నెల్కొందని చమత్కరించారు. ఇంగ్లిష్ భాషను నేర్చుకోవచ్చు కానీ తెలుగు తల్లిని మరవకూడదని వివరించారు. ప్రస్తుతం వాడుక భాషలో సైతం ఆంగ్ల పదాలు దొర్లుతున్నాయని ఈ కారణంగా తెలుగు పదాలు మరుగున పడిపోతున్నాయని చెప్పారు. తెలుగు భాషకు పూర్వ వైభవం వచ్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవీంద్ర, శివరామ్, ధనలక్ష్మి, గణేష్ పాల్గొన్నారు.

# మాతృభాషను భావి తరాలకు అందించాలి



డాక్టర్ గుమ్మా సాంబశివరావుని సన్మానిస్తున్న అధ్యాపకులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే :** తెలుగు భాషా దినోత్సవాన్ని ఆంధ్రా లయోల కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సాహితీవేత్త, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత గుమ్మా సాంబశివరావు విచ్చేసి మాట్లాడారు. మాతృభాషా పునాదులపై ఎన్ని భాషలైన నేర్చుకోవచ్చున్నారు. సంగీతానికి అనుకూలమైన భాషలను లెక్కిస్తే మొదటి భాష తెలుగని తెలిపారు. లిపి పరంగా ముత్యాల్లాంటి అక్షరాలతో గుండ్రని ఆకారాలతో ఉన్న తెలుగు భాష ప్రపంచంలో రెండవదని తెలిపారు. తెలుగు భాషకు వ్యంగ్యం అదనపు ఆకర్షణ అని, ఎంత గంభీరమైన భావానైనా వ్యంగ్యంగా, హాస్యంగా చెప్పవచ్చని వివరించారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన భాషను మనం భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరానికుందన్నారు. అమ్మభాషను ఇంటి భాషగా వాడాలని తెలిపారు. అనంతరం ప్రాచ్యభాష అధ్యాపకులు సాంబశివరావుని సన్మానిం

గ్రంథాలయాధికారి ప్రసాదరావు, గోపాల రెడ్డి, కృపారావు, జోసెఫ్, ధనలక్ష్మీ, గణేష్, కె.శేఖర్, సుబ్బారావులు పాల్గొన్నారు.

EENADU 29-08-2019

# ALC holds workshop for BBA students

HANS NEWS SERVICE

Vijayawada: Identifying and developing the required skills for the industry among the students were the need of the hour, said Raja Dcruz, Senior Manager, Corporate Social Responsibility, Bajaj Finserv, Pune.

He was addressing the final year students of Commerce and BBA at the HR workshop organised by the Department of Commerce, Andhra Loyola College. Students of Commerce and BBA, who underwent the Certificate Programme in Banking, Finance and Insurance at ALC participated in the workshop.

A team consisting of Bhakti Shrike, HR Manager, Prachi Mane all from Bajaj Finserve, Pune enlightened the students on the methods of facing an interview boldly with self-confidence in governments and private and multinational companies competing with thousands of candidates. The team was also supported by Niranjan Kumar and PVR Chowdary from Bajaj Allianz Life Insurance Business team.

The group conducted interviews to all the participants and made an analysis of the strengths and weaknesses of each student.

They told the students to keep on practicing mock interviews. The areas of improvement in skills such as communication, subject knowledge and interpersonal skills were explained to them.

Principal Father Victor Emmanuel, Correspondent Father Dr Sahaya Raj, Vice-Principal Father Dr Melchior, Coordinators Dr NA Francis Xavier and Dr G Sahaya Bhaskaran were present on the occasion.



ALC students, management with representatives of Bajaj Finserv, Pune

* THE HANS INDIA : 29-11-2019 *

* ఈనాడు 29.11.2019 *

## లయోలాలో కార్యశాల




**కార్యశాలను ప్రారంభిస్తున్న సుబ్బారావు తదితరులు**

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థులకు ఆర్.ఎఫ్.యాంటినా డిజైన్ అంశంపై మూడు రోజుల కార్యశాల గురువారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం ఆచార్యులు డాక్టర్ సి.సుబ్బారావు హాజరై యాంటీనాల ఆవశ్యకత, హెచ్.ఎఫ్.ఎస్.ఎస్. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఏ విధంగా రూపొందించాలో విద్యార్థులకు వివరించారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్, ఈసీఈ విభాగాధిపతి ఎం.రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

* ఈనాడు : 30-01-2020 *

# భావోద్వేగాల 'భావన'

**లయోలా పీజీ విద్యార్థుల సాంస్కృతిక ఫెస్ట్**



ఆకట్టుకున్న నృత్యాలు



హాజరైన విద్యార్థులు

**కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే :** ఆంధ్రా లయోలా పీజీ కళాశాల ఆధ్వర్యంలో 'భావన-2020' పేరిటా సాంస్కృతిక పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమీషన్ సీఈవో ఆర్. మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ ఒక్కరిలో దాగున్న కళలను వెలికి తీయడానికి సాంస్కృతిక ఫెస్ట్‌లు దోహదపడతాయని అన్నారు. ప్రతిభను వెలికి తీసే వేదికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాటుగా తమ భావాలు, ఉద్వేగాలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ బీవీఎస్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఇతరులకు సాయపడాలనే తత్వంతోనే మెరుగైన సమాజం నిర్మితమవుతుందని తెలిపారు. అనంతరం బృంద నృత్యం, రంగోలీ, బృందగానం, మూకాభినయం పోటీలు నిర్వహించారు. గురువారం చివరి రోజున విచిత్ర వేషధారణ, మిస్టర్ అండ్ మిస్ భావన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని వైస్ ప్రిన్సిపల్(అకడమిక్) పూనమ్, భారతిలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, రెక్టార్ ఫాదర్ బాలశౌరి, కళాశాల పీజీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏజిం తదితరులు పాల్గొన్నారు.

# లయోలాలో ఘనంగా భావన 2కె20



భావన 2కె20 ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ ఇమ్మానుయేల్

**గుణదల,జనవరి29(ప్రభ న్యూస్) :** సంస్కృతుల కోసం ఐక్యత అనే ఇతి వృత్తం తో ఆంధ్ర లయోలా కళాశాలలో విద్యార్థులకు భావన 2కె 20 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ఇమ్మానుయేల్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఆఫ్ స్టేజ్, ఆన్ స్టేజ్, కోల్లెజ్, మెహందీ, రంగోలీ, ఫ్లవర్ అరేంజ్మెంట్, హెయిర్ స్టయిల్, బెస్ట్ వేస్ట్ ఫ్రూట్ కార్వింగ్, సోలో అండ్ గ్రూప్ సింగింగ్, మైమ్, ఫ్యాషన్ షో, మిస్టర్ అండ్ మిస్ భావన తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.రంగోలీ లో విద్యార్థులు వేసిన ముగ్గులు, వివిధ వేషదారణలతో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్రప్రభ : 30-01-2020 *

* THE HINDU 30.01.2020

# Cultural fest off to a colourful start

## Students showcase skills on the first day of 'Bhavana' at Loyola





**Gala time:** P.G. Students of Andhra Loyola College performing during the annual cultural festival, in Vijayawada on Wednesday. ▪V. RAJU

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

Every individual has some hidden talent and cultural festivals conducted by colleges give students a perfect platform to hone and showcase their skills, according to Director and CEO of Andhra Pradesh Creativity and Cultural Commission Regulla Mallikarjuna Rao.

Addressing the inaugural of Bhavana-2K20, organised by the post-graduation section of Andhra Loyola College, Mr. Rao shared his own experience of how, while studying in a private college, he created a platform for the students interested in cultural activities to showcase their skills. He said these co-curricular activities were imperative for development of a rounded personality.

B.V.S. Kumar, Chairman of Andhra Pradesh State Child Welfare Committee, Krishna district, said a sense of social commitment should be inculcated in students and exhorted the young learners to contribute their mite for creation of a society where both boys and girls enjoy equal status. Help to the needy at the grassroot level was yet another focus area, he said.

The two-day annual festival comprises competitions in collage-making, mehendi, rangoli, flower arrangement, quiz, best from waste, fruit carving, solo and group singing, mime, fashion show and Mr. and Miss Bhavana.

### Colourful patterns

The college ground was speckled with colourful rangoli patterns wherein students depicted themes ranging from communal and religious harmony to the need to protect the environment. There were parallel sessions of competitions in songs, dance and other exciting activities that kept the visitors regaled.

ALC Rector Fr. P. Bala Sowry complimented the staff and student volunteers for conducting a grand event of this magnitude and urged the students to make use of it. Correspondent Fr. G. Sahaya Raju and principal G.M. Victor Emmanuel said an apt theme 'Cultures for Unity' reflected in the various activities.

Vice-principal of the PG section Fr. A. Rex Angelo and others were present.

* THE HANS INDIA : 30.07.2019 *

# BBA (Logistics) course launched at Loyola College

HANS NEWS SERVICE



HRD Additional Secretary VLVSS Subba Rao being felicitated at the launch of BBA Logistics course at ALC in Vijayawada on Monday

**Vijayawada:** HRD Additional Secretary VLVSS Subba Rao on Monday said that with the new BBA (Logistics) course introduced by the Central government, the students would get jobs soon after completing their graduation.

He was participating as the chief guest at the launch of the BBA (Logistics) course in Andhra Loyola College here on Monday.

Speaking on the occasion, Subba Rao said that with this course, the students would be taught about the technical and soft skills useful for industries which would create employment for students. He said that with the growing industrialization, establishment of ports and airports, logistics sector has good demand and the BBA logistics course was designed accordingly.

College principal Rev Fr GM Victor Emmanuel, Logistic Council head Prof S Ganesh, M Srirangam, Karunakar Babu, VKR College principal D Srinivas Rao and others were present.

# New course launched in Loyola

STAFF REPORTER
VIJAYAWADA

Additional Secretary and Senior Economic Adviser, Ministry of Human Resource Development V.L.V.S.S. Subba Rao said that the Union ministry is focused on introducing skill-embedded degree courses in more colleges across the country. Mr. Subba Rao formally inaugurated the unique apprenticeship-based BBA Degree in Logistics course at Andhra Loyola College on Monday.

* THE HINDU : 30.7.2019 *

ఆంధ్రజ్యోతి    30-07-2019

స్ఫూర్తి

# ఆమె ఒక నడిచే గ్రంథాలయం!

**భుజానికి నల్లటి సంచీ. ఆ సంచీ నిండా పుస్తకాలతో ఇంటింటికి తిరుగుతారామె. స్మార్ట్ ఫోన్ ప్రపంచంలో పడి, బుక్స్ వంక చూడని ఈతరం పిల్లలను పుస్తక పఠనం వైపు మళ్లించాలనే లక్ష్యంతో సాగుతున్నారు. కేరళకు చెందిన ఉమాదేవీ అంతర్జనం. డెబ్బైమూడేళ్ల వయసులో ఎంతో ఉత్సాహంగా నడుస్తూ, గ్రామీణుల్లో అక్షరాస్యతను పెంచేందుకు తనవంతు చేయూతనిస్తున్నారు. ఆమె అలుపెరగని పుస్తక ప్రయాణం విశేషాలు..**

రిటైర్మెంట్ తరువాత కులాసాగా గడిపేందుకు లేదంటే తీర్థయాత్రలు, పర్యటనలకు వెళ్లేందుకు ఇష్టపడే వారే ఎక్కువ. కానీ కేరళలోని బుధనూర్ గ్రామంలోని 'కళాపోషిని లైబ్రరీ'లో పనిచేస్తున్న ఉమాదేవి అలా కాదు. ఉదయాన్నే లైబ్రరీకి వెళ్లి, పుస్తకాలు సంచీలో వేసుకొని కాలి నడకనే బయలు దేరుతారామె. పాఠకుల ఇంటికి పుస్తకాలను చేరవేస్తారు. గత పదమూడేళ్లుగా ఆమెకు తెలిసిన ప్రపంచం ఇదే. చిన్న చిన్న కథల పుస్తకాలు, నవలలు, పిల్లలను చదివించే స్టోరీ బుక్స్, మేగజైన్స్ ఇలా.. లైబ్రరీలో దొరికే పలు రకాల పుస్తకాలకు ఆమె సంచీ కేరాఫ్ అడ్రస్. ఒకరకంగా ఆమె సంచీ 'మినీ లైబ్రరీ'. ఖాళీగా ఇంటిపట్టున ఉన్నవారికి, పొద్దుపోక టీవీ చూస్తున్న వారికి, పిల్లలకు స్టోరీ బుక్స్, మేగజైన్స్ అందిస్తారామె. ఇలా రోజుకు 200 మందికి వారి అభిరుచికి తగ్గ పుస్తకాలు ఇస్తారు. అయితే వీరిలో ఎక్కువ శాతం చిన్నపిల్లలే ఉంటారు. 'ఈ ముసలి వయసులో ఇంటి పట్టున ఎంచక్కా విశ్రాంతి తీసుకోకుండా ఎందుకీ నడకా? పుస్తకాలు పంచడం?' అని ఆమెను అడిగితే 'మన ఊళ్లోని ప్రతి ఒక్కరు పుస్తకాలు చదివేలా చేయడమే నా కోరిక'అని నవ్వుతూ బదులిస్తారీ బామ్మ. అంతేకాదు "పుస్తక పఠనం మనిషిని గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది. పిల్లలకు ప్రతిరోజు బుక్స్ ఇవ్వడం ద్వారా వారు మరిన్ని పుస్తకాలు చదువుతారు" అని చెబుతున్న ఆమెను అక్కడి వారంతా ముద్దుగా 'ఫీల్డ్ లైబ్రేరియన్' అని పిలుస్తారు. మొదట్లో శనివారం, ఆదివారం రోజుల్లోనే ఆమె పుస్తక ప్రయాణం మొదలయ్యేది. ప్రస్తుతం పుస్తకాల సంచీతో ఉదయం నుంచీ సాయంత్రం వరకూ గడప గడప తిరుగుతూనే ఉంటారామె.. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ, పుస్తకాలు చదవడం వల్ల ప్రయోజనమేంటో చెబుతూ ముందుకు వెళతారు. పుస్తకాల సంచీతో వచ్చే ఆమె కోసం సీనియర్ సిటిజన్స్, నడవలేని స్థితిలో ఉన్నవాళ్లు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తారు. ఆమె రాగానే పుస్తకం అందుకొని చకచకా తిరగేస్తారు. అలా వారికి ఆత్మీయ నేస్తంగా మారారు ఈ నడిచే లైబ్రేరియన్.



ఉమాదేవిని సన్మానిస్తున్న ఎంపీ శశిథరూర్

**అవకాశం వచ్చిందిలా..**

పదేళ్ల క్రితం ఉమాదేవి భర్త చనిపోయాడు. అప్పటికే అరవై ఏళ్లు దాటిన ఆమెకు ఒంటరిగా ఇంటి పట్టున ఉండడం నచ్చలేదు. "నేను ఒకప్పుడు పిల్లలకు ట్యూషన్ చెప్పేదాన్ని. అయితే మా వారు చనిపోయాక ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఇల్లు గడవడం కష్టంగా ఉండేది. సరిగ్గా అదే సమయంలో 'సంచార లైబ్రేరియన్‌గా ఉద్యోగం చేస్తావా?' అని సర్పంచ్ అడిగారు. 'చేస్తాను' అని చెప్పాను" అని 'ఫీల్డ్ లైబ్రేరియన్'గా తన ప్రయాణం ఎలా మొదలైందో వివరిస్తారు ఉమాదేవి. లైబ్రరీ నుంచి పుస్తకాలను ఇంటింటికి చేరవేయడం ద్వారా ఒంటరితనం నుంచి బయటపడ్డారామె. రోజంతా ఎక్కువ సమయం నడవడం వల్ల కీళ్ల నొప్పులు, వృద్ధాప్య సమస్యలు వేధిస్తున్నప్పటికీ పుస్తకాలను ఆసక్తిగా చదువుతున్న వారిని చూసి తన మోకాళ్ల నొప్పులు, భుజాన ఉన్న సంచీ బరువును మర్చిపోతారామె. పిల్లలు, పెద్దల చేత పుస్తకాలు పట్టిస్తున్న ఉమాదేవిని ఈ మధ్యే పలు సంస్థలు సన్మానించాయి. అక్షరాస్యతలో ప్రథమ స్థానంలో ఉన్న కేరళలోని గ్రామీణ ప్రాంతాల్లో పుస్తక పఠనాన్ని పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్న ఉమాదేవిని ఇటీవల ఎంపీ శశిథరూర్ కలిసి ప్రశంసించడం విశేషం.

> "పుస్తకాల మీద ఉన్న ప్రేమే ఉమాదేవిని నడిపిస్తున్నది. ఆమెకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. గ్రామస్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచాలన్నది ఆమె ఉద్దేశం. అందుకే 73 ఏళ్ల వయసులోనూ ఆమె ఉద్యోగం చేస్తోంది"
>
> -గోపి, బుధనూర్ గ్రామ సర్పంచ్.



* సాక్షి : 30-07-2019 *

## లాజిస్టిక్స్ డిగ్రీతో ఉద్యోగావకాశాలు మెండు



**వీఎల్‌వీఎస్‌ఎస్ సుబ్బారావు**

గుణదల (విజయవాడ తూర్పు): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీబీఏ(లాజిస్టిక్స్) డిగ్రీ పూర్తిచేసిన వారికి ఉద్యోగావకాశాలు అధికంగా లభిస్తాయని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వీఎల్‌వీఎస్‌ఎస్ సుబ్బారావు తెలిపారు. ఆంధ్ర లయోల కళాశాలలో బీబీఏ(లాజిస్టిక్స్) డిగ్రీని సోమవారం ప్రారంభించారు. సుబ్బారావు మాట్లాడుతూ పారిశ్రామిక, విమానాశ్రయ, పోర్టు రంగాల్లో బీబీఏ లాజిస్టిక్స్ డిగ్రీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులకు స్టైఫండ్‌తో కూడిన అప్రెంటీస్ చేసే దిశగా ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో 21 కళాశాలల్లో ఈ డిగ్రీ అందుబాటులో ఉండగా ఆంధ్రలో లయోల కళాశాలతో పాటు గన్నవరం, రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలు, గీతం, కేఎల్ విశ్వవిద్యాలయాల్లో కోర్సును అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానుయేల్, లాజిస్టిక్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎస్.గణేషన్, ఇతర అధ్యాపకులు శ్రీరంగం, కరుణాకర్ బాబు, కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లాజిస్టిక్స్ డిగ్రీతో ఉద్యోగ అవకాశం

గుణదల,జూలై 29(ప్రభ న్యూస్) : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన బిబిఎ (లాజిస్టిక్స్) డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగాలు పొందవచ్చని మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి విఎల్ వి ఎస్ ఎస్ సుబ్బారావు తెలిపారు. సోమవారం ఆంధ్ర లయోలా కళాశాలలో బిబిఎ (లాజిస్టిక్స్) డిగ్రీని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ పరిశ్రమకు అవసరమైన టెక్నికల్, సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ నిచ్చి తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విమానాశ్రయాలు, పోర్టులు రంగం విస్తరిస్తున్న తరుణంలో లాజిస్టిక్స్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 3 సంవత్సరాల బిబిఎ లాజిస్టిక్స్ డిగ్రీ ని రూపొందించినట్లు తెలిపారు. 1,3,5 సెమిస్టర్లు కళాశాలలో తరగతులు 2,4,6 సెమిస్టర్లు వివిధ సంస్థల్లో స్టైఫండ్ తో కూడిన అప్రెంటీస్ షిప్ చేసే విధంగా



జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సుబ్బారావు

* ఆంధ్రప్రభ : 30-07-2019 *

-x ఈనాడు : 30.10.2019 *

## అంతర్ వర్సిటీ తైక్వాండో పోటీలకు లయోలా క్రీడాకారిణులు



క్రీడాకారిణులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఎమ్మానుయేల్ తదితరులు

**విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పంజాబ్‌లోని** పాటియాలలో నిర్వహించే అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా తైక్వాండో పోటీలకు తమ కళాశాలకు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు ఎంపికయ్యారని కళాశాల వ్యాయామవిద్య అధ్యాపకుడు జేవీ నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఇటీవల మైలవరంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న పి. స్నేహశ్రీ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె. తేజస్వి మెరుగైన ప్రతిభను ప్రదర్శించి కృష్ణావర్సిటీ జట్టులో స్థానం సాధించారన్నారు. క్రీడాకారిణులను కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఎమ్మానుయేల్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మెల్క్యూర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## పరిశ్రమల అవసరాలను ప్రభుత్వమే గుర్తించాలి



సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** నవ్యాంధ్రలో ఏర్పాటు చేయబోయే పరిశ్రమల అవసరాలను గుర్తించి, నిపుణులను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషిచేయాలని పారిశ్రామిక వేత్తలు పేర్కొన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ(అపిటా) ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయి ఇండస్ట్రీ అకాడమీ ట్రైనింగ్ పార్టనర్స్ స్టేక్ హోల్డర్స్ సదస్సు మంగళవారం నిర్వహించారు. దీనికి కృష్ణా, ప్రకాశం, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సాధక బాధకాలను వివరించారు. ఇంజినీరింగ్ కళాశాలల నుంచి నైపుణ్యం ఉన్న వారు ఉద్యోగాలకు రాలేకపోతున్నారని చెప్పారు. ఈ నాలుగు జిల్లాల కళాశాలల్లో మూడు, నాలుగో ఏడాది విద్యార్థులకు 'అపిటా' ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు నిర్ణయం తీసుకున్నారు. అపిటా సీఈవో వి. ఆర్.నాయక్, శ్రావ్య గ్రూప్ సీఈవో శివాజీ, సైడేటా డైరెక్టర్ ప్రకాశరావు, హెచ్‌సీఎల్ డైరెక్టర్ శాంసన్, లయోలా ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫ్రాన్సిస్ జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు : 30.10.2019

సాక్షి: 31.01.2020

# గాంధీజీ మార్గం అనుసరణీయం





నివాళులర్పిస్తున్న గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, బొప్పన భవకుమార్

**గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్**

గుణదల: మహాత్మా గాంధీజీ నేటి తరానికి ఆదర్శప్రాయుడని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి ఆధ్వర్యంలో గురువారం లయోల కళాశాలలో గాంధీ వర్ధంతి సభ జరిగింది. ముఖ్యఅతిథి గవర్నర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సేవలను వివరించారు. అహింస సిద్ధాంతంతో జాతి యావత్తును ఏకతాటిపైకి తీసుకువచ్చారని చెప్పారు. ఆయన చూపిన శాంతిలో ప్రతిఒక్కరూ పయనించాలని సూచించారు. ఆయన జీవితంలో హింసకు తావులేకుండా సన్మార్గంలో నడిచారన్నారు. తొలుత గాంధీజీ విగ్రహానికి గవర్నర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

**యువతకు ఆదర్శం**

పటమట: అహింస విధానంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ మార్గం అనుసరణీయమని, యువత ఆయన మార్గంలో నడవాలని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు బొప్పన భవకుమార్ అన్నారు. గురువారం పటమటలోని నగర కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. గాంధీజీ చిత్రపటానికి బొప్పన పూలమాల వేసి నివాళులర్పించారు. బొప్పన మాట్లాడుతూ దేశానికి మహాత్మాగాంధీ చేసిన సేవలను వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గాదిరెడ్డి అమ్ములు, ఈశ్వర్, ప్రసాద్, కన్నబాబు, గొట్టిపాటి హరీశ్, ఇజ్జాడ ప్రదీప్, పిల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా భావన సాంస్కృతికోత్సవ్

## ప్రత్యేక ఆకర్షణగా మిస్టర్ అండ్ మిస్ భావన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల పిజి విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న భావన 2020 సాంస్కృతిక కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఫ్యాషన్ షో మిస్టర్ అండ్ మిస్ భావన - 2020 ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు నిర్వహించిన గ్రూప్ సాంగ్ అలరించింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరీక్షల కంట్రోలర్ డాక్టర్ భీమేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించేదిగా భావన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానికోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిజి వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్‌యాంజిలో, ప్రిన్సిపల్ డాక్టర్ విక్టర్ ఇమ్మానుయేల్, డాక్టర్ జైసన్ జోష్ తదితరులు పాల్గొన్నారు.



మిస్టర్ భావన



మిస్ భావన




విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎన్‌టిఆర్ వర్సిటీ పరీక్షల కంట్రోలర్ భీమేశ్వర్







సాంస్కృతిక కార్యక్రమాలో భాగంగా నృత్య ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

× ప్రజాశక్తి : 31.01.2020 ×

ఈనాడు: 31.01.2020

## చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ ఫాదర్ ఇమ్మాన్యుయేల్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారత కీర్తిని చాటేందుకు విద్యార్థులంతా శాస్త్రవేత్తలుగా మారాలని దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ కమిషనర్ జె.చక్రధర్ అన్నారు. ఆంధ్రా లయోలా భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'రిజొనెన్స్-2020' పేరిట రెండు రోజుల పాటు జరిగే పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విక్రంసారాభాయి శతజయంతిని పురస్కరించుకొని అంతరిక్ష భౌతిక శాస్త్రంపై కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా బహుముఖ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి పోటీలు దోహదపడతాయన్నారు. 'యాంత్రిక శాస్త్రం అద్భుతాలు' అంశంపై యు.లక్ష్మణ సూరి పలు ప్రయోగాలను చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కియోర్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సహాయ భాస్కరన్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన ఇండిగో జట్టు



మూకాభినయంలో విద్యార్థులు

## ఉత్సాహం.. ఉల్లాసం..

❖ ముగిసిన లయోలా భావన-2020 సాంస్కృతిక ఫెస్ట్

కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు ఉత్సాహభరితంగా ఆడి పాడారు. నృత్యాలతో అదరగొట్టారు. గత నాలుగు రోజులుగా లయోలా కళాశాల పీజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'భావన-2020' సాంస్కృతిక ఫెస్ట్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి గుడివాడ ఏఎన్ఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక బాధ్యత, నిబద్ధత కలిగి ఉండాలన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ భీమేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల సమాజంలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. గత నాలుగు రోజులుగా జరిగిన పోటీల వివరాలను వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రెక్స్ ఏంజిలో వివరించారు. ఉదయం నిర్వహించిన మూకాభినయం, విచిత్ర వేషధారణ, మిస్టర్ అండ్ మిస్ భావన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓవరాల్ ఛాంపియన్‌గా టీమ్ ఇండిగో సాధించగా, తర్వాతి స్థానాల్లో జేవియర్, బ్రిట్టో జట్లు నిలిచాయి. మిస్టర్ భావనగా కామేష్, మిస్ భావనగా టీనా ఏంజల్ కిరీటాలను చేజిక్కించుకున్నారు. పోటీలను జైసన్ జోస్, వైస్ ప్రిన్సిపల్ (అకడమిక్) పూనమ్, భారతి పర్యవేక్షించారు.

## విద్యార్థులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

గుణదల: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని గుడివాడ ఏఎన్ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్. శంకర్ అన్నారు.. ఆంధ్ర లయోల కళాశాల పీజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న భావన-2020 కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్. శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకూడదన్నారు. చదువుతో పాటు సామాజిక అంశాల పై దృష్టి సారించాలని సూచించారు. గౌరవ అతిథి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామ్ కంట్రోలర్ డాక్టర్ భీమేశ్వర్ మాట్లాడుతూ దేశ భవిత విద్యార్థులపైనే ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. క్విజ్, మిస్టర్ అండ్ మిసెస్, మైమ్, గ్రూప్ డ్యాన్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్, పీజీ ప్రిన్సిపాల్ ఫాదర్ రెక్స్ యాంజిలో, కో- ఆర్డినేటర్ భారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు: 31.01.2020

* THE HINDU : 31.01.2020 *

# Gandhi's non-violence principle followed even today: Governor

## He had warned governments on ill-effects of liquor

STAFF REPORTER
VIJAYAWADA

Governor Biswa Bhusan Harichandan highlighted the way Mahatma Gandhi's weapon of non-violence that brought India freedom influenced several freedom fighters across the globe and revolutionised how people fight for freedom which is followed even today.

Mr. Harichandan took part in the meeting observing Mahatma Gandhi 72nd death anniversary organised by the Andhra Pradesh Gandhi Smarak Nidhi (APGSN) at Andhra Loyola College on Thursday. The day also marks Martyrs' Day.

Addressing students, Mr. Harichandan said the magnitude of Gandhiji's role in social and political reforms was such that his ideals were followed by top leaders across the globe.

"There were many leaders in the freedom movement, but Gandhiji was the topmost who got us freedom by asking the entire nation to come to the streets and fight against the British. The weapon used to fight them was non-violence and the entire world was surprised when Gandhiji talked about it," he said,

"Mahatma Gandhi asked students to come to the streets and fight against slavery. Then so-called intellectuals asked Gandhiji what will happen to students' future if the fight on the streets?. Gandhiji replied asking what will be the future of slaves?" Mr. Harichandan said.



Governor Biswa Bhusan Harichandan waves at students of Andhra Loyola College, in Vijayawada on Thursday. ▪K.V.S. GIRI

Now, several countries worship Gandhiji, we know that Martin Luther King, Nelson Mandela and others followed Gandhi's non-violence way to fight against slavery, he added.

"Gandhiji also warned the governments of the adversaries of liquor on society, particularly the poor. He asked them not to see liquor as a source of income and not use such income for education," he said.

### Freedom of speech

"Now the situation has come to a point where people in the name of freedom of speech and expression say whatever they want. They feel compelled to say *Bharath Matha Ki Jai* because they have the freedom of speech. It is the question of sentiment. By saying *Bharath Matha Ki Jai* Gandhiji steered the entire country against the British," Mr. Harichandan said.

Former Deputy Speaker of AP Assembly Mandali Buddha Prasad, Income Tax (Investigation, AP& Telangana) director-general R.K. Paliwal, APGSN chairman Gandhi P.C. Kaza, ALC principal Fr. Victor Emmanuel and others were present.

* ఈనాడు: 31.01.2020 *



# ఆయుధం లేకుండా పోరాడిన యోధుడు గాంధీ

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** అహింసా సిద్ధాంతం, శాంతిమంత్రంతో దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహాత్మాగాంధీ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని రాష్ట్ర గవర్నరు బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా 'గాంధీ స్మారక నిధి' ఆధ్వర్యంలో విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయుధం లేకుండా పోరాటం చేసిన సమరయోధుడు గాంధీ అని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్య సాధనతో పాటు, జాతి సంక్షేమానికి, దేశ సమగ్రతకు, సమైక్యతకు, శాంతి జీవనానికి జాతిపిత చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. ఆయన సిద్ధాంతాలకు విలువనిస్తూ ప్రతి ఒక్కరూ కర్తవ్యాన్ని నెరవేర్చాలని సూచించారు. ఆధునిక ప్రపంచంలో సామాజిక, రాజకీయ సంస్కరణల్లో గాంధీజీ పాత్ర ఎంతో ఉందని చెప్పారు. పునరుత్పాదక ఇంధనం, చిన్న నీటి పారుదల వ్యవస్థలను ప్రోత్సాహం, తీవ్రమైన పర్యావరణ ఉద్యమం వెనక మహాత్ముని ఆలోచన శక్తి ఉందన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ అహింస, శాంతిని ప్రపంచానికి చాటిచెప్పిన గాంధీ మార్గమే మానవాళికి అనుసరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణా, ఒడిశా రాష్ట్రాల ఆదాయపు పన్ను శాఖ డైరెక్టర్ జనరల్ ఆర్.కె. పరివార్, గాంధీ స్మారక నిధి ఛైర్మన్ డాక్టర్ గాంధీ పి.సి.కాజా, లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, డాక్టర్ సమరం, డాక్టర్ మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రయోగాల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

గుణదల, జనవరి 30(ప్రభ న్యూస్) : లయోలాలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అకడమిక్ కాంపిటీషన్ వీస్ట్ రిసోనెన్స్ 2కె20' ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దక్షిణ మధ్య రైల్వే ఆర్ పి ఎఫ్ డిప్యూటీ కమిషనర్ జె. చక్రధర్ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. ఆంధ్ర లయోలా కళాశాల భౌతిక శాస్త్ర విభాగం క్రమశిక్షణ , నైపుణ్యం, నాయకత్వం వంటి అనేక లక్షణాలను నేర్పిందని అన్నారు. విక్రంసారాభాయి శతజయంతి సందర్భంగా అంతరిక్ష భౌతిక శాస్త్రం పై ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మన దేశ శాస్త్రవేత్తలను మనం గౌరవించుకున్నట్లయిందన్నారు. ఈ స్పూర్తిలో విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా ఎదిగి ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారత జాతీయ పతాకం ఎగురవేయాలని అన్నారు. రెవ. ఫ్రాన్సిస్ జి. ఎం. విక్టర్ ఇమ్మాన్యూయెల్ ఎస్ ఐ, ప్రిన్సిపాల్, ఆంధ్రలయోలా కళాశాల మాట్లాడుతూ మన పూర్వవిద్యార్దే మన కళాశాలకు ముఖ్యఅతిథిగా రావటం విద్యార్ధులకు





జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ఇమ్మాన్యుయేల్, ప్రయోగాలను వివరిస్తున్న విద్యార్థిని

స్ఫూర్తి కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ రకమైన పోటీలలో పాల్గొనటం వల్ల కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా బహుముఖంగా విద్యార్థి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ముఖ్య అతిథి ప్రిన్సిపాల్ ఇమ్మానుయేల్, హెచ్ ఒ డి డా. జి. సహాయభాస్కరన్ జ్యోతి ప్రజ్వలన చేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో 15 కళాశాలలకు చెందిన 125 మంది విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఎగ్జిబిట్ యువర్ మోడల్ (వైజ్ఞానిక నమూనా) లో

మంచినీటి వనరులపై తేలియాడే వ్యార్దాలను ,ప్లాస్టిక్ వంటివి తొలగించడానికి చేసిన ఫ్లోటింగ్ ప్యాంజర్ చేసిన టి. హేమా భారతికి మొదటి బహుమతి లభించింది. మైటీ మెకానిక్స్ (యాంత్రికశాస్త్రం అద్భుతాలు ) అంశంపై యు. లక్ష్మణసూరి పలు ప్రయోగాలను చేసి సూత్రాలతో సహా వివరించారు. పాస్కల్ నియమం బెర్నౌలీ సూత్రం, గర్షణ వంటి పలు అంశాలపై ప్రయోగాలను చేసి విద్యార్థులకు వివరించారు.

ఆంధ్రప్రభ 31-01-2020

EENADU 31-08-2019

# సానుకూల దృక్పథంతోనే రాణింపు



సదస్సుకు విచ్చేసిన అతిథులతో విద్యార్థులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోల కళాశాల బీబీఏ విభాగం ఆధ్వర్యంలో బ్యాంకింగ్, బీమా రంగాల్లో ఉపాధి అవకాశాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముంబయి బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ గ్రూప్ హెడ్ అజయ్ సాథే హాజరై మాట్లాడుతూ కార్పొరేట్ రంగాల్లో ఉద్యోగాలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా రాణించాలంటే ముందుగా ఎవరికి వారే నిరూపించుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్, బీబీఏ విభాగాధిపతి షబనా బేగం, సమన్వయకర్త డాక్టర్ జి.సహాయ భాస్కరన్, పల్లవి, విద్యార్థులు పాల్గొన్నారు.

HANS INDIA x 31-08-2019

# Second batch of banking course begins

HANS NEWS SERVICE

Vijayawada: A guest lecture on 'Recent trends in Business and Employment' and the inaugural of the second batch of Certificate Course on Banking, Finance and Insurance was held at Andhra Loyola College on Friday.

Ajay Sathe, group head, customer experience and CSR, Bajaj Finserv Limited, Mumbai and Pallavi, chief of the certificate courses participated.

Speaking on the occasion, Ajay said that companies appoint anyone who has skills required for the job. Hence being unique and valuable is very important. Pallavi said that today there was a huge gap between the conventional education and what the companies look forward. This certificate course of 120 hours programme will definitely make candidates better employable and would impart the skills required for the corporate sector, she said.

Head of the Business Administration Department MS Shabana Begum, vice-principal Rev Dr Melchior, coordinator of employability skills centre Dr G Sahaya Bhaskaran and faculty members of BBA were present.



Ajay Sathe, Bajaj Finserv Limited, and Pallavi, chief of the certificate courses with the management of Andhra Loyola College and students in Vijayawada on Friday

# Gain competitive edge, students told

## Don't expect someone to explain you the nature of work: expert

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

When you find a job in the corporate sector, don't expect someone to come and explain you the nature of your work. It is for you to learn things that are expected of you, Ajay Sathe, group head, Customer Experience and CSR, Bajaj Finserv Limited, Mumbai, said.

He was delivering a guest lecture on "Recent Trends in Business Course on Banking, Finance and Insurance, organised by the Department of Business Administration and Employability Skills Centre, Andhra Loyola College (ALC).

Mr. Sathe said the industry was looking for candidates with skills needed for the job role. Since the competition was really tough, one must try to gain an edge over others to be able to land the job.

Referring to a certificate course the college had launched in collaboration with Bajaj Finserv which would lend its expertise in equipping students with the know-how of the banking, insurance and finance sectors, he said this would help in their grooming.

Head of the certificate course Pallavi spoke about the wide gap between the qualifications of the candidates and the expectations of the employers.

She said 120-hours certificate programme would make the students employable by the time they complete their academic courses.

Informing that the firm was offering the course free of cost as part of CSR, she said the second batch had 37 students from MBA, BBA and B.Com. courses who would attend classes from 4 p.m to 7 p.m. in after-college hours.

ALC Vice-Principal Fr. Melchior, Head of the Department of Business Administration Shabana Begum, coordinator of the Employability Skills Centre G. Sahaya Baskaran and other faculty members attended the session.

THE HINDU

31-08-2019